


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX


## రేపు హైదరాబాదులో కవిత కీలక ప్రెస్ మీట్




ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 122 | శనివారం 02 - 05 -2026 | పేజీలు : 12 | వెల-3


# రాష్ట్రాభివృద్ధి లక్ష్యంగా కష్టపడుతున్నా

- ప్రజల సంతోషం చూసి కష్టాలు మరచి పోతున్నా
- ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రానికి పూర్వ వైభవం
- లేబర్ అడ్డాలను స్కిల్ సెంటర్లుగా అభివృద్ధికి నిర్ణయం
- గోదావరి పుష్కరాల్లోపే పోలవరం పూర్తి చేస్తాం
- విద్యుత్ చార్జీలు పెంచలేదు..ఇకముందు పెంచబోం
- కృష్ణా జిల్లా పమిడిముక్కలలో 'పేదల సేవ'లో సిఎం బాబు



రాష్ట్రాభివృద్ధి కోసం రాత్రిపగలు కష్టపడుతున్నామని, పేదల రుణం తీర్చుకునేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రజల సంతోషాన్ని చూసి.. కష్టాన్ని మరిచిపోతున్నట్లు చెప్పారు. కృష్ణా జిల్లా పమిడిముక్కలలో నిర్వహించిన 'పేదల సేవ' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని, ఏపీకి పూర్వవైభవం తీసుకొస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. పింఛన్ల కోసం ఏటా రూ.33 వేల కోట్లు ఖర్చు పెడుతున్నాం. పింఛన్ల పంపిణీని భారంగా భావించట్లేదు.. బాధ్యతగా భావిస్తున్నామని చంద్రబాబు అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం ఇంత పెద్ద మొత్తంలో పింఛన్లు ఇవ్వట్లేదు. కార్మికుల కోసం లేబర్ అడ్డా నిర్మాణాలు చేపడుతున్నాం. లేబర్ అడ్డాలు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లుగా మారాలి. పని ఉంటే పనికెళ్తారు.. లేని రోజు లేబర్ అడ్డాల్లో నైపుణ్యం పెంచుకుంటారు. తొలి దశలో లేబర్ అడ్డాలు విజయవంతమైతే.. మిగిలిన ప్రాంతాలకు విస్తరిస్తాం అని చంద్రబాబు అన్నారు. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల పోలవరం డయాఫ్రమ్ వాల్ దెబ్బతింది.



# విద్యాశాఖలో లోకేశ్ మార్క్..

- ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఫలితాలతో వినూత్న ప్రచారానికి శ్రీకారం
- సీఎం, మంత్రి ఫొటోలు లేకుండా విద్యార్థుల ఫొటోలతోనే పేపర్ ప్రకటనలు
- రాజకీయాలకు అతీతంగా విద్యావ్యవస్థను తీర్చిదిద్దడమే లక్ష్యమన్న లోకేశ్
- ప్రభుత్వ పథకాలకు డొక్కా సీతమ్మ, సర్వేపల్లి వంటి మహనీయుల పేర్లు
- స్కూల్ వస్తువులపై నేతల ఫొటోలు, పార్టీ రంగులు ఉండవన్న మంత్రి

ఏపీ విద్యావ్యవస్థలో నూతన శకానికి నాంది పలుకుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ పాఠశాలల ప్రతిభను చాటిచెబుతూ, రాజకీయాలకు అతీతంగా విద్యారంగాన్ని తీర్చిదిద్దే లక్ష్యంతో ఆయన కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. దీనిలో భాగంగా పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల వివరాలతో ప్రముఖ దినపత్రికల్లో పూర్తి పేజీ ప్రకటనలు ఇవ్వడం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. సాధారణంగా ప్రభుత్వ ప్రకటనలంటే ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రుల ఫొటోలు, ప్రభుత్వ నినాదాలతో నిండి ఉంటాయి. కానీ, ఈ ప్రకటనలు అందుకు పూర్తి భిన్నంగా ఉన్నాయి. వీటిలో ఎక్కడా సీఎం చంద్రబాబు నాయుడు గానీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఫొటోలు గానీ కనిపించవు. కేవలం ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థుల ఫొటోలు, వారు చదివిన ప్రభుత్వ పాఠశాలల వివరాలను మాత్రమే ప్రముఖంగా ప్రచురించారు.

## కూటమి ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధిక పెద్దపీట



జగన్ విధ్వంసంతో రాష్ట్రంలో అభివృద్ధి వెనుకంజ

రామచంద్రాపురంలో పెన్షన్లు పంపిణీ చేసిన మంత్రి అనిత




# విశాఖ ఉక్కుకు మరో భారీ ఊరట..

రూ. 8,097 కోట్ల అదనపు ప్యాకేజీకి కేంద్రం సిద్ధం!

- ఇప్పటికే తొలి దశలో రూ. 11,440 కోట్ల ప్యాకేజీ అందించిన కేంద్రం
- రెండో దశ ప్యాకేజీ ఫైల్ ను ఇప్పటికే క్లియర్ చేసిన కుమారస్వామి
- విశాఖ ప్లాంట్ లో గణనీయంగా పెరిగిన ఉత్పత్తి, అమ్మకాలు

# వాణిజ్య సిలిండర్ ధరల పెంపు...

## ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆగ్రహం

- అంతిమంగా సామాన్యుడిపై భారం పడుతుందని ఆందోళన
- హోటళ్లు, రెస్టారెంట్లు, వీధి వ్యాపారులకు ఆర్థిక భారమన్న మంత్రి
- ఎన్నికల తర్వాత ధరల పెంపు మోసం చేయడమేనని వ్యాఖ్య



## రూ.993 పెరిగిన వాణిజ్య సిలిండర్ ధర...

### తీవ్రంగా స్పందించిన రాహుల్ గాంధీ

- మూడు నెలల కాలంలో 81 శాతం పెరిగిందన్న రాహుల్ గాంధీ
- ఈ ధర పెంపు ఎన్నికల బిల్లు అని చురక
- రూ.993 పెరగడమంటే ఒకరోజులో నమోదైన అత్యధిక పెరుగుదల అన్న రాహుల్ గాంధీ





## ఇవిఎం స్ట్రాంగ్ రూమ్ వద్ద అర్ధరాత్రి మమత

### మమత కదలికలపై నిఘా పెట్టామన్న సువేందు

కోల్‌కతాలోని ఒక ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ వద్ద ముఖ్యమంత్రి మమతా బెనర్జీ గురువారం రాత్రి నాలుగు గంటల సేపు ఉండటం, తెల్లవారుజామున 12.07 గంటలకు అక్కడి నుంచి వెళ్లిపోవడంపై బీజేపీ నేత సువేందు

# నేను ఎమ్మెల్సీని.. తెలుసా?

- నాకు ప్రత్యేక సదుపాయాలు కల్పించండి
- రాజమండ్రి జైల్లో అనంతబాబు హల్‌చల్
- పాత పరిచయాలతో సిబ్బందిపై రుబాబు
- కోర్టుకు వెళ్లి ఆదేశాలు తెచ్చుకోవాలని అధికారులు చెప్పినా అదే ప్రవర్తన



డ్రైవర్ హత్య కేసులో సాక్షులను బెదిరించిన కేసులో ప్రస్తుతం రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్లో రిమాండ్‌లో ఉన్న వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు తీరు ఏమాత్రం మారడం లేదు. తాను ఎమ్మెల్సీనని, తనకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని జైలు అధికారులతో వాగ్వాదానికి దిగుతున్నారు.

## విశాఖ ఉక్కుకు మరో భారీ ఊరట..

ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కి, ప్రస్తుతం నిలకడగా కొనసాగుతున్న విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌కు మరింత బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం రెండో విడత ఆర్థిక ప్యాకేజీని ప్రకటించనుంది. గత ఏడాది అందించిన రూ. 11,440 కోట్ల సాయానికి అదనంగా, ఇప్పుడు మరో రూ. 8,097 కోట్ల ఆర్థిక సాయం అందించేందుకు కేంద్ర ఉక్కు శాఖ రంగం సిద్ధం చేసింది.కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి ఈ ప్యాకేజీకి సంబంధించిన ఫైలును ఇప్పటికే క్లియర్ చేశారు. ఇప్పటికే ఈ ప్రతిపాదనను ఆర్థిక శాఖ ఆమోదం కోసం పంపించారు. ఆర్థిక శాఖలోని వ్యయ విభాగం దీనికి పచ్చజెండా ఊపిన వెంటనే, ఈ అంశం తుది ఆమోదం కోసం కేంద్ర మంత్రివర్గం ముందుకు వెళ్లనుంది. తొలి దశలో అందించిన సాయం తరహాలోనే, ఈ రూ. 8,097 కోట్లను కూడా ఈక్విటీ రూపంలోనే సమకూర్చాలని కేంద్రం నిర్ణయించింది. దీనివల్ల ప్లాంట్‌పై రుణ భారం పడకుండా, మూలధనం పెరుగుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన సంప్రదింపులతో తొలి దశలో రూ. 11,440 కోట్ల ప్యాకేజీ అందింది. ఇందులో రూ. 10,300 కోట్లు ఈక్విటీగా, మిగిలిన రూ. 1,140 కోట్లు వర్కింగ్ క్యాపిటల్ రుణాల రూపంలో అందాయి. ప్రస్తుతం విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌లు అందుబాటులోకి రావడంతో కార్యకలాపాలు ఊపందుకున్నాయి. ఉక్కు ఉత్పత్తి, అమ్మకాలు గణనీయంగా పెరిగాయి. ఈ పురోగతి దీర్ఘకాలం పాటు కొనసాగాలంటే అదనపు నిధుల అవసరం ఉందని గుర్తించిన కేంద్రం, ఈ రెండో దశ ప్యాకేజీ ద్వారా ప్లాంట్‌ను పూర్తిస్థాయి లాభాల బాటలోకి తీసుకురావాలని భావిస్తోంది.

## వాణిజ్య సిలిండర్ ధరల పెంపు...

కేంద్ర ప్రభుత్వం వాణిజ్య సిలిండర్ ధరలు పెంచడం వల్ల ఆ ప్రభావం అంతిమంగా సామాన్యుడిపై పడుతుందని తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. వాణిజ్య సిలిండర్ ధరను ఏకంగా రూ.993 పెంచారని, దీంతో హోటళ్లు, రెస్టారెంట్లు, కేఫ్‌లు, వీధి వ్యాపారులు, బేకరీలపై పెను భారం పడుతుందని అన్నారు. ఇది సామాన్యులకు ఆర్థిక భారమే అన్నారు. ఐదు రాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యాక పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచడమంటే ప్రజలను మోసం చేయడమేనని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ధరల పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కాగా, వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలు ఈరోజు భారీగా పెరిగిన విషయం తెలిసిందే.

## రూ.993 పెరిగిన వాణిజ్య సిలిండర్ ధర...

వాణిజ్య సిలిండర్ ధరలు భారీగా పెరిగిన విషయం తెలిసిందే. ఈ ధరల పెంపుపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. కేవలం మూడు నెలల్లోనే వాణిజ్య సిలిండర్ ధరను 81 శాతం పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాణిజ్య సిలిండర్ ధరను ఒక్కరోజులోనే రూ.993 పెంచారని, ఇది కచ్చితంగా ఎన్నికల బిల్లు అని ఎద్దేవా చేశారు. ఎన్నికల తర్వాత ధరలు పెరుగుతాయని తాను ముందే హెచ్చరించానని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అందుకు నిదర్శనమే నేడు వాణిజ్య సిలిండర్ ధర పెంపు అని తెలిపారు. రూ.993 పెరగడమంటే, ఇది ఒక్కరోజులో నమోదైన అతిపెద్ద పెరుగుదల అని ఆయన అన్నారు. ఫిబ్రవరి నెల నుంచి ఇప్పటి వరకు ధర రూ.1,380 పెరిగిందని ఆరోపించారు. అంటే గత మూడు నెలల కాలంలో 81 శాతం పెరుగుదల నమోదైనట్లు చెప్పారు.వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలు పెరగడం వల్ల ఈ ప్రభావం చిన్న చిన్న వ్యాపారాలపై తీవ్రంగా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. టీ దుకాణాలు, చాయ్-టిఫిన్ డబ్బాలు, హోటళ్లు, బేకరీలు, మిఠాయి దుకాణాలు తదితర వాటిపై ప్రభావం పడుతుందని అన్నారు. తద్వారా ఇది సామాన్యులకు కూడా భారంగా మారుతుందని అన్నారు. నేటి ధరల పెంపుతో 19 కేజీల వాణిజ్య సిలిండర్ రూ.3 వేలకు పైగా ధర పలుకుతోంది.

## ఇవిఎం స్ట్రాంగ్ రూమ్ వద్ద అర్ధరాత్రి మమత

అధికారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ఫలితాలకు ముందు ఎలాంటి అవకతవకలు జరగకుండా ఆమె కదలికలపై తాము నిఘా ఉంచినట్టు చెప్పారు. అనుక్షణం ఆమె కదలికను తమ ఏజెంట్ గమినిస్తూ వచ్చినట్టు చెప్పారు. ఇందుకు సంబంధించి భవానీపూర్ స్ట్రాంగ్ రూమ్‌లో మమతా బెనర్జీ ఉన్న ఫోటోను సోషల్ మీడియాలో ఆయన శుక్రవారంనాడు షేర్ చేశారు.'ఔట్‌గోయింగ్ సీఎం ఎంత ప్రయత్నించినా నిబంధనలు ఉల్లంఘించకుండా మేము అడ్డుకున్నాం' అని సువేందు పేర్కొన్నారు. భవానీపూర్ నియోజక వర్గం నుంచి మమతాబెనర్జీపై బీజేపీ అభ్యర్థిగా సువేందు అధికారి పోటీ చేశారు. ఖావత్ మెమోరియల్ స్కూలులో ఉన్న స్టాం÷-రగ్ రూమ్‌ను మమతాబెనర్జీ గురువారం రాత్రి సందర్శించడంతో హైడ్రామా చోటుచేసుకుంది. ఈవీఎంల ట్యాంపరింగ్ జరుగుతున్నట్టు పలు ఫిర్యాదులు వచ్చినందునే తాను స్వయంగా వచ్చినట్టు మమత చెప్పారు. కేంద్ర బలగాలు తొలుత తనను రానీయలేదన్న ఆమె.. అక్కడే నాలుగు గంటల పాటు ఉన్నారు. అనంతరం స్టాం÷-రగ్ రూమ్ నుంచి బయటకు వస్తూ, ఈవీఎంలను ట్యాంపరింగ్ చేసే ఎలాంటి చర్యలను సహించేది లేదని ఆమె హెచ్చరించారు. ఈవీఎంలు దొంగిలించేందుకు, ఓట్ల లెక్కింపులో అవకతవకలు చేసేందుకు ఎవరు ప్రయత్నించినా జీవన్మరణ పోరాటం చేస్తామని అన్నారు. కాగా, ఉత్తర కోల్‌కతాలోని పలు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన ఈవీఎంలను నేతాజీ ఇండోర్ స్టేడియంలో భద్రపరచగా, అక్కడ కూడా టీఎంసీ నేతలు ధర్నాకు దిగారు.

## నేను ఎమ్మెల్సీని.. తెలుసా?

తన హోదా గురించి తెలియదా అంటూ అధికారులను బెదిరించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రత్యేక సదుపాయాలు కావాలంటే కోర్టుకు వెళ్లాలని, న్యాయస్థానం నుంచి ఆదేశాలు వస్తే అమలు చేస్తామని అధికారులు చెప్పినా... అనంతబాబు తన ప్రవర్తన మార్చుకోవడం లేదని సమాచారం. డ్రైవర్ హత్య కేసులో అనంతబాబు 2022లో కొన్నినెలలు రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్లో ఉన్నారు. ఆ సమయంలో వైసీపీ అధికారంలో ఉండడంతో ప్రభుత్వ పెద్దల ఆదేశాలతో జైల్లో రాచమర్యాదలు జరిగాయి. ప్రభుత్వం మారినా జైల్లో చాలామంది అప్పట్లో పనిచేసిన అధికారులు, సిబ్బంది ఉన్నారు. పాత పరిచయాలతో తనకు ప్రత్యేక సదుపాయాల కోసం అనంతబాబు రుబాబు చేస్తున్నారు. కస్టడీపై 4న కోర్టు ఆదేశాలు: సాక్షులను బెదిరించిన కేసులో అనంతబాబును కస్టడీకి ఇవ్వాలంటూ దాఖలైన పిటిషన్‌పై శుక్రవారం కాకినాడ కోర్టులో వాదనలు జరిగాయి. దీనిపై సోమవారం ఆదేశాలు ఇవ్వనున్నట్లు న్యాయాధికారి పేర్కొన్నారు. సర్పవరం పోలీసస్టేషన్‌లో అనంతబాబు సహా మరో ముగ్గురిపై కేసు నమోదుకాగా.. ఏ2, ఏ3 ఇంకా పరారీలోనే ఉన్నారు. వీరిద్దరూ వైసీపీకి చెందిన ఓ మాజీ మంత్రి అనుచరులు. ఈ కేసులో తాజాగా ఏ5గా చెక్కపల్లి శ్రీనివాసకుమార్ అనే నిందితుడిని చేర్చారు.

**సాక్షులు, డ్రైవర్ కుటుంబానికి రక్షణగా..** డ్రైవర్ హత్యకేసులో తనకు వ్యతిరేకంగా న్యాయస్థానంలో సాక్ష్యం చెప్పవద్దని, కాదంటే చంపేస్తానని నలుగురు సాక్షులను ఏ1 అనంతబాబు ఇటీవల బెదిరించారు. అనంతబాబు, ఆయన అనుచరుల నుంచి ముప్పు పొంచి ఉండడంతో సాక్షులకు భద్రత కల్పించేందుకు వారి ఇళ్ల వద్ద పోలీసు నిఘా ఏర్పాటు చేశారు. అనుమానాస్పద కదలికలపై దృష్టి పెట్టారు. హత్యకు గురైన డ్రైవర్ సుబ్రహ్మణ్యం కుటుంబానికి కూడా ప్రాణాపాయం ఉండడంతో కోర్టు ఆదేశాల మేరకు పోలీసులు చర్యలు తీసుకున్నారు. కాకినాడ జిల్లా పెదపూడిలో ఉంటున్న సుబ్రహ్మణ్యం తల్లిదండ్రుల ఇంటివద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాల ద్వారా పోలీసులు పర్యవేక్షిస్తున్నారు.

## రేపు హైదరాబాదులో కవిత కీలక ప్రెస్ మీట్

కొత్తగా ఏర్పాటైన 'తెలంగాణ రక్షణ సేన' (టీఆర్ఎస్) పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మీడియా ముందుకు రానున్నారు. మే 2వ తేదీ (శనివారం) ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్‌లో జరిగే 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో ఆమె పాల్గొంటారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) ఈ కార్యక్రమాన్ని సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియంలో నిర్వహిస్తోంది.ఈ కార్యక్రమంపై కవిత స్పందిస్తూ, తన కొత్త పార్టీని విజయవంతంగా ప్రారంభించిన అనంతరం జర్నలిస్టులతో సమావేశమవుతున్నట్లు తెలిపారు. తెలంగాణ భవిష్యత్తుకు సంబంధించిన తమ పార్టీ సమగ్ర దార్శనికతను, రాష్ట్ర ప్రగతి కోసం రూపొందించిన రోడ్‌మ్యాప్‌ను ఈ సందర్భంగా పంచుకుంటానని ఆమె పేర్కొన్నారు. కొత్త పార్టీని స్థాపించిన తర్వాత కవిత తొలిసారిగా అధికారికంగా మీడియా సమావేశంలో పాల్గొంటుండటంతో ఈ కార్యక్రమానికి రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది. తెలంగాణ అభివృద్ధిపై ఆమె ప్రకటించబోయే ప్రణాళికలు, పార్టీ విధానాలు ఎలా ఉండబోతున్నాయనే విషయంపై రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తి నెలకొంది.

## మావోయిస్టులు ఏం సాధించారు?

దేశంలో మావోయిస్టు ప్రభావిత జిల్లాలు ఏమీ లేవని కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఉన్నత స్థాయి భద్రతా సమీక్ష అనంతరం ప్రకటించింది. దీనితో మార్చి 31లోపు ఆపరేషన్ కగార్ ద్వారా వామపక్ష తీవ్రవాదాన్ని నిర్మూలిస్తామన్న కేంద్రం ఆ పనిని విజయవంతంగా పూర్తి చేసినట్టయింది. ఆ విధంగా భారతదేశంలో ఐదున్నర దశాబ్దాల పాటు కొనసాగిన వామపక్ష తీవ్రవాదం తుడిచిపెట్టుకుపోయింది. 1967లో నక్సల్బరీలో ప్రారంభమై అబూజ్‌మడ్ అడవుల్లో అంతం అయ్యే వరకు, తమ లక్ష్యాలపై స్పష్టత లేక, ఆచరణ సాధ్యం కాని పిడివాద సిద్ధాంతంతో రాజీపడి వందలాది మంది మావోయిస్టులు ఆయుధాలు వీడి, ప్రాణాలు చేతబట్టుకుని రాజ్యానికి లొంగిపోయారు. కమ్యూనిస్టులు తమను తాము సామాజిక అవసరంగా భావించడం అతిపెద్ద తప్పు. ఈ భావనతోనే కాలంతో పనిలేకుండా తిరుగుబాట్లు చేసుకుంటూ పోయారు. ఆ తిరుగుబాట్లు అణగారిన వర్గాల కోసమేనంటూ కొన్నాళ్ల పాటు మొత్తం సమాజాన్ని నమ్మించారు. తమ సమస్యలు పరిష్కారమైనా కాకపోయినా, విముక్తి కోసం హింసను మార్గంగా అటవీ ప్రాంతవాసులు ఇప్పుడు అంగీకరించడం లేదు. అభివృద్ధి అనేది రాజ్యం వేసుకున్న ముసుగు మాత్రమే అన్న మావోయిస్టుల వితండవాదాన్ని పటాపంచలు చేస్తూ వెనుకబడిన జిల్లాల్లో ప్రత్యేక రహదారుల పథకం ద్వారా 17,589 కి.మీ రోడ్లు; 10,644 మొబైల్ టవర్లు నిర్మాణం అయ్యాయి. దశాబ్దాలుగా ప్రభుత్వం అంటే తెలియని ప్రాంతంలో టెలికాం, బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఇవన్నీ ప్రతి రాజకీయ ప్రశ్నకూ సమాధానం ఇవ్వకపోవచ్చు. కానీ రాజకీయ వాదనల ప్రాతిపదికను మార్చాయి. ఇక తరం మార్పు కూడా మావోయిస్టుల ఉద్యమాన్ని తీవ్రంగా ప్రభావితం చేసింది. మావోయిస్టుల ప్రభావిత జిల్లాల్లో 48 పారిశ్రామిక శిక్షణా కేంద్రాలు, 61 స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు, 258 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు స్థాపించబడ్డాయి. ప్రభుత్వ వ్యవస్థల నిర్మాణం ద్వారా ఈ ప్రాంతాల్లో గణనీయ మార్పులు వచ్చాయి. అలాగే, బలమైన ప్రజాస్వామ్య భావన ప్రజల్లో క్రమంగా వేళ్లూనుకోవటం కూడా మావోయిస్టుల భావజాల క్షీణతకు దీర్ఘకాలిక కారణంగా కనిపిస్తుంది. ఎన్నో లోపాలు ఉన్నప్పటికీ భారత ప్రజాస్వామ్యం స్వాతంత్ర్యం తర్వాత మావోయిస్టులు ఊహించినదానికంటే వేగంగా ప్రజామోదాన్ని పొందింది. ఒక గెరిల్లా ఉద్యమం ప్రతికూల పరిస్థితుల మధ్య కూడా నిలబడగలదు. అయితే దాని వద్ద ప్రజలను నమ్మించగల సైద్ధాంతికత ఉండాలి. తిరుగుబాటు సాహిత్యం అంతా కూడా గిరిజన యువతను కేవలం పాతతరం నాటి త్యాగం చేసే వర్గాలుగానే గుర్తిస్తూ, వారిని ఆ బాటలోనే బంధించి ఉంచాలని కోరుకుంది. కానీ యువత ముందుకు మరిన్ని అవకాశాలు రావటంతో యువతలో మావోయిజం పట్ల తిరుగుబాటు ప్రారంభమైంది. చివరకు మావోయిస్టులకు రక్షణ ఇచ్చిన గిరిజన వర్గాలే వారిని మట్టుబెట్టేందుకు ప్రభుత్వ సాయుధ దళాలను ఆహ్వానించాయి. లొంగిపోయిన మాజీ నక్సలైట్లు కూడా కాలానుగుణంగా మారకపోవటమే తమ పతనానికి కారణం అని బహిరంగంగానే ప్రకటించి తప్పును అంగీకరించారు. కానీ ఇప్పటికీ తమ మూల సిద్ధాంతంలోనే తప్పు ఉన్నదన్న వాస్తవాన్ని వారు అంగీకరించలేకపోతున్నారు. ఆచరణ సాధ్యంకాని కార్ల్‌మార్క్స్ సిద్ధాంతంలోని శాస్త్రీయతను ప్రశ్నిస్తే వితండవాదం తప్ప అర్థవంతంగా చర్చించలేని పరిస్థితి ఉంది. అడవుల్లో ఉన్న మావోయిస్టులు ఇక తమ ప్రాణాలకు ముప్పు తప్పదన్న వాస్తవాన్ని గ్రహించి లొంగిపోతామంటే కూడా మైదాన ప్రాంతాల్లోని అర్బన్ నక్సలైట్లు తీవ్రంగా వ్యతిరేకించారు. ఇప్పటికీ చాలామంది అర్బన్ నక్సలైట్లు.. లొంగిపోయిన నక్సలైట్ల కంటే చాలా యాక్టివ్‌గా లొంగుబాటును వ్యతిరేకిస్తూ హింసను ప్రేరేపిస్తున్నారు. దీన్ని కేంద్ర నిఘా సంస్థలు గుర్తించాయి. ఇప్పుడు అర్బన్ నక్సలైట్ల అణచివేతపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన సమయం ఆసన్నమైంది. తుపాకీ యుద్ధాల్లో ఓడిన మావోయిస్టు పార్టీ భవిష్యత్తు వాదనల్లో నిలబడి గెలవాలంటే పార్లమెంటరీ పద్ధతిలో ముందుకు సాగాలి.

## అప్పులు తీర్చడమెలా..అన్న ఆలోచనేదీ?

అప్పులు తీర్చడమెలా..రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడమెలా .. అన్న ఆలోచన ప్రభుత్వాలు చేయడం లేదు. కెసిఆర్ చేసిన అప్పుల గురించి ప్రశ్నించినప్పుడు ఆస్తులు సృష్టిస్తున్నామని అనేవారు. ఎపిలో చంద్రబాబుది కూడా అదే పాలసీ. కెసిఆర్ అప్పులు చేసి దివాళా తీసాడని ఆరోపించి, అధికారం చేపట్టిన రేవంత్ రెడ్డి అంతకు మించిన అప్పులు చేస్తున్నారు. చంద్రబాబు కూడా అదే కోవలో ఉన్నారు. జీతాలు, భత్యాలకు డబ్బులు లేవు. ఉచిత పథకాలకు మాత్రం చేతికి ఎముక లేదన్నంతగా దోచిపెడు తున్నారు. ఈ లెక్కన మరో వదందేళ్లయినా అప్పులు తేరవు. వీరు సృష్టించిన ఆస్తులు అప్పులు తీర్చలేవు. ఉన్న భూములను తెగనమ్మేస్తున్నారు. ప్రధానంగా ఖర్చులు తగ్గించుకుని అప్పులు లేకుండా చేసుకునే ప్రణాళికలు రచించాలి. అప్పులు తీర్చడం ప్రథమ కర్తవ్యం కావాలి. ఇందుకోసం కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రజలు అధికారం అప్పగించింది అప్పులు చేయడానికి కాదని గుర్తించాలి. పాలన పేరుతో రాష్ట్రాలను దివాళా తీయించే అధికారం రేవంత్‌కి, చంద్రబాబుకు లేదు. అలాగే దేశాన్ని అప్పుల ఊబిలోకి నెట్టే ప్రయత్నాలను మోడీ కూడా సమర్థించరాదు. 2047 నాటి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిర్మించటం విజన్ డాక్యుమెంట్ లక్ష్యం కనుక, మనం వ్యవసాయరంగంలో అగ్రభాగాన ఉన్నాం కనుక వ్యవసాయోత్పత్తులు, అనుబంధ రంగాలను బలోపేతం చేసుకుంటూ పోతే, ఆర్థికంగా ఎదగడానికి నిచ్చెనగా మారగలదు. దీనికోసం ప్రధానంగా సేవలు, పారిశ్రామిక రంగంపై దృష్టి కేంద్రీకరించాలి. మద్దతుగా వ్యవసాయరంగాన్ని ఆధునీకరించాలి. రైతులు పండించిన ధాన్యాన్ని సక్రమంగా కొనడం లేదు. దానిని ప్రజలకు చేరవేయడం లేదు. గతంలో లాగా చెట్టుపేరు చెప్పి కాయలు అమ్ముకునే దుస్థితి రాకుండా చూసుకోవాలి. ఉచిత పథకాలు రాష్ట్రాల, దేశ ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేస్తున్నా.. అధికారంలో ఉన్నవారు పట్టించుకోక పోవడం వల్లనే రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకు పోయాయి. నెలనెలా వడ్డీలకే వేలకోట్లు తగలేయడం వల్ల ఒక్క అభివృద్ధి పని జరగడం లేదు. రాష్ట్రాలు ఆర్థికంగా దివాళా తీస్తున్నా, జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉన్నా కేంద్రం పట్టించుకోవడం లేదు. తెలంగాణలో ఇప్పుడు జీతాలు కూడా అప్పులు చేసి ఇవ్వాల్సి వస్తోంది. విపక్షంలో ఉన్నవారు మరిన్ని ఉచిత పథకాల గురించి డిమాండ్ చేస్తున్నారు. ఈ పథకాలు కొంప ముంచుతున్నా ,రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. అభివృద్ధిని పక్కనపెట్టి ఎన్నికల్లో ప్రయోజనం పొందడానికే ఉచితాల మీద ఉచితాలు ప్రకటిస్తున్నారు. వీటివలన పేదలకు చెప్పుకోదగిన శాశ్వత ప్రయోజనం దక్కడం లేదు. ప్రభుత్వాలు ఆర్థికంగా దివాలా తీస్తున్నాయి. ఖర్చులు తగ్గించుకోవడం కోసం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిలకు ముందు పెన్షన్లు రద్దు చేయాలి. రాజకీయ ప్రాపకం కోసం అందరికీ కేబినేట్ హోదాతో సలహాదారులను నియించుకోవడం పక్కన పెట్టాలి. అలాగే వీరి జీతభత్యాలను కూడా కనీసానికి తగ్గించాలి. లక్షల కోట్లు అప్పులు తెచ్చి, వడ్డీలు కట్టలేక, ఉద్యోగుల జీతాలు కూడా భారమై ప్రభుత్వాలు నవ్వుల పాలవుతున్న వేళ, సలహాదారులకు లక్షల్లో జీతాలు తగలేయడం సరికాదు. ఇందుకోసం ఉన్న భూములను తెగనమ్మడం, లిక్కర్ ధరలు పెంచడం, భూముల రిజస్ట్రేషన్ ధరలు పెంచడం, పరోక్షంగా పన్నులు బాదడం వంటి చర్యలకు ఒడిగడుతున్నారు. ఉచిత రేషన్, ఉచిత గ్యాస్, ఉచిత ఇల్లు, ఉచిత బియ్యం, ఉచితంగా పెన్షన్ వంటివన్నీ ఖజానాను దివాళా తీయిస్తున్నాయి. ఇందులో అసలు లబ్దిదారుల కన్నా అనర్హులే ఎక్కువ మంది ఉన్నారు. సంక్షేమం అవసరమే కానీ మోతాదు మించకుండా చూసుకోవడం కూడా ముఖ్యమే. తాజాగా తెలంగాణలో మరో ఇద్దరు సలహాదారులను నియమించారు. ఇప్పటికే ఉన్నవారికి తోడు మరో ఇద్దరికి పునరావసం కల్పించాల్సిన అసవరం ఏమొచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ రెండున్నరేండ్లలో 14మంది సలహాదారులుగా నియమితులయ్యారంటే..వారు ఏంచేస్తారని జనం ప్రశ్నించాలి. వీరంతా క్యాబినెట్ హోదా ఉన్నవారే కావడంతో జీతాలు, భత్యాలు సరేసరి. ప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రుల సంఖ్యకు దాదాపు సమానంగా సలహాదారులు ఉన్నారు. వీరంతా లక్షలకు లక్షల జీతాలు, భత్యాలూ అందుకుంటున్నారు. సలహాదారులు రాష్ట్ర ఖజానాకు తీవ్ర ఆర్థికనష్టం కలిగిస్తున్నారని ఎన్నికల ముందు చెప్పిన రేవంత్.. ఇప్పుడు మళ్లీ పలువురిని సలహాదారులుగా నియమించారు. అప్పులు తెచ్చి మరీ సలహాదారులకు జీతభత్యాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. అసలు ఇంతమంది సలహా దారులను ఎందుకు నియమిస్తున్నారు. వారు ఏం చేస్తున్నారనేది ఎవరికీ అంతుచిక్కడం లేదు. ఉద్యోగ విరమణ పొందిన అధికారులకు పోస్టులు సృష్టించిమరీ ఎందుకు నియమిస్తున్నారన్నది అర్థం కాదు. కెసిఆర్ చేసిన పనినే రేవంత్ కూడా చేస్తున్నారు. సూర్యదేవర ప్రసన్నకుమార్‌ను ఆగమేఘాల పై ఢిల్లీ నుంచి తీసుకొచ్చి బాధ్యతలు అప్పజెప్పారు. తాజాగా విహెచ్‌ను, రిటైర్డ్ డిజిపి శివప్రసాద్ రెడ్డిని సలహాదారులుగా నియమించారు. సలహాదారుల పోస్టులను కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ పునరావాసం కోసం వాడుకొంటు న్నది. సీఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. తర్వాత మూడు రోజులకే ఏడుగురు సలహాదారు లను తొలగించారు. 'రాష్ట్ర ఖజానాకు తీవ్ర ఆర్థికనష్టం కలిగించడంలో సలహాదారుల పాత్ర ఉన్నదని ఆనాడు చెప్పారు. జనవరి 20న అంటే అధికారంలోకి వచ్చిన నెలన్నరకు సీఎం తనకు నమ్మకస్తుడైన వేం నరేందర్‌రెడ్డిని ప్రధాన సలహాదారుగా నియమించారు. క్యాబినెట్ హోదా కల్పించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ష బ్బీర్ అలీకి ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఓబీసీ శాఖల ప్రధాన సలహాదారుగా, మరో సీనియర్ నేత హర్కర వేణుగోపాల్‌ను ప్రొటోకాల్, ప్రజాసంబంధాల సలహాదారుగా నియమించి క్యాబినెట్ హోదా ఇచ్చారు.

## రాష్ట్రాభివృద్ధి లక్ష్యంగా కష్టపడుతున్నా

ప్రస్తుతం మళ్లీ వెయ్యి కోట్లతో పోలవరం డయాఫ్రమ్ వాల్ నిర్మిస్తున్నాం. 2027లో గోదావరి పుష్కరాల్లోపు పోలవరం పూర్తి చేస్తాం. ఆ తర్వాత కృష్ణా నదికి అనుసంధానిస్తాం. డిసెంబర్ నాటికి బందర్‌పోర్టు నిర్మాణం పూర్తి చేస్తాం. హైదరాబాద్- మచిలీపట్నం హైవే ఎక్స్‌ప్రెస్ రోడ్డుగా అభివృద్ధి చెందుతోంది. విశాఖలో గూగుల్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతోంది. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని ఎన్నికల్లో హామీ ఇచ్చాం. ఇప్పటి వరకు పెంచలేదు. ఎన్నికలయ్యే వరకు విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇస్తున్నానని పునరుద్ఘాటించారు. గత ప్రభుత్వం విధించిన ట్రూఅప్ ఛార్జీలను ట్రూడౌన్ చేశాం. గత ప్రభుత్వం 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిందని విమర్శించారు. ఇకపై ప్రతి సమావేశంలోనూ ఎమ్మెల్యే పనితీరు గురించి ప్రజలనే అడుగుతా. ఎమ్మెల్యే పనితీరు సరిగా లేకుంటే.. వారికి ఇంకొక ఛాన్స్ ఉండదు. అచ్యుతాపురం, గుంటూరు, కర్నూలులో ఈఎస్ఐ ఆస్పత్రులు తీసుకొస్తాం. శ్రీసిటీ, తిరుపతి, అమరావతిలో ఈఎస్ఐ ఆస్పత్రులు తీసుకొస్తాం. అందరూ ఆరోగ్యంగా ఉండాలనేదే మా లక్ష్యం. నేర ప్రవృత్తి వ్యక్తులు రాజకీయాలకు పనికిరారు. వైకాపా అధినేతకు మానసిక సమస్య ఉంది. ఒకసారి అవకాశమిస్తే అందర్నీ మోసం, నాశనం చేశారు. ప్రజావేదికను నిర్మిస్తే.. రెండు గంటల్లో కూల్చేశారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టును నాశనం చేశారు. అమరావతిని శ్మశానం అని ప్రచారం చేశారు. పోలవరం పూర్తయి ఉంటే.. రైతులు బంగారం పండించేవారు. నీటి ఎద్దడి ఉండేది కాదు. గొడ్డలి పార్టీకి మద్దతిచ్చేవారు ఒకసారి ఆలోచించుకోండి. బాబాయిని హత్య చేసి గుండెపోటు అన్నారు. మరుసటి రోజు నా చేతిలో కత్తి పెట్టి.. నారాసుర రక్త చరిత్ర అని 'సాక్షి'లో రాశారు. విపక్షంలో ఉండేది వైకాపా కాదు.. గొడ్డలి పార్టీ అని చంద్రబాబు అన్నారు. ఈమేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ పార్టీ కాదని.. కోడికత్తి, గొడ్డలి పార్టీగా మారిందని ఎద్దేవా చేశారు. జగన్‌కు మానసిక సమస్య ఉందని సెటైర్లు గుప్పించారు. ప్రజలు అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని నాశనం చేశారని.. అలా చేయడమే ఆయనకు అలవాటుగా మారిందని విమర్శించారు. ఆయన మానసిక పరిస్థితి అందరినీ మోసం చేయడమేనని.. ఆ తర్వాత మాట మార్చడమే పనిగా పెట్టుకున్నారని ఆక్షేపించారు. 2019లో అధికారంలోకి వచ్చిన తొలి సమావేశంలోనే ప్రజావేదికను కూల్చేశారని ధ్వజమెత్తారు. రెండేళ్లు కష్టపడి కడితే.. రెండు గంటల్లోనే దానిని కూల్చేశారని మండిపడ్డారు. అమరావతి రాజధాని కావడంతో స్థానిక రైతుల దశా దిశ మారిపోయిందని చెప్పుకొచ్చారు. విశాఖపట్నం తర్వాత అభివృద్ధి, ఆదాయంలో ముందుండేది కృష్ణా జిల్లా అని పేర్కొన్నారు. కార్మికుల కోసం అత్యాధునిక పనిముట్లతో తొలి దశలో 15 నగరాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను నిర్మిస్తామని ఉద్ఘాటించారు. తొలి దశలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు విజయవంతమైతే.. మిగిలిన ప్రాంతాలకు విస్తరిస్తామని చెప్పుకొచ్చారు. తానూ రైతు కుటుంబం నుంచే వచ్చానని.. వారి కష్టం తనకు తెలుసునని ప్రస్తావించారు. జగన్ హయాంలో ప్రజలు, నేతలు బయట తిరిగే పరిస్థితి లేదని పేర్కొన్నారు.ఏపీలో ప్రజలందరికీ మరో స్వాతంత్ర్యాన్ని తీసుకొచ్చిన ఘనత ఎన్డీఏదేనని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రతి సమావేశంలో ఎమ్మెల్యేల పనితీరుపై ప్రజలనే అడుగుతానని అన్నారు. ఎమ్మెల్యేల పనితీరు సరిగా లేకుంటే.. వారికి మరోసారి సీటు ఇచ్చే ఛాన్స్ ఉండదని స్పష్టం చేశారు. పోలవరం కోసం కష్టపడి తాము 70 శాతానికి పైగా పనులు పూర్తి చేశామని.. అలాంటి ప్రాజెక్టును నాశనం చేసి.. జగన్ హయాంలో ఆ పనులు నిలిపివేశారని సీఎం చంద్రబాబు దుయ్యబట్టారు. అమరావతి ప్రజా రాజధాని.. మన మైథాలజీలో దేవతల రాజధాని అని అభివర్ణించారు. అలాంటి అమరావతిని ఎడారి అని, శ్మశానమని మొత్తం నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిర్మాణం చేస్తుంటే.. వారు విధ్వంసం చేశారని ఫైర్ అయ్యారు. మళ్లీ అలాంటి విధ్వంసకర పాలన అధికారంలోకి రాకూడదని ప్రజలు గుర్తించాలని అన్నారు. నరకాసుడి వధ కారణంగా మనం దీపావళి చేసుకుంటున్నామని.. దుర్మార్గుడు చనిపోయారని.. సమాజం బాగుపడింది.. అంటే అలాంటి వారిని మళ్లీ సమర్థించకూడదని అర్థమని అన్నారు. ప్రతి ఒక్కరూ మీ గుండె మీద చేయి వేసుకుని ఆలోచన చేయాలని కోరారు. 2019లో జగన్ మోసాలు తెలుసుకోకుండా.. ఓట్లు వేసి 151 సీట్లు ఆయనకు ఇచ్చి గెలిపించారని సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. జగన్ హయాంలోని ఐదేళ్లు విధ్వంసకర పాలన చేశారని ఆగ్రహించారు. తాను, మోదీ, పవన్ కల్యాణ్ కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తే 94శాతం సీట్లతో గెలిపించారని తెలిపారు. తాను అభివృద్ధి చేయడం.. ఆ తర్వాత ఎవరో వచ్చి నాశనం చేయడం ఇలా అవసరమా అని ప్రశ్నించారు. ప్రజలంతా ఆలోచన చేసి.. మరోసారి ఎన్డీఏకు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు.. సుపరిపాలన ఇచ్చే బాధ్యత తమదని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. సమావేశంలో మంత్రి వాసంశెట్ట ఇసుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖలో లోకేశ్ మార్క్..

"ప్రభుత్వ విద్యాలయాలు సగర్వంగా నిలబడి" అనే ఆత్మవిశ్వాసం మినహా ఎలాంటి రాజకీయ ప్రచార ఆర్భాటాలకు తావివ్వలేదు. ఈ విధానం ద్వారా విద్యార్థుల ప్రతిభకే అసలైన గుర్తింపు ఇస్తున్నామనే స్పష్టమైన సందేశాన్ని ప్రభుత్వం పంపింది.

**రాజకీయాలకు దూరం.. మహనీయులకు దగ్గర** విద్యా రంగాన్ని రాజకీయ రంగులకు దూరంగా ఉంచాలనేది తన ప్రధాన లక్ష్యమని మంత్రి లోకేశ్ బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచే స్పష్టం చేస్తున్నారు. ఈ ఆలోచనకు అనుగుణంగానే ప్రభుత్వ పథకాలకు మహనీయుల పేర్లు పెడుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు. మధ్యాహ్న భోజన పథకానికి 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం' అని, విద్యార్థులకు మార్గనిర్దేశం చేసే కార్యక్రమానికి 'డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర' అని నామకరణం చేశారు. అదేవిధంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వంటి స్ఫూర్తిప్రదాతల పేర్లను ఇతర పథకాలకు పెట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. అంతేగాక విద్యార్థులకు అందించే పుస్తకాలు, దుస్తువులు, ఇతర వస్తువులపై ముఖ్యమంత్రి, మంత్రుల ఫొటోలు గానీ, కూటమి ప్రభుత్వ రంగులు గానీ ముద్రించవద్దని లోకేశ్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పారదర్శకత, జవాబుదారీతనం లక్ష్యంగా విద్యాశాఖను నడపాలని ఆయన భావిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, సుశిక్షితులైన ఉపాధ్యాయుల ద్వారా "అమ్మలా శిక్షణ, నాన్నలా రక్షణ" అందిస్తామని, తమ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని ఈ ప్రకటనల ద్వారా తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. ఈ చర్యల ద్వారా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యాలయాలను నిలపాలన్న మంత్రి లోకేశ్ సంకల్పం స్పష్టంగా కనిపిస్తోంది.

## కూటమి ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధిక పెద్దపీట

కూటమి ప్రభుత్వంలో గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతున్నాయని హోం మంత్రి అనిత వెల్లడించారు. గత ప్రభుత్వంలో గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని విమర్శించారు. గత ప్రభుత్వం దెబ్బతీసిన వ్యయస్థలను పునరుద్దరించడంతో పాటు, చంద్రబాబు అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో హోంమంత్రి వంగలపూడి అనిత శుక్రవారం పర్యటించారు. కోటవురట్ల మండలం రామచంద్రపురం గ్రామంలో హోం మంత్రికి గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. రామచంద్రపురం గ్రామంలో హోంమంత్రి ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం రామచంద్రపురం గ్రామంలో స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కోటవురట్ల మండలం సుంకుపురు గ్రామంలో గంగమ్మ తల్లి పండగ సందర్భంగా అమ్మవారిని అనిత దర్శించుకున్నారు. ఆపై హోం మంత్రి మాట్లాడుతూ... అంకితభావం, కృషితో సమాజాన్ని ముందుకు నడిపిస్తున్న శ్రామిక సోదర సోదరీమణులందరికీ అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్మికులు, కర్షకులే దేశ ఆర్థిక వ్యవస్థకు పునాది అని అన్నారు. రెండోసారి పొలిట్‌బ్యూరో సభ్యురాలిగా తనకు అవకాశం కల్పించినందుకు సీఎం చంద్రబాబు, నారా లోకేశ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పోలిట్‌బ్యూరో సభ్యురాలిగా రెండవసారి ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. రామచంద్రపురం గ్రామంలో కోటి 16 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. 2014 -19 సమయంలో పందూర్ బ్రిడ్జిని శంకుస్థాపన చేస్తే... మరలా ఎన్డీఏ ప్రభుత్వంలోనే బ్రిడ్జి పనులు పూర్తి చేశామని చెప్పారు. దేశంలోనే అత్యధికంగా పింఛన్లు ఇచ్చే రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో ఔఖీఇఉ÷ూ రూ.40 కోట్లు, ఆర్ అండ్ బి నుంచి 40 కోట్ల రూపాయలతో వివిధ పనులు చేసినట్లు తెలిపారు. పాయకరావుపేట నియోజకవర్గంలో పరిశ్రమల రాకతో పెద్ద సంఖ్యలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు రానున్నాయన్నారు. స్టీల్ ప్లాంట్ రాకతో ఈ ప్రాంతం రూపు రేఖలు మారనున్నాయని, కోటవురట్ల మండలంలో కూడా పరిశ్రమలు తీసుకొస్తామని హోం మంత్రి అనిత పేర్కొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**- మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**ఇంటింటికీ చేరుతున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు**

**నంద్యాలలో భారీగా పెన్షన్ పంపిణీ - 2.11 లక్షల మందికి లబ్ధి**

**రూ. 92 కోట్ల పెన్షన్లు విడుదల - ఉదయం నుంచే వేగవంతమైన పంపిణీ**

**4,500 మంది సిబ్బందితో ఇంటింటికీ పెన్షన్లు**

**- జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**

**నంద్యాల సిటీ బ్యూరో మే 01 ( నంది పత్రిక )** రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ప్రతి నెలా ఒకటో తేదీన పెన్షన్లు అందించే విధంగా కట్టుబడి పనిచేస్తోందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ అన్నారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని 39వ వార్డు పరిధిలో అంజుమన్ స్ట్రీట్, రోజాకుంట ప్రాంతంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరిలు కూడా పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ, ప్రజల సమగ్ర అభివృద్ధి, సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. సమాజంలోని ప్రతి వర్గానికీ సంక్షేమ ఫలాలు చేరేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, వికలాంగులు, విధవలు వంటి అర్హులైన లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, గౌరవప్రదంగా పెన్షన్లు అందేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు అందజేయడం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేకతగా నిలిచిందని, ఈ విధానం వల్ల లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, వారి వద్దకే సేవలు చేరుతున్నాయని మంత్రి వివరించారు. ప్రజల సంక్షేమం కోసం పారదర్శకంగా, సమర్థవంతంగా అమలు చేస్తున్న ఈ కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇక ముందు కూడా సంక్షేమ పథకాల అమలులో మరింత మెరుగుదల తీసుకువచ్చి, ప్రతి అర్హుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, ప్రజల ఆశలు నెరవేర్చే దిశగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మొత్తం 2,11,468 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 92 కోట్ల పెన్షన్ మొత్తాన్ని ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ప్రతి నెలా 1వ తేదీ ఉదయం 6 గంటల నుంచే పంపిణీ ప్రక్రియ ప్రారంభమై, మధ్యాహ్నం సమయానికి దాదాపు 97 శాతం పంపిణీ పూర్తవుతుందన్నారు. ఎవరైనా లబ్ధిదారులు పెన్షన్ పంపిణీ సమయంలో అందుబాటులో లేకపోతే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు 1, 2, 3 తేదీల్లో కూడా పెన్షన్ల పంపిణీ కొనసాగుతుందని, మిగిలిన వారు రాబోయే రోజుల్లో తమ పెన్షన్లు పొందవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో సుమారు 4,500 మంది డిస్బర్స్‌మెంట్ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లు అందజేస్తున్నారన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా, పారదర్శకంగా ఈ ప్రక్రియను పూర్తి చేయడం జరుగుతోందన్నారు. నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రతి నెలా ఒకటో తేదీన పెన్షన్లు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి ఇంటికి సేవలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.



## బేతంచెర్ల లో ఎన్టీఆర్ పింఛన్ భరోసా కార్యక్రమం.

**బేతంచెర్ల మే 01 ( నంది పత్రిక ).** రాష్ట్రముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆదేశాలతో బేతంచెర్ల పట్టణంలో 14, 15 వార్డుల యందు, మే 1వ తారీకున,ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితోపాటు, రాష్ట్ర క్రిస్టియన్ సెల్ కార్యదర్శి మేకల నాగరాజు మరియు ఎస్సీ సెల్ నంద్యాల జిల్లా అధికార ప్రతినిధి పిడతల రూబేన్ ఎన్టీఆర్ భరోసా పింఛన్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మేకల నాగరాజు,రూబెన్ ప్రభుత్వం చేసే మంచి పథకాల గురించి ప్రజలకు వివరించి చెప్పడం జరిగింది. మళ్లీ తెలుగుదేశం ప్రభుత్వాన్ని గెలిపించుకొని భావితరాలకు యువతకు మేలు చేయవలసిందిగా ప్రతి ఒక్కరిని కలిసి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వడ్డే వెంకటేశ్వర్లు కాణాల అంజి శ్రీపతి నాగరాజు సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



## పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు

**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం కర్నూలు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు యస్ . అబ్బాస్ ఆధ్వర్యంలో కర్నూలులో నగరంలోని 14వ వార్డు – హబీబ్ ముబారక్ నగర్ నందు పెన్షన్ల పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లను అందజేయడం జరిగింది ఈ సందర్భంగా సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీన పింఛన్లు అందించడం ద్వారా లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు మరింత పారదర్శకంగా అమలు అవుతున్నాయని తెలిపారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమం ప్రజల గడప వద్దకే తీసుకెళ్లడం ద్వారా వృద్ధులు, వికలాంగులు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో అబూ, అక్బర్, రియాజ్, రేణుక, రాజు, శ్యామ్ మొదలగు వారు పాల్గొన్నారు



## ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ సెనేట్ మెంబర్ లు గా డా. సింధియా శుభప్రద,డా. బాలేశ్వరి,డా. జయరాం....

### యూనివర్సిటీకి అభినందనలు తెలిపిన అడిషనల్ డీఎంఈ. & మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ...

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....**ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ కి సెనేట్ మెంబర్లుగా కర్నూలు మెడికల్ కాలేజ్ నుంచి ముగ్గురు ఎంపిక కావడం జరిగింది. ఇందులో డాక్టర్. సింధియా శుభప్రద ప్రొఫెసర్ & విభాగాధిపతి కమ్యూనిటీ మెడిసిన్ విభాగము & వైస్ ప్రిన్సిపల్. డా. బాలేశ్వరి, ప్రొఫెసర్ & హెచ్.ఓ.డి పేథాలజీ విభాగాధిపతి. డా. జయరాం, ప్రొఫెసర్, సర్జరీ విభాగం. వీరు ముగ్గురు మూడు సంవత్సరాల కాలం యూనివర్సిటీకి సెనేట్ మెంబర్ గా ఉంటారు. యూనివర్సిటీ కి వైద్య విద్యలో స్టాండర్డ్స్ పెంచేందుకు సిలబస్, టీచింగ్ స్టాండర్డ్స్ మెయింటెనెన్స్ లాంటి మొదలగు విషయాల్లో బోర్డ్ ఆఫ్ స్టడీస్ చేసిన రెకమండేషన్స్ ను సెనేట్ మెంబర్ లు స్టడీ చేసి యూనివర్సిటీకి తీర్మానాల రూపంలో అప్రూవల్ కొరకు సిద్ధం చేస్తారు. అందిస్తారు. కర్నూల్ మెడికల్ కాలేజ్ నుంచి ముగ్గురు వైద్యులను యూనివర్సిటీ సెనేట్ సభ్యులు గా ఎంపిక చేయడం పట్ల ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ధన్యవాదాలు తెలుపుతూ అదేవిధంగా ఎంపికైన ముగ్గురు ప్రొఫెసర్ లకు అడిషనల్ డీఎంఇ, కర్నూల్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ అభినందనలు తెలియజేయడం జరిగింది. ఎంపిక కాబడిన ముగ్గురు ప్రొఫెసర్లు మాట్లాడుతూ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి మరింత వన్నె తెచ్చేందుకు వైద్య విద్య పురోగతికి తమ వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు.





## నంద్యాల షాహి జామియా మర్కజ్ మసీదులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్





**నంద్యాల సిటీ బ్యూరో మే 01 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన షాహి జామియా మర్కజ్ మసీదులో మౌలిక వసతుల కల్పన మరియు సమగ్ర అభివృద్ధి పనులకు శుక్రవారం ఘనంగా శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా విచ్చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల ఆర్థిక, సామాజిక మరియు విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని . ప్రార్థనా మందిరాల్లో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల మౌలిక వసతులను కల్పించేందుకు నిధులను మంజూరు చేశామని తెలిపారు. షాహి జామియా మర్కజ్ మసీదును నంద్యాల పట్టణంలోనే ఒక ఆదర్శవంతమైన కేంద్రంగా తీర్చిదిద్దుతాం అని తెలిపారు . కేవలం మౌలిక సదుపాయాలే కాకుండా, మైనార్టీల కోసం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువనాయకులు ఎన్ఎండి ఫయాజ్, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాస్, నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న,

ఎంఈ గుర్రప్ప, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియర్ ఖలీల్, ఇమాముల సంఘం అధ్యక్షులు అంజద్ భాషా సిద్దికి, మిద్దె ఉసేని మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## అమరవీరుల త్యాగఫలితమే 140 వ మేడే

### నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చెయ్యాలి కర్నూల్ సిటీ పెయింటర్స్ యూనియన్

**కర్నూలు ప్రతినిధి నందిపత్రిక** కర్నూల్ నగరంలోని ఎన్టీఆర్ బిల్డింగ్స్ సిపిఎం ఆఫీస్ ముందు మే డే సందర్భంగా కర్నూల్ సిటీ పెయింటర్స్ యూనియన్ జెండా ఏర్పాటు చేసుకొవడం జరిగింది ఈ కార్యక్రమం కర్నూల్ సిటీ పెయింటర్స్ యూనియన్ ట్రెజరర్ హనుమంతు ఆధ్వర్యంలో జెండా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గౌరవ అధ్యక్షులు మాభాష,జాఫర్ హుస్సేన్ హాజరయ్యారు. గౌరవ అధ్యక్షులు జాఫర్ హుస్సేన్ జెండాను ఆవిష్కరించడం జరిగింది అనంతరం మాబాష మీడియాతో మాట్లాడుతూ కర్నూల్ నగరంలో ఏడు సంవత్సరాలుగా కర్నూల్ సిటీ పెయింటర్స్ యూనియన్ స్థాపించడం జరిగింది అప్పటినుండి కూడా ఏదో ఒక సెంటర్లో ప్రతి సంవత్సరం మేడే కార్యక్రమాన్ని జరుపుకుంటూ రావడం జరిగింది . ఇప్పుడు మాత్రం మా జెండాను మేమే ఆవిష్కరించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు ఇది మొదలుకొని ప్రతి సంవత్సరం కొన్ని సెంటర్లను ను ఎన్నిక చేసుకొని ఇలాగే ప్రతి సెంటర్ సెంటర్లో జెండాల ఆవిష్కరించుకుంటూ పోవడం జరుగుతుంది అని కర్నూల్ సిటీ పెయింటర్ యూనియన్ ను మరింత బలోపేతం చేస్తూ ముందుకు తీసుకెళ్తామని కర్నూల్ సిటీ పెయింటర్ యూనియన్ లో ఉండే ప్రతి ఒక్క పెయింటర్ ను ఒక నాయకుడిగా ఎదగాలన్నదే మా లక్ష్యమని కర్నూల్ సిటీ పెయింటర్ యూనియన్ గౌరవాధ్యక్షులు మా భాష అన్నారు జాఫర్ హుస్సేన్ మాట్లాడుతూ కర్నూల్ సిటీ పెయింటర్ యూనియన్ నాయకులంతా ఐకమత్యంగా ఉంటూ ముందుకెళితే సాధించలేనిది అంటూ ఏమి ఉండదని ప్రతి ఒక్కరు ముందుండి యూనియన్ కోసం కష్టపడి పనిచేయాలని యూనియన్ కార్యక్రమాలను మరింత బలోపేతం చేసుకుంటూ ముందుకెళతామని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో పెయింటర్ యూనియన్ నాయకులు హనుమంతు,వెంచర్ మధు, డేవిడ్, పురుషోత్తం, ఆర్ట్స్ రాజు, జీవరత్నం తదితరులు పాల్గొన్నారు



## నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలి.



**ఏఐటియుసి ఆధ్వర్యంలో మేడే ప్రపంచ కార్మిక దినోత్సవం- మేడే సిమెంట్ నగర్ గ్రామంలో ఘనంగా 140వ మేడే ఉత్సవాలు.**

**బేతంచెర్ల మే 01 ( నందిపత్రిక )**

బేతంచర్ల మండలంలోని సిమెంట్ నగర్ గ్రామంలో ఏఐటీయూసీ నాయకులు లక్ష్మన్న అధ్యక్షతన మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి మండల కార్యదర్శి తాలూకా తిరుమలేష్, ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి సభ్యురాలు కోట్ల మహాలక్ష్మి, ఏఐటీయూసీ జిల్లా నాయకులు సూర్య చంద్రుడు, సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, ఆశా మండల నాయకురాలు పుష్పావతి లు హాజరై అనంతరం ఏఐటియుసి అరుణ పతకాన్ని రాష్ట్ర సమితి సభ్యులు కోట్ల మహాలక్ష్మి ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1886లో చికాగో నగరంలో లక్షలాది మంది కార్మికులు రోజుకు 18 గంటలు పని చేపిస్తున్న విధానానికి వ్యతిరేకంగా 8 గంటలకు మార్చాలని చేసిన ఉద్యమంలో రక్త మోడిన గుడ్డను ఎర్రజెండా మార్చిన సందర్భంగా మేడే జరుపుకుంటున్నారని తెలిపారు భారతదేశంలో 1920 లో అక్టోబర్ 31న జవహర్ లాల్ నెహ్రూ గోపాలకృష్ణ గోకులే వంటి స్వాతంత్ర్య సమరయోధులు ఆధ్వర్యంలో ఏర్పడిన ఏఐటీయూసీ అసంఘటిత కార్మికులకు కార్మిక సంఘాలను ఏర్పాటు చేసే విధానాన్ని తీసుకురావడం జరిగిందని వారాంతపు సెలవులు, పనికి తగ్గ వేతనం ఇవ్వాలని పోరాటాలు సమ్మెలు చేసిన చరిత్ర ఏఐటీయూసీ కి ఉందని తెలిపారు 4 లేబర్ కోడ్ల ను రద్దుచేసి పాత కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు 8 గంటల పని విధానం అమలు చేయాలని కోరారు లేకపోతే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వల కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు మారుతి, ధనుంజయ, ఇమ్మానియేల్, సామేలు, ఖాశిం, సెంట్రింగ్ రాజు, హుస్సేన్, యునాథన్, మధు, ప్రదీప్, ఎల్ల కృష్ణ,రాముడు మరియు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## జనగణన వల్ల సంక్షేమ పథకాలపై అపోహ వద్దు

**బండి ఆత్మకూరు నంది పత్రిక మే 1:** సంక్షేమ పథకాలపై జనగణన వలన ఎలాంటి ప్రభావం ఉండదని ప్రజలు ఈ విషయంపై ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని జనగణన చార్జ్ అధికారి తహసిల్దార్ పద్మావతమ్మ పేర్కొన్నారు. శుక్రవారం బండి ఆత్మకూరు కేంద్రంలో జనగణన 2027 కార్యక్రమంలో భాగంగా నిర్వహించబడుతున్న హౌస్ లిస్టింగ్ ఆపరేషన్ మే ఒకటి నుండి 30 వరకు నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. సహాయ గణాంక అధికారితో కలిసి తాసిల్దార్ పద్మావతమ్మ బండి ఆత్మకూరులో జనగణన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం సజావుగా నిర్వహించేందుకు మండలంలో మొత్తం 83 మంది ఎన్యుమ రేటర్లు, 14 మంది సూపర్వైజర్లను నియమించడం జరిగిందని అన్నారు. సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లు తమ విధులను నిబద్ధతతో ఖచ్చితమైన తత్వంతో నిర్వహించాలని ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. మండల ప్రజలు జనగణన సిబ్బందికి సరైన సమాచారాన్ని అందించి సహకరించాలని కోరారు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 18 550 ను సంప్రదించాలని జనగణన చార్జి అధికారి పద్మావతమ్మ విజ్ఞప్తి చేశారు.



# ఘనంగా మేడే వేడుకలు



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....**రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు అధ్యక్షులైన జి. కబర్ధి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి శుక్రవారం ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే ఉత్సవాలను కోల్స్ కాలేజ్ ఎదురుగల సర్కిల్ నందు ఘనంగా నిర్వహించారు. జడ్జి మాట్లడుతూ వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం (అసంఘటిత రంగంలో కార్మికులకు న్యాయ సేవలు) పథకం, 2015 మరియు రాజ్యాంగం కల్పించిన చట్టాలను గురించి అవగాహన కల్పించి, వీటివల్ల మీ సమస్యలను పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు. కార్మిక చట్టాలను గురించి అవగాహన కల్పించారు. అనంతరం కార్మికులందరూ ఈ-శ్రమ్ కార్డులు పొందవలసిందిగా కోరారు. ఈ కార్డు ఉంటే ప్రభుత్వం అందించే అన్ని రకాల సామాజిక భద్రత పథకాలు వివిధ సంక్షేమ పథకాలు కార్మికులకు వర్తింపజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్డు పొందిన ప్రతి కార్మికుడికి ఒక సంవత్సరం పాటు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద రెండు లక్షల ప్రమాద మరణ/ అంగవైకల్య బీమా ఉచితంగా కల్పించడం జరుగుతుందని తెలిపారు.కార్మికులకు ఎవరికైనా చట్టపరమైన సమస్యలు ఉంటే లీగల్ సర్వీసెస్ టోల్ ఫ్రీ నెంబర్ 15100 కి కాల్ చేస్తే వారికి ఉచితంగా సహాయాన్ని అందించి వారి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ యన్ టి యూసి జిల్లా ప్రసిడెంట్ బతుకన్న, ప్రధాన కార్యదర్శి ఆనందం, కర్నూలు నియోజకవర్గం ఇన్చార్జి రాజేంద్రప్రసాద్, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ సునీల్,సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్,దుకాణ కార్మికులు, ఆటో, హమాలీ, బిల్డింగ్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# లబ్దిదారుల ముంగిటకే ఎన్టీఆర్ భరోసా

## జిల్లాలో మే మాసంలో 2,35,260 మందికి రూ.103.90 కోట్ల రూపాయల పెన్షన్లు పంపిణీ - జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు, నంది పత్రిక బ్యూరో.....**లబ్దిదారుల ముంగిటకే వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందచేస్తూ, మే మాసంలో జిల్లాలో అర్హులైన 2 లక్షల 35 వేల 260 మంది లబ్దిదారులకు రూ.103.90 కోట్లు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగంగా స్థానిక లేబర్ కాలనీ లో ఎద్దుల లక్ష్మమ్మ, సిరివెళ్ల సుబ్బమ్మ, అయ్య పోగు మాదన్న లకు వృద్ధాప్య పెన్షన్, కృష్ణ కు వైకల్య పెన్షన్, చింతలపల్లి పరమేశ్వరి, గొల్ల లక్ష్మి లకు వితంతువు పెన్షన్ లను కలెక్టర్ అందజేశారు...ఈ సందర్భంగా కలెక్టర్ లబ్దిదారులకు పెన్షన్ లను పంపిణీ చేస్తూ వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వృద్ధులతో, వికలాంగులతో కలెక్టర్ ఆత్మీయంగా మాట్లాడుతూ ఇంట్లో వారు ఎలా చూసుకుంటున్నారు, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా పెన్షన్ ప్రతి నెల సరైన సమయానికి అందిస్తున్నారా, అని కలెక్టర్ ఆరా తీశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో డిఆర్డిఎ పిడి రమణారెడ్డి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ ఓబులేసు, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, కల్లూరు తహసిల్దార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు..

# మే 3వ తేదీన నిర్వహించనున్న నీట్ పరీక్షకు సంబంధించి కలెక్టరేట్‌లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు

## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు, నంది పత్రిక బ్యూరో....**మే 3వ తేదీన నిర్వహించనున్న నీట్ పరీక్షకు సంబంధించి కలెక్టరేట్‌లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో మే 3వ తేదీన (ఆదివారం) నిర్వహించనున్న నీట్ యూజీ-2026 ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు జరుగుతుందన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఎలాంటి సందేహాలున్నా నివృత్తి చేయడం కోసం, సహాయం అందించడం కోసం కర్నూలు జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. హెల్ప్ డెస్క్ యొక్క ల్యాండ్ లైన్ నంబర్: 08518-277305 అన్నారు. పరీక్షార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని కలెక్టర్ సూచించారు.

# గ్రామ పంచాయతీలకు శుభవార్త

## ఆస్తి పన్నుపై 5% రాయితీ



**వెలుగోడు, మే 1 (నంది పత్రిక):**వెలుగోడు పట్టణ ప్రజలకు ఆస్తి పన్నుపై ప్రభుత్వం శుభవార్త అందించినట్లు వెలుగోడు మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి మల్లి నరేంద్ర తెలిపారు. గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న ఆస్తి పన్ను బకాయిలను ముందుగానే చెల్లించే వారికి 5 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఈ రాయితీ పథకం మే 1 నుండి మే 31, 2026 వరకు అమలులో ఉంటుందని తెలిపారు. 202627 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్నును ముందస్తుగా చెల్లించిన వారికి ఈ రాయితీ వర్తిస్తుందని చెప్పారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని పన్నులు చెల్లించాలని ఆయన సూచించారు.ఇకపోతే, ఈ రాయితీ కేవలం ప్రస్తుత ఆస్తి పన్నుపై మాత్రమే వర్తిస్తుందని, పాత బకాయిలు, యూజర్ ఛార్జీలు, ఇతర పన్నులకు ఇది వర్తించదని స్పష్టం చేశారు.అదేవిధంగా, ప్రజలు సులభంగా పన్ను చెల్లించేందుకు "స్మార్ట్ పంచాయతీ పోర్టల్" ద్వారా ఆన్‌లైన్‌లో కూడా చెల్లింపులు చేయవచ్చని తెలిపారు. ఈ విధానం ద్వారా గ్రామస్థులకు సౌకర్యవంతంగా సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని గడువు లోపల పన్నులు చెల్లించి 5 శాతం రాయితీ పొందాలని కార్యదర్శి మల్లి నరేంద్ర కోరారు.

# కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

## ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న



**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న అభిప్రాయపడ్డారు. శుక్రవారం 140 వ ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా జిల్లా ఐఎన్టియుసి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు బి బతుకన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముందుగా ఐఎన్టీయూసీ జెండాను ఆవిష్కరించి సభను ప్రారంభించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ జిల్లా జడ్జి శ్రీ లీల వెంకట శేషాద్రి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బి క్రాంతి నాయుడు , సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష ముఖ్య అతిథులుగా హాజరైన కార్యక్రమంలో బతుకన్న మాట్లాడుతూ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మికులందరికీ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని కార్మికుల సంక్షేమమే మా ధ్యేయమని పనిచేసే ప్రతి ఒక్కరూ కార్మికులేనని కార్మికులు లేనిదే జీవన మనుగడలేదని కార్మికుల శ్రమకు ఫలితం దక్కడం లేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల కడుపులు కొడుతున్నాయని బతకన్న ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం లీగల్ సర్వీస్ అథారిటీ జిల్లా జడ్జ్ శ్రీ లీల వెంకట శేషాద్రి మాట్లాడుతూ కార్మికులు లేనిదే వ్యవస్థ లేదని వ్యవస్థ లేనిదే జీవన మనుగడ లేదని కార్మికుల శ్రమతోనే ఈ వ్యవస్థలు నడుస్తున్నాయని మీకు ఎలాంటి సమస్యలు ఉన్నా మీ సమస్యను పూర్తిగా రాసి మా కార్యాలయంలో అందిస్తే తక్కువ సమయంలోనే ఎలాంటి డబ్బులు ఖర్చు లేకుండా సమస్య పరిష్కరింప బడుతుందని అలాగే ఈ శ్రాం కార్డులు కార్మికులందరూ తీసుకోవాలని మా కార్యాలయం జిల్లా కోర్టులో ఉంటుందని తెలియజేశారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బి క్రాంతి నాయుడు మాట్లాడుతూ జిల్లా నందలి కార్మికుల సమస్యలు పరిష్కరిస్తున్న జిల్లా ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు బి బతకన్న ని అభినందిస్తున్నామని. 1886 సంవత్సరంలో చికాగో నగరంలో కార్మికుల హక్కుల కోసం పని దినాలు తగ్గించాలని అమెరికాలో జరిగిన పోరాటంతోనే కార్మికుల ఐక్యత ఏర్పడిందని, అలాగే ఎన్నో చోట్ల కార్మికులు నష్టపోతున్నారని కష్టాన్ని నమ్ముకున్నవారు ఎన్నటికీ చెడిపోదని మనమందరం కష్టాన్ని నమ్ముకోవాలని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కార్మికుల పక్షమేనని, కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎక్కువ రోజులు మనుగడ సాధించలేవని తెలియజేశారు. అనంతరం సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష మాట్లాడుతూ చికాగో నగరంలో జరిగిన కార్మికుల సమస్యలపై ఉద్యమం జరిగితే ఆ ఉద్యమంలో బాంబు పేలి ఎంతో మంది కార్మికులు చనిపోయారని అనంతరం 1890లో ఫ్రాన్స్ దేశంలో మేడేగా ప్రకటించారని జిలాని భాష తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులను కాంగ్రెస్ నాయకులను, సీనియర్ కార్మికులను జిల్లా ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమం అనంతరం సభకు విచ్చేసిన వారికి జిల్లా ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ జిలాని భాష, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, ఎస్సీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షులు ఈ లాజరస్, ఐ ఎన్ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శులు కే ఆనందం, ఏ కిషోర్ సునీల్, ఉపాధ్యక్షులు కే మహేష్, గవర్నమెంట్ ప్రెస్ కే కన్నయ్య, కర్నూలు ఐఎన్టీయూసీ నియోజకవర్గ ఐఎన్టీయూసీ ఇంచార్జ్ ఏ రాజేంద్రప్రసాద్, సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, రాయలసీమ పేపర్ మిల్లు మద్దిలేటి, గిరి, మొదలగు జిల్లా నలుమూలల ఐఎన్టీయూసీ కార్మికులు పాల్గొన్నారు.

# పోరాటాల ద్వారానే కార్మికుల హక్కుల పరిరక్షణ





## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....**కార్మికులు అనేక పోరాటాలు చేసి ప్రాణ త్యాగాల అర్పించిన ఫలితంగానే ఎనిమిది గంటల పని విధానం వచ్చిందని , ఇప్పుడు పాలకులు పని గంటలు పెంచుతూ కార్మికుల శ్రమ దోపిడికి కుట్ర చేస్తున్నారని దీనికి వ్యతిరేకంగా కార్మికులు పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధం కావాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి జే లలితమ్మ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ మునెప్ప పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు ఇంద్రజిత్ గుప్తా భవ నందు ప్రపంచ కార్మికుల ఐక్యత దినోత్సవం 140 వ మే డే సందర్భంగా సీనియర్ నాయకులు ఎన్ మనోహర్ మాణిక్యం జండా ఆవిష్కరణ చేశారు.అనంతరం జరిగిన సభకు ఏఐటీయూసీ నగర అధ్యక్షులు జి చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి జే.లలితమ్మ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ మునెప్ప ,జిల్లా ప్రధాన కార్యదర్శి యన్.లెనిన్ బాబు, సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ 1886 మే 1 తేదీన అమెరికా దేశం చికాగో నగరంలో అధిక పని గంటలు వ్యతిరేకంగా పోరాడితే పోలీస్ కాల్పులో అనేక మంది మరణించారని ఆ రోజు నుండి ఎనిమిది గంటల పని విధానం సాధించుకుంటే, కార్మికుల రక్తంతో తడిచిన జెండానే ఎర్రజెండగా కార్మికులు భావిస్తూ పోరాటాలు చేస్తున్నారని అన్నారు.నేడు పాలకులు సంస్కరణల పేరుతో కార్మిక వ్యతిరేక విధానాలు అనుగుణంగా 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ పేరుతో కార్పొరేట్ ప్రైవేటు వ్యక్తులకు అనుగుణంగా కోడ్స్ తీసుకురావడం దారుణమని విమర్శించారు.రాజ్యాంగం ప్రకారం యూనియన్లు ఏర్పాటు జీతాలు పెంపుదల కోసం సమ్మె చేసే హక్కు సమాన పనికి సమాన వేతనాలు ఉద్యోగ భద్రత సంక్షేమ పథకాలు కార్మికులకు అందించాలని ఉన్నప్పటికీ ప్రభుత్వం ఆ విధంగా చేయడం లేదని తెలిపారు. మేడే ఉద్యమ స్ఫూర్తితో కార్మిక చట్టాల పరిరక్షణ కోసం పోరాటాలే శరణమని, ప్రైవేటీకరణ వ్యతిరేకంగా ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం నూతన పరిశ్రమ స్థాపన లక్ష్యంగా కార్మికుల పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

జిల్లావ్యాప్తంగా మేడే ఉత్సవాలు 140 మే డే సందర్భంగా కర్నూల్ నగరంలో ఉద్యోగ , ఆటో , హమాలి బిల్డింగ్, ప్రభుత్వ ఆసుపత్రి సుమారు 32 సెంటర్లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణలు జరిగాయని, కోడుమూరు దేవనకొండ ఓర్వకల్లు వెల్దుర్తి పత్తికొండ తుగ్గలి మద్దికేర ఆస్పరి ఆలూరు ఆదోని గోనెగండ్ల ఎమ్మిగనూరు నందవరం మంత్రాలయం కోసిగి వివిధ మండలాల్లో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ . లెనిన్ బాబు తెలిపారు.

కర్నూల్ నగరంలో జరిగిన కార్యక్రమం లో ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఏ ఈశ్వర్, గణేష రాము నాగరాజు, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రమజావి, హోటల్ వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి టి రామాంజనేయులు, రంగనాయకులు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు నల్లన్న రవికుమార్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు బాబు లాలు ,ఏసన్న తదితరులు పాల్గొన్నారు.

# బేతంచర్ల మండలంలోని ఎం.పెండెకల్ ఎర్ర చెరువు పునరుజ్జీవం

## జలధార - జలహారతితో చెరువులకు పునర్జన్మ
## నీటి భద్రతే లక్ష్యంగా జలధార కార్యక్రమం వేగం
## పూడికతీతతో పునరుజ్జీవం పొందుతున్న గ్రామీణ చెరువులు
## జలహారతితో భూగర్భ జలాలకు కొత్త ఊపు



**నంద్యాల ప్రతినిధి. మే 01 . (నంది పత్రిక ):**నంద్యాల జిల్లా బేతంచర్ల మండలంలోని ఎం.పెండెకల్ ఎర్ర చెరువుడ ఒకప్పుడు నీటితో నిండిపోయి చుట్టుపక్కల గ్రామాలకు జీవనాధారంగా నిలిచిన ఈ చెరువు, కాలక్రమేణా పూడికతో నిండిపడి తన మహత్తును కోల్పోయింది. నీరు నిల్వ ఉండక, భూగర్భ జలాలు తగ్గిపోవడంతో రైతుల బోర్లు ఎండిపోయి, సాగు ఆశలు మసకబారాయి. అయితే ఇప్పుడు అదే చెరువు తిరిగి జీవం పొంది, రైతుల ముఖాల్లో చిరునవ్వులు పూయిస్తోంది.సుమారు 78 ఎకరాల విస్తీర్ణంలో విరాజిల్లే ఈ ఎర్ర చెరువుకు పిక్కిలివానిపల్లి గ్రామం సమీపంలోని కొండ ప్రాంతాల నుంచి 4-5 కి.మీ పొడవైన కాలువ ద్వారా వర్షపు నీరు చేరుతుంది. ఒకప్పుడు ఈ నీటితో 300 ఎకరాలకు పైగా సాగు భూములు పచ్చగా మెరిసేవి. కానీ పూడిక పెరిగిపోవడంతో నీటి నిల్వ సామర్థ్యం తగ్గి, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఈ పరిస్థితిని గుర్తించిన జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి గణియా గారు, "గ్రామీణ ప్రాంతాల్లో చెరువులు కేవలం నీటి వనరులు మాత్రమే కాదు, రైతుల జీవనాడులు. వాటి పునరుద్ధరణ ద్వారా వ్యవసాయం, ఉపాధి, భూగర్భ జలాలన్నీ ఒకేసారి మెరుగుపడతాయి" అని పేర్కొంటూ, చెరువు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. సుమారు 4 లక్షల రూపాయల వ్యయంతో పూడికతీత పనులు ప్రారంభమయ్యాయి. గత వారం రోజులుగా జరుగుతున్న ఈ పనులు చెరువుకు మళ్లీ పాత వైభవాన్ని తీసుకురావడానికి దోహదపడుతున్నాయి.జిల్లా కలెక్టర్ కూడా "ప్రతి చుక్క నీరు రైతుకు బంగారమే. చెరువుల పునరుద్ధరణ ద్వారా నీటి సంరక్షణతో పాటు గ్రామాల ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుంది. ఈ పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలి" అని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.ఈ చెరువు నిండితే చుట్టుపక్కల 300 బోరు బావుల్లో నీటి మట్టం పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో కంది, వేరుశనగ, మినుము వంటి వాణిజ్య పంటలతో పాటు బీన్స్, చిక్కుడు, టమోటా, మిరప వంటి కూరగాయలు, చామంతి వంటి పూల సాగు మరింత విస్తరించే అవకాశముంది.పెండేకల్లు గ్రామానికి చెందిన రైతు రాజు తన అనుభవాన్ని పంచుకుంటూ, "గతంలో చెరువు పూడిపోయి, మా బోర్లు ఎండిపోయాయి. సాగు చేయడం కష్టమైపోయింది. ఇప్పుడు జలధార - జలహారతి కార్యక్రమంతో పూడికతీత జరుగుతోంది. వర్షాలు పడితే చెరువు నిండిపోతుంది. మళ్లీ మా పొలాల్లో పంటలు పండుతాయని ఆశ కలిగింది" అని ఆనందం వ్యక్తం చేశారు.ఎం.పెండెకల్, వెంకటగిరి, మద్రికుంట, రేపల్లె గ్రామాలకు జీవనాధారంగా ఉన్న ఈ ఎర్ర చెరువు పునరుద్ధరణ ఇప్పుడు ఒక విజయగాథగా మారుతోంది. ఒకప్పుడు ఎండిన నేలపై ఆశలు మిగిల్చిన ఈ చెరువు, ఇప్పుడు మళ్లీ నీటితో నిండుతూ రైతుల భవిష్యత్తుకు కొత్త వెలుగులు నింపుతోంది. ఈ చెరువు కథడ కేవలం పూడికతీత పనుల కథ కాదు. ఇది ప్రభుత్వ సంకల్పం, అధికారుల కృషి, రైతుల ఆశల కలయికగా రూపుదిద్దుకుంటున్నది.



# 'కుక్కల రక్తం' విక్రయాలపై రేణు దేశాయ్ ఆగ్రహం!

హైదరాబాద్ లో ఇటీవల వెలుగులోకి వచ్చిన కుక్కల రక్తం విక్రయాల ఉదంతం ఎంతో మంది మనసులను కలచివేసింది. మూగజీవాల పట్ల చూపుతున్న ఈ అమానుషత్వంపై నటి, సామాజిక కార్యకర్త రేణు దేశాయ్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం చర్చనీయాంశమయ్యాయి. కుక్కల రక్తం అక్రమ విక్రయాల దందాపై ఆమె తీవ్రంగా స్పందించారు. ఈ దారుణాలను చూస్తుంటే సమాజం ఎంతటి భయంకరమైన 'కలికాలం'లో ఉందో అర్థమవుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. "మనుషులనే కిడ్నాప్ చేసి కిడ్నీలు అమ్మేసే కఠిన హృదయులు ఉన్న చోట, నోరులేని కుక్కలను వదులుతారని ఎలా అనుకుంటాం?" అని ఆమె ప్రశ్నించారు. రక్తం అమ్మేవాడి కంటే కొనేవాడిదే పెద్ద తప్పని ఆమె అభిప్రాయపడ్డారు. ఆ రక్తం ఎక్కడి నుంచి వస్తోంది, ఎలా సేకరిస్తున్నారు

# రాష్ట్ర ప్రజల సంక్షేమంలో నిరంతర శ్రామికుడు బాబు శ్రమతోనే.. అభివృద్ధి.

**, తిరుపతి, బ్యూరో చీఫ్ మే 1నంది పత్రిక** రాష్ట్ర అభివృద్ధి పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించే శ్రామికుడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి అన్న అనిత యాదవ్ అన్నారు. శ్రామిక దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం నాడు అన్నా అనితా యాదవ్ కార్మిక సంఘాలు నిర్వహించి, ఆహ్వానించిన కొన్ని కార్యక్రమాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నా అనిత యాదవ్ మాట్లాడుతూ మానవ సమాజాభివృద్ధి, సంక్షేమ నిర్మాణంలో శ్రమ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ఈ క్రమంలోనే భిన్న కులవృత్తిని పాటిస్తున్న వారు ఎవరికి వారు తమ కుటుంబ సభ్యుల అభివృద్ధి కోసం ముఖ్యంగా తమ పిల్లల భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. కూలి నాలి చేసుకునే వారి నుంచి రిక్షా తోలి జీవనం సాగిస్తున్న వారు, భవన నిర్మాణ కార్మికులు,కర్షకులు, పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు ఇలా ఎన్నో రంగాలకు సంబంధించిన కార్మికులు ఎవరికి వారు తమ కుటుంబ సంక్షేమాల కోసం పిల్లల భవిష్యత్తు కోసం కృషి చేస్తున్నారన్నారు. శ్రమ జీవుల దోపిడీకి పాల్పడుతున్న పారిశ్రామికవేత్తలు దుర్మార్గాలను వ్యతిరేకంగా



నియంత్రించడానికి కార్మిక వర్గం ఏకమై తిరుగుబాటు చేసి తమ హక్కులను సాధించుకోవడమే ఈ మే డే పేరుతో ఏర్పాటైన కార్మిక దినోత్సవ ఆవిర్భావన్నారు. ఈ సందర్భంగా ప్రతి కార్మికుడికి తాను శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని అన్నారు. ప్రపంచంలోనే శ్రామిక శక్తి కి తిరుగులేదని ఇప్పటికే నిరూపితమైందన్నారు. ఒకప్పుడు శ్రామికుల్ని 18 గంటల పాటు పని చేయించుకుని వారి శక్తి దోచుకుంటున్న నేపథ్యంలో ఎనిమిది గంటలకు పరిమితం చేయడంలో ఎంతోమంది శ్రామికుల పోరాటం ఫలితం ఉందన్నది అక్షరసత్యం అన్నారు. శ్రామికులు తమ హక్కుల కోసం ఎలా అయితే పోరాటం చేస్తున్నారు అలాగే రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం వారి హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పనిచేస్తున్న శ్రామికుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నది అన్న అక్షర సత్యం అని అనిత యాదవ్ అన్నారు. ఈ సత్యాన్ని గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాల వరకు ప్రతి కుటుంబం గుర్తుంచుకోండి బాబుకు అండగా నిలబడి కూటమి ప్రభుత్వానికి ఆశీర్వాదం అందించాలని ఆమే పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని అభివృద్ధి లో దేశంలోనే ప్రథమ స్థాయికి తీసుకెళ్లాలి అన్న దృఢ సంకల్పం కలిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తొలి ఉత్తమ శ్రామికులు అని ఆమె అన్నారు. సమసమాజ నిర్మాణంలో శ్రీ శక్తి ఎంత అవసరమో శ్రామికశక్తి కూడా అంత అవసరమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి అన్న అనిత అన్నారు. ఇదిలా ఉండగా జీవకోనలో గతంలో తాను ప్రాతినిధ్యం వహించిన 48వ మున్సిపల్ కార్పొరేషన్ వార్డులో వృద్ధులకు పింఛన్ల పంపిణీ కార్యక్రమం కూడా ఆమె చేపట్టారు. కాగా ఈ పింఛన్ల కార్యక్రమానికి ప్రభుత్వం నియమించిన కోక్లెస్టర్ కావడంతో ఆమె ఈ కార్యక్రమంలో పాల్గొని పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పేదలకు ఒక వరం

### నెరవాడ టిడిపి లీడర్ జాఫర్



**కల్లూరు నంది పత్రిక బ్యూరో...** ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదలకు ఒక వరమని నెరవాడ టిడిపి లీడర్ జాఫర్ అన్నారు. అనంతరం పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలం నెరవాడ గ్రామంలో ఆంధ్ర ప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, మరియు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఆదేశాల మేరకు (ఎన్టీఆర్ భరోసా పింఛన్) పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ వరలక్ష్మి , వెల్ఫేర్ లాల్ , టిడిపి ఇన్చార్జి జాఫర్,టిడిపి నాయకులు, తిరుమలేష్,సత్తార్,శివ రాముడు, పి కృష్ణయ్య,చిన్న ఎంకమ్మ,కార్యకర్తలు, పెన్షన్ దార్లు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా 37వ వార్డు బీడీ వర్కర్స్ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం



**కర్నూలు నంది పత్రిక బ్యూరో...** ఘనంగా కల్లూరు మండలం 37 వ వార్డు బీడీ కార్మికుల కాలనీలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ పాల్గొని లబ్దిదారులకు ఇంటింటికీ తిరిగి సామాజిక పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది .కూటమి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను గురించి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో 37 వ వార్డు ఇన్చార్జి సుతారు రాఘవేంద్ర , మరియు 41వ వార్డు ఇన్చార్జి నాగేశ్వరరావు , టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొనడం జరిగింది...

## మహిళల అభివృద్ధికి ప్రత్యేక కృషి

### - డిఆర్డీఏ వెలుగు ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి



**కొత్తపల్లి – నంది పత్రిక:** మహిళల అభివృద్ధికోసం డి ఆర్ డిఏ సంస్థ స్వయం సహాయ సంఘాల ద్వారా ప్రత్యేక కృషి చేస్తుందని డిఆర్డీఏ వెలుగు ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని దుద్యాల గ్రామంలో ఫ్లోర్ మిల్, మండల కేంద్రంలో పిండిమీషన్, కారంపొడి జిన్నులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఆర్ ఏ సంస్థ ద్వారా దుద్యాల గ్రామంలో కొండేపోగు సుబ్బమ్మ జిన్నుకొరకు ఏపీజీవ్ బ్యాంకు నుంచి రూ.2,12,000 మంజూరు అయిందని చెప్పారు. అదేవిధంగా కొత్తపల్లి గ్రామంలో రమాదేవికి జిన్నుకొరకు ఎసీఐ బ్యాంకు ద్వారా రూ.3,80,000లు రుణం మంజూరు అయిందన్నారు. పిండి మిషన్, కారంపొడి మిషన్, అల్లం పెస్ట్ మిషన్, నువ్వుల ముద్దలు దంచే మిషన్, బుద్దల అయిల్ మిషన్ ను ఏర్పాటు చేశామన్నారు. ఈ మిషన్లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించామన్నారు. వీటి ద్వారా మహిళలు స్వయంగా ఆర్థికంగా, సామాజికంగ అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు నిస్తుందన్నారు. ఇలాంటి అవకాశాలను మహిళలు అందిపుచ్చుకొని అభివృద్ధి పదంలో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమం లో సహకార సంఘం సొసైటీ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, వెలుగు డీపీఎం పుల్లయ్య, ఏపీఎం వెంకటరమణ, సీపీలు రామకృష్ణుడు. శివుడు, నరసింహుడు, చెన్నమ్మ, ఓబి ప్రేమమ్మ.. తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న 38వ వార్డు టీడీపీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు



**నంద్యాల సిటీ బ్యూరో ( నంది పత్రిక )** నంద్యాల టౌన్ 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్,బుడగజంగం కాలనీ,ఎస్ రెడ్డి స్మార్ట్ సిటీ కాలనీ నందు రాష్ట్ర న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి వర్యులు చీ.వీ.ఎస్.ఫరూక్, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి చీ.వీ.ఎస్.ఫిరోజ్, రాష్ట్ర యువ నాయకుడు చీ.వీ.ఎస్.ఫయాజ్ గారి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా సామజిక భద్రతా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితో కలిసి పాల్గొన్న వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు గారు.ఈ కార్యక్రమంలో బుగ్గరాముడు మాట్లాడుతు రాష్ట్రం అంత కూడా గర్వించే విధంగా ప్రతినెల 1వ తేదిన పెన్షన్ పంపిణీ చేయడం ఎంతో గర్వించే విధంగా ఉంది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు వడ్డే నాగేంద్ర మరియు సచివాలయ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌ల రద్దు పెంచిన పనిగంటల తగ్గింపుకై పోరాడాలి:సీఐటీయూ



**వెలుగోడు, మే 1 (నంది పత్రిక):**లేబర్ కోడ్‌ల రద్దు చేసి, పెంచిన పనిగంటలను తగ్గించాలని కార్మికులు ఐక్యంగా పోరాడాలని సీఐటీయూ నాయకులు. వెలుగోడు మే పట్టణంలో సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో 140వ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆరు కేంద్రాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు జరిగాయి.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వి. యేసురత్నం, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, సీఐటీయూ మండల కార్యదర్శి నాగమోహన్, ఆవాస్ జిల్లా నాయకుడు మహమ్మద్ రఫీ పాల్గొని జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు అన్యాయం చేస్తూ పలు కార్మిక చట్టాలను రద్దు చేసిందన్నారు. దీనితో కార్మికుల హక్కులు తగ్గిపోవడంతో పాటు, పని గంటలు పెరగడం, ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు వంటి అంశాలు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను నిర్వీర్యం ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వ రంగాన్ని బలహీనపరిచి ప్రైవేటీకరణకు ప్రాధాన్యత ఇస్తోందని, నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరుగుతోందని అన్నారు. కుల, మత, ప్రాంతాల పేరుతో ప్రజలను విభజిస్తూ అధికారాన్ని నిలుపుకోవాలని చూస్తున్నారని.మేడే స్ఫూర్తితో కార్మికులు ఐక్యంగా పోరాడి లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, మెరుగైన వేతనాలు, సౌకర్యాలు కల్పించాలని, కాంట్రాక్ట్‌ను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగాన్ని కాపాడాలని వారు డిమాండ్ చేశారు. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కొత్త పరిశ్రమలు స్థాపించాలని.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వెంకటయ్య, ఎర్రబాష, కిషోర్, ఇస్మాయిల్, ఆటో వర్కర్స్ నాయకులు నాగన్న, రాజు, చెన్నయ్య, గ్రామపంచాయతీ వర్కర్స్ నాయకులు జయరాజు, శేఖర్, అంజయ్య, రైస్ మిల్ వర్కర్స్ నాయకులు విజయుడు, భాషా, అలాగే ఆటో వర్కర్స్, ఆమాలీ వర్కర్స్, రైస్ మిల్ కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు

## అన్న క్యాంటీన్ల వద్ద శీతలీకరణ చర్యలు

### నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు



**కర్నూలు నంది పత్రిక బ్యూరో.....** నగరంలోని 6 అన్న క్యాంటీన్ల వద్ద వేసవి తీవ్రత దృష్ట్యా శీతలీకరణ చర్యలు చేపడుతున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. శుక్రవారం ఆయన చెక్‌పోస్ట్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజలు ఎండ తీవ్రతకు ఇబ్బంది పడకుండా అన్న క్యాంటీన్ల ముందు గ్రీన్ షెడ్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అలాగే క్యాంటీన్ భవనాలపై థర్మల్ కూల్ పెయింటింగ్ వేయిస్తున్నట్లు పేర్కొన్నారు.ఇప్పటికే స్వచ్ఛత పనులు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని, ప్రతిరోజూ నోడల్ అధికారులు తనిఖీలు చేపడుతున్నారని తెలిపారు. ప్రజలకు మెరుగైన వసతులు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కమిషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ హుస్సేన్ పాల్గొన్నారు.

## ఈ దేశపు అస్థిత్వం హిందుత్వంతోనే ముడిపడి ఉన్నది.

### - శ్రీనివాస రామానుజదాసు

### ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు



**ఎమ్మిగనూరు. మే 01 . (నంది పత్రిక ):**ఈ దేశపు అస్థిత్వం హిందుత్వంతోనే ఉన్నదని, హిందుత్వానికి దూరం కావడమంటే తల్లినుండి బిడ్డను వేరుచేయడమేనని ప్రముఖ ధార్మిక ప్రబోధకులు, మధుర వాచస్పతి శ్రీనివాస రామానుజ దాసు అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలోని శ్రీ గీతామందిరం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మూడు రోజులు వారు శ్రీమద్రామాయణం, మహాభారతం, భాగవతాలపై ప్రవచించారు. ముగింపు సందర్భంగా సామూహిక గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. గీతామందిరం నిర్వాహకులు భక్తాదులందరికీ షడ్రుచోపేతమైన విందు భోజనాలు అందించారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, గీతామందిరం అధ్యక్షులు యం. లక్ష్మణ్ణ, కార్యదర్శి యం. ఊరుకుందప్ప, విశ్రాంత ఎ.ఎస్.పి బి.పెద్దయ్య, శ్రీ వేంకటసాయి మందిరం అద్యక్షులు, ప్రధానోపాధ్యాయులు యు. శ్రీనివాసులు, బి.రఘురాం, కె నాగేశప్ప, బి. శ్రీనివాసులు, బసన్న, చెన్నారెడ్డి, ఈరన్న, గీతా మందిర్ స్థలదాత కె.అంపయ్య, వాసవి భజన మండలి అధ్యక్షులు జి.రాజేశ్వరితోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నవ్వే పువ్వు కావాలి

**నంది పత్రిక:**నవ్వితే వచ్చేది అందం నవ్విస్తే కనపడేది ఆనందంనవ్వె పువ్వు నీవైతే అదేభందం నవ్వుతూ నవ్విస్తేఅదే అనుభంథం నవ్వులు పూయిస్తే పరమానందం నవ్వుల నజరానే ప్రేమానుబంధం నవ్వుల చూపులే ఆభిమానాల అనురాగాలకు నెలవునవ్వు నవ జీవనబృందావనంనవ్వుతోసంతోష సంబరాల విందు ఉరుకుల పరుగుల జీవితంలో హాయి నిచ్చేది నవ్వు నవ్వుతో ఉత్సాహంఉల్లాసాలకుమేలుకొలుపునవ్వుతోసహజీవనంసహనానికి ఉద్దీపనంనవ్వుతో నడక సౌభ్రాతృత్వసౌభాగ్య సౌందర్య సంపదలకు తరగని నిధి నవ్వు మమత మానవీయతకు పెన్నిధినవ్వు సామాజిక సమరసతకు సన్నిధిమనసారనవ్వుమనోశాంతికి చోటివ్వు ఐదు నిమిషాల నవ్వు ఆయురారో గ్యాలకు నెలవు – నవ్వక పోతే బిపి నవ్వితే హ్యాపీ – నవ్వితే రాలు నవ రతనాలు – నవ్విస్తే రావు ఏ కలహాలు – నవ్వితే దొరికేది ప్రశాంతత నవ్వకపోతేఅశాంతిఆందోళన నవ్విస్తే దొరికేది స్నేహం.నవ్వుల్లో బ్రతకాలి నిండుగ నవ్విస్తూ ఎదగాలి మెండుగనవ్వుతూ నడవాలిముందుకు నవ్వుకుంటూనీలో నీవే మెల్లగా నవ్వించు నలుగురు నిను మెచ్చగనవ్వించు నలుగురిఆరోగ్యాన్ని పెంచగనవ్వుల పండుగ అందరి ఎదల నిండగా నవ్వు ఆత్మస్థైర్యానికిఆలంభనైతె ఆందోళన ఆత్మన్యూనతఅంతమై అభివృధి పురోభివృద్ధివికసిస్తది నవ్వు వేదికగ నవలోకాన్ని నిర్మించు నవ్వు జీవన శైలిలో అంతర్భాగమైతె ఆత్మీయత అనురాగం అభిమానాలకు నీవు చిరునామ కావాలిప్రేమతో నవ్వునలుగురిలో నువ్వు నవ్వుల పూతోటలోనడయాడేనవయవ్వన సుమధుర పరిమళాలపంట కావాలి నీవునవ్వక పోవడం రోగం.నవ్వితేయోగంనవ్వుదాంనవ్విద్దాంఖర్చులేని నవ్వుతో కల్మశాలను కడిగెద్దాంకలహాలు లేని లోకాన్ని నిర్మిద్దాం.నేదునూరి కనకయ్య,అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక హైదరాబాద్



## పారిశుద్ధ్య మెరుగునకు పటిష్ట చర్యలు

### నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు

### త్వరలో 4 వేల డస్ట్‌బిన్‌లు కొనుగోలు



**కర్నూలు నంది పత్రిక బ్యూరో.....** నగరంలో పారిశుద్ధ్యం మెరుగునకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అన్నారు. శుక్రవారం ఆయన 10వ శానిటేషన్ డివిజన్‌లో మస్టర్ తనిఖీ నిర్వహించారు. బంగారుపేట, రివర్ వ్యూ కాలనీ, కొండారెడ్డి బురుజు వద్ద పూల బజార్ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరపాలక సంస్థ తొలి ప్రాధాన్యత పారిశుద్ధ్యానికేనని, కార్మికులకు రక్షణ కిట్లు, పనిముట్ల విషయంలో ఎలాంటి రాజీ పడబోమన్నారు. త్వరలో 4,000 డస్ట్‌బిన్‌లు, వాహనాలకు చక్రాలు వంటి పారిశుద్ధ్యానికి అవసరమైన అన్ని సామగ్రిని అందుబాటులోకి తెస్తున్నామన్నారు. అంతేకాకుండా ప్రతి చెత్త సేకరణ వాహనానికి హానికర వ్యర్థాలు, ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ కోసం ప్రత్యేక బాక్సులు అమర్చుతున్నట్లు పేర్కొన్నారు.అలాగే కార్మికులకు ఆయిల్, సబ్బులు, చెప్పులు వంటి హెల్త్ కిట్లు త్వరలో అందజేస్తామని తెలిపారు. పారిశుద్ధ్య సిబ్బంది సమిష్టి కృషితో నగర పారిశుద్ధ్యాన్ని మరింత మెరుగుపరచాలని కమిషనర్ కోరారు.అదేవిధంగా కలెక్టరేట్, ప్రభుత్వాసుపత్రి, సి.క్యాంపు ప్రాంతాల బస్‌స్టాప్‌లను కూడా పరిశీలించారు. ట్రాఫిక్ నియంత్రణకు అనుగుణంగా బస్‌స్టాప్‌ల అభివృద్ధిపై చర్యలకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కమిషనర్ ఆదేశించారు.కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, ఎస్ఈ రమణమూర్తి, డీసీపీ వెంకటరమణ, ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్, డీఈఈలు కృష్ణలత, శ్రీనివాసన్, ఏఈ జనార్ధన్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు హుస్సేన్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.టి.ఆర్. భరోసా పింఛన్లు పంపిణీ.

**తిరుపతి బ్యూరో చీఫ్ మే 1నంది పత్రిక** నగరపాలక సంస్థ పరిధిలోని ఇందిరా నగర్ లో శుక్రవారం ఉదయం ఎన్.టి.ఆర్. భరోసా పింఛన్లను టిటిడి బోర్డు మెంబర్ పనబాక లక్ష్మి, గ్రీనరి అండ్ బ్యూటిఫికేషన్ ఛైర్పర్సన్ సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, రజక కార్పొరేషన్ డైరెక్టర్ కరాటే చంద్ర, రెవిన్యూ అధికారి సేతుమాదవ్, ప్రజా ప్రతినిధులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరస్తున్నదని తెలిపారు. అందులో భాగంగానే ఎన్.టి.ఆర్. భరోసా పింఛన్లను ఉదయాన్నే టంచన్ గా అందిస్తున్నామని తెలిపారు. పేదలను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం ముందుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు రాష్ట్రంలో సంక్షేమనికి పెద్దపీట వేసి అమలు చేస్తున్నారని తెలిపారు. సుమారు 20లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తెచ్చారని తెలిపారు. యువతను ప్రోత్సహిస్తూ జాబ్ క్యాలెండర్ రూపొందించారని తెలిపారు. ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, స్వర్ణ వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.



# పోలీసులను అడ్డుపెట్టుకొని అక్రమ కేసులు

## మాజీ మంత్రి అంబటి రాంబాబు ధ్వజం...

**నంద్యాల సిటీ బ్యూరో మే 1 ( నంది పత్రిక )** ఏపీలో కూటమి ప్రభుత్వం ప్రతిపక్ష వైఎస్ఆర్సిపి నాయకులను, సోషల్ మీడియా కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని అక్రమ కేసులతో వేధిస్తోందని మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్రస్థాయిలో విమర్శించారు. పోలీసు యంత్రాంగాన్ని ప్రభుత్వం తన రాజకీయ అవసరాలకు వాడుకుంటోందని ఆయన మండిపడ్డారు. శుక్రవారం నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రస్తుత పరిస్థితులు, ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన విమర్శలు సంచలనంగా మారాయి. మాజీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ...జనవరి 31న జరిగిన ఒక ఘటనపై తనపై ఏకంగా 32 కేసులు నమోదు చేశారని, తాజాగా పులివెందుల, వేంపల్లిలో మరిన్ని కేసులు పెట్టారని అంబటి తెలిపారు. వైసిపి మీడియా ఇన్చార్జి పూడి శ్రీహరి విషయంలో కోర్టు బెయిల్ ఇచ్చినా, మళ్లీ ఇతర ప్రాంతాల్లో అరెస్టులు చూపిస్తూ మానసిక హింసకు గురిచేస్తున్నారని ఆరోపించారు. “ప్రభుత్వాలు శాశ్వతం కాదు.. పోలీసు అధికారులు కొందరు రాజకీయ నాయకులకు అనుకూలంగా వ్యవహరించడం మానుకోవాలి. చట్టవ్యతిరేక పనులకు పోలీసులను ఉపయోగించడం సరికాదు,“ అని ఆయన పోలీసులను హెచ్చరించారు. భవిష్యత్తులో వైఎస్ఆర్సిపి అధికారంలోకి వస్తుందని, అప్పుడు చట్టపరమైన పరిణామాలు ఉంటాయని సూచించారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా దెబ్బతిన్నదని, జర్నలిస్టులపై దాడులు, హత్యలు జరుగుతున్నా పట్టించుకోని ప్రభుత్వం, ప్రతిపక్షాలపై కక్ష సాధింపునకే ప్రాధాన్యత ఇస్తోందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో శాంతిభద్రతల వైఫల్యం చెందిందన్నారు. రాష్ట్రంలో నెలకొన్న ఇంధన కొరతకు చంద్రబాబు, లోకేష్ తీసుకున్న నిర్ణయాలే కారణమని అంబటి రాంబాబు విమర్శించారు. హోల్‌సేల్ వ్యాపారులకు, కాంట్రాక్టర్లకు రిటైల్ బంకుల్లో ఇంధనం ఇవ్వాలని ప్రభుత్వం జీవో ఇవ్వడం వల్లే సాధారణ ప్రజలకు కొరత ఏర్పడిందని అన్నారు. ఈ జీవోను కేంద్ర ప్రభుత్వం కూడా తప్పుబట్టిందని, కేవలం కాంట్రాక్టర్లకు మేలు చేసేందుకే ప్రభుత్వం ఇలాంటి నిర్ణయాలు తీసుకుందని ఆరోపించారు. “చంద్రబాబు నాయుడు లేదా నారా లోకేష్ జన్మలో అమరావతి పూర్తి కాదు. ఎన్ని జన్మలెత్తినా అది సాధ్యం కాని పని. అమరావతి పేరుతో జరుగుతున్న దోపిడీని ప్రజలు గమనిస్తున్నారని అమరావతి రాజధాని నిర్మాణంపై అంబటి సంచలన వ్యాఖ్యలు చేశారు. “ ఎన్నికల సమయంలో ప్రజలను దేవుళ్లుగా కొలిచే వారు, గెలిచిన తర్వాత కాంట్రాక్టర్ల ప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా కక్ష సాధింపు చర్యలు మానుకొని రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి సారించాలని ఆయన హితవు పలికారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ.... కూటమి ప్రభుత్వం క్రెడిట్ చోరికి పాల్పడుతున్నదని ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో రాష్ట్రంలో చేసిన అభివృద్ధి పనులు మరియు సంక్షేమ పథకాలు తామే చేశామని చెబుతూ ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. అదానీ డేటా సెంటర్ యొక్క పేరు మార్చి గూగుల్ సెంటర్ ప్రారంభిస్తున్నామని చెప్పడం గమనించాలన్నారు. అంతర్జాతీయ కంపెనీలు రాష్ట్రానికి వచ్చి పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తే, ఆ కంపెనీ సంబంధిత మాటలు మాట్లాడాలని, ఐతే ఈ కూటమి నేతలు నారా లోకేష్ అసందర్భ వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 2



సంవత్సరాలు పూర్తి ఐనా ప్రజలకు చేసిన మంచి ఏమీలేదని, కేవలం వైసిపి నేతలపై అక్రమ కేసులు పెడుతున్నారని పేర్కొన్నారు. ఒకటవ తేదీ వస్తే అంతా హడావుడి చేస్తూ కెమెరాల మధ్య డ్రామాలు చేస్తున్నారని విమర్శించారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు తను హైదరాబాద్ నిర్మించానని చెబుతుంటే ఆయన తనయుడు లోకేష్ అమ్మఒడి పథకం తన మదిలో మెదిలిన పథకం అని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వీరు ప్రజలకు చెప్పినవి అనేకం, చేసేవి శూన్యం అని ఎద్దేవ చేశారు. ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రజలు ప్రశ్నించే సరికి రాష్ట్రంలో ఎదో ఒక చోట వైసిపి నేతలపై దాడులు కేసులు నమోదు చేసి డైవర్ట్ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఎల్లప్పుడూ కాలం మీవైపు ఉండదు, మళ్లీ గాలి మారుతుందని నూటికి నూరు శాతం మావైపు ఉంటుంది, మూడు సంవత్సరాల తర్వాత వైసీపీ అధికారంలోకి వస్తుంది అపుడు టీడీపీ నేతల పరిస్థితి ఎలావుంటుందో ఒక్కసారి గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. గ్రామాల్లో ఒకరిపై ఒకరికి చిచ్చులు పెడుతున్నారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు.

# మే 3న ఉచిత మెగా వైద్య శిబిరం

**వెలుగోడు, మే 1 నంది పత్రిక:** వెలుగోడు పట్టణ ప్రజల పరిరక్షణ దృష్ట్యా ఉచిత మెగా వైద్య శిబిరాన్ని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సంస్థ భాగంగా వెలుగోడు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మే 3న (ఆదివారం) ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు స్థానిక లిటిల్ ఏంజిల్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో ఈ శిబిరం నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా వాసవి క్లబ్ ప్రెసిడెంట్ బలుసా రాము, సెక్రటరీ నాగరాజు, ట్రెజరర్ నాగేళ చంద్రశేఖర్, జోన్ చైర్మన్ సంజీవ రాయ ప్రసాద్ మాట్లాడుతూ ఈ శిబిరంలో డాక్టర్ ఎన్. వినోద్ కుమార్ చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణుడు, డాక్టర్ ఎన్. అరుణ కుమారి సంతానోత్పత్తి, ప్రసూతి మరియు స్త్రీ వైద్య నిపుణురాలు, డాక్టర్ ఎన్. సీ లక్ష్మయ్య నేత్ర వైద్య నిపుణుడు, డాక్టర్ ఎన్. సుసుమ చర్మ వ్యాధుల నిపుణురాలు, డాక్టర్ కె.వి. సుధాకర్ చిన్నపిల్లల వైద్య నిపుణుడు, డాక్టర్ అర్చన కొప్పుల దంత వైద్య నిపుణురాలు పాల్గొని సేవలు అందిస్తారు.ప్రముఖ అతిథులుగా వాసవి ఇంటర్నేషనల్ క్లబ్ జిల్లా గవర్నర్ లింగం నాగ శైలజ, ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ బాదం నాగేంద్ర జిల్లా (అడ్మిన్) గుండ సునీత, క్యాబినెట్ సర్వీస్ సెక్రటరీ బళ్లాని సాయి సూర్య, వెలుగోడు వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ప్రెసిడెంట్ లాలం సుధాకర్ పాల్గొననున్నారు.కావున వెలుగోడు పట్టణ ప్రజలు ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు

# చట్టాలపై మహిళలు అవగాహన కలిగి ఉండాలి..

## ఎస్ఐ.కే మల్లికార్జున



**జూపాడుబంగ్లా :మే :1: (నంది పత్రిక)** ఉన్నత అధికారుల సూచనల మేరకు జూపాడుబంగ్లా మండల కేంద్రంలో ఎస్ ఐ. కే. మల్లికార్జున శుక్రవారం మహిళలకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మల్లికార్జున మాట్లాడుతూ గ్రామీణ మహిళలు చట్టాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని మహిళలపై ఎవరైనా అఘాయిత్యాలకు పాల్పడిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని లేదా టోల్ ఫ్రీ నెంబర్స్ 100, 112, 1930, ఫోన్ చేసి సమాచారం అందించాలని బాల్యవివాహాలను నియంత్రించడంలో కృషి చేయాలని చిన్న పిల్లలపై నేరాలు సైబర్ క్రైమ్ మరియు మహిళల పట్ల జరుగుతున్న మోసాల గురించి అవగాహన కల్పించారు మహిళలు పోలీసులు ఆశ్రయించడానికి ఏమాత్రం భయపడవలసిన అవసరం లేదని తమ సమస్యను పోలీస్ స్టేషన్ తీసుకుని వస్తే తక్షణమే విచారించి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. మహిళల పట్ల గాని చిన్నారుల పట్ల గాని అసభ్యంగా ప్రవర్తించిన సంఘ విద్రోహ చర్యలకు పాల్పడిన చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వివిధ కాలనీలకు చెందిన మహిళలు, పోలీస్ సిబ్బంది పోలీస్ పాల్గొన్నారు.

# డిజిటల్ డోర్ నెంబర్లతో ప్రజల ముంగిటికే అన్ని సౌకర్యాలు.

## ఇన్చార్జి కమిషనర్ శారదా దేవి.



**తిరుపతి బ్యూరో చీఫ్ మే 1నంది పత్రిక** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రూపొందిస్తున్న డిజిటల్ డోర్ నెంబర్లతో ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలను వారి ముంగిటికే అందిస్తున్నట్లు నగరపాలక సంస్థ ఇన్చార్జి కమిషనర్ శారదా దేవి తెలిపారు. క్యూఆర్కోడ్ తో అనుసంధానమైన డిజిటల్ డోర్ నంబర్ల ఏర్పాటు పై కచ్చాపి ఆడిటోరియం లో నోడల్ ఆఫీసర్స్, మాస్టర్ ట్రైనర్లకు శుక్రవారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమం లో ఇంచార్జి కమిషనర్ మాట్లాడుతూ అనంతపురం రీజియన్ పరిధిలోని 36 మున్సిపాలిటీ లకు సంబంధించిన ప్రతినిధులకు శిక్షణ ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేయనున్న క్యూఆర్ కోడ్ డోర్ నెంబర్ల వలన ప్రజలందరికీ ఎంత మేలు జరుగుతుంది అన్నారు. దీని వలన ప్రజలకు సంబంధించిన అన్ని సేవలు వారి ముంగిటికే అందే అవకాశం ఉందన్నారు. నోడల్ ఆఫీసర్లు, మాస్టర్ ట్రైనర్లు ప్రతి యు ఎల్ బి లో చక్కగా పనిచేసి మంచి ఫలితాలు వచ్చేలా రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమం లో సిడిఎంఏ కార్యాలయం అధికారులు చంద్రమౌళి రెడ్డి, ప్రవీణ్, మేఘన, డిసిపీ ఖాన్, ఏసీపీ పార్వతిప్రియ, వివిధ మున్సిపాలిటీ లకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# డ్యూటీలో ఉన్న వైద్యులు నిర్ణీత సమయానికి పాటించండి

## కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సూపరింటెండెంట్ ఆకస్మిక తనిఖీ...

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు శుక్రవారం ఆసుపత్రిలోని పలు విభాగాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. డ్యూటీలో ఉన్న వైద్యులు నిర్ణీత సమయానికి వస్తున్నారా లేదా, మరియు షిఫ్ట్ సమయం ముగిసే వరకు అందుబాటులో ఉంటున్నారా అనే అంశాన్ని సూపరింటెండెంట్ స్వయంగా పరిశీలించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని ఆదేశించారు.ఆసుపత్రి సేవలను డిజిటలైజ్ చేసే క్రమంలో, 'నెక్స్ట్ జనరేషన్ ఈ-హాస్పిటల్' వెబ్‌సైట్‌లో రోగులకు సంబంధించిన చికిత్స వివరాలు, రిపోర్టులు మరియు ఇతర సమాచారాన్ని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని స్పష్టం చేశారు. దీనివల్ల రోగి ఆరోగ్య సమాచారం పారదర్శకంగా ఉంటుందని పేర్కొన్నారు.చికిత్స అనంతరం డిశ్చార్జ్ అయిన రోగులకు ప్రభుత్వం నుండి ఫీడ్‌బ్యాక్ కాల్ వస్తుందని, ఆ కాల్‌కు ఖచ్చితంగా స్పందించి ఆసుపత్రి సేవలపై తమ అభిప్రాయాన్ని తెలియజేయాలని రోగులకు, వారి సహాయకులకు వివరించాలని నర్సింగ్ సిబ్బందిని ఆదేశించారు.రోగులకు సంబంధించిన అన్ని రకాల మందులు ఆసుపత్రిలోనే అందుబాటులో ఉన్నాయని, బయటకు రాస్తే చర్యలు తప్పవని గుర్తుచేశారు.రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ తో పాటు ఆర్ ఎం ఓ లు, అడ్మినిస్ట్రేషన్ అధికారులు మరియు ఇతర ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# మే డే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, బహిరంగ సభ కార్మిక హక్కుల పరిరక్షణకు పోరుబాటకు పిలుపు.




**బేతంచెర్ల మే 01 ( నంది పత్రిక ).** ప్రపంచ కార్మికుల ఐక్యతకు ప్రతీక అయిన మే డే సందర్భంగా బేతంచర్ల పట్టణంలో పలుచోట్ల సిఐటియు జెండాలను ఆవిష్కరణ చేశారు. అలాగే ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో రెండు చోట్ల జెండా ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది.పట్టణంలో సిఐటియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ బేతంచెర్ల లారీ వర్కర్స్ యూనియన్ కార్యాలయం దగ్గర నుండి భారత్ బేకరీ సెంటర్, నగర పంచాయితీ కార్యాలయం, సత్రం ఏరియా, బైటిపేట మీదుగా పాత ఎంఆర్ఓ ఆఫీస్, అమ్మ వారి శాల,మసీదు అంగల్ల బజార్ మసీదు సెంటర్ మీద మెయిన్ రోడ్ చేరుకొని, డప్పు కళాకారుల డప్పుల మధ్య, కార్మికులు సంతోష ఉత్సాహములతో,కేరింతలతో డ్యాన్సులు,స్టెప్పులు వేస్తూ, మేడే వర్ధిల్లాలి, కార్మిక సంఘాల ఐక్యత వర్ధిల్లాలి, ప్రపంచ కార్మికులారా ఐక్యం కండి, కార్మిక కర్షక ఐక్యత వర్ధిల్లాలి,సిఐటియు జిందాబాద్ అంటూ ఉత్సాహ భరితంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది.అనంతరం బేతంచెర్ల మండల సీఐటీయూ కార్యాలయం ముందు బహిరంగ సభ నిర్వహించారు.వివిధ రంగాలకుచెందిన కార్మికులు, మోటర్వర్కర్స్,భవననిర్మాణ కార్మికులు, అంగన్వాడి వర్కర్లు, ఆయాలు, రైతులు,వ్యవసాయ కార్మికులు ,పారిశుధ్య కార్మికులు, చిన్న పరిశ్రమల కార్మికులు, పాల్గొని ఐక్యతను ప్రదర్శించారు. ర్యాలీ అనంతరం పాత బస్టాండ్ వద్ద బహిరంగ సభ నిర్వహించారు. సిఐటియు కార్యాలయం దగ్గర డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి రామన్న తో జెండా ఆవిష్కరణ నిర్వహించారు . ఈ సభకు లారి వర్కర్స్ యూనియన్ కార్యదర్శి బి.రామాంజనేయులు అధ్యక్షత వహించారు. డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న ముఖ్య అతిథిగా పాల్గొని కార్మికుల హక్కులు, సామాజిక న్యాయం, ఉద్యోగ భద్రత అంశాలపై ప్రసంగించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లయ్య,ఎపి.రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి. సుబ్బరాయుడు, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు షేభా రాణి, జి. వేణు గోపాల్ సిఐటియు పట్టణ అధ్యక్షులు ఖాజా బాష,సిఐటియు మండలకార్యదర్శి రహమతుల్లా,రైతు సంఘం మండల కార్యదర్శి రామ మోహన్ తదితరులు పాల్గొని మాట్లాడుతూ,మేడే పుట్టుకకు కారణమైన 1886లో అమెరికాలోని చికాగోలో కార్మికులు 8 గంటల పని విధానం కోసం చేసిన చారిత్రక పోరాటాన్ని గుర్తుచేశారు. రోజుకు 8 గంటల పని, 8 గంటల విశ్రాంతి, 8 గంటల వ్యక్తిగత జీవితం అనే హక్కుల కోసం కార్మికులు ప్రాణత్యాగాలు చేశారని తెలిపారు. ప్రస్తుతం పని గంటలను పెంచే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు కార్మికుల హక్కులను హరించే చర్యలని విమర్శించారు. 8 గంటల పని విధానాన్ని దెబ్బతీసే ప్రయత్నాలను తీవ్రంగా ఖండించారు.అదేవిధంగా అన్ని రంగాల కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అంగన్వాడి, ఆశా వర్కర్లు, కాంట్రాక్ట్ కార్మికులు,

గిగ్ & ప్లాట్‌ఫామ్ వర్కర్లు, వ్యవసాయ కార్మికులు తక్కువ వేతనాలు, ఉద్యోగ భద్రత లేకపోవడం,పనికి తగిన వేతనం,నెలకు కనీస వేతనంగా 26 వేల రూపాయలు వేతనం అమలు చేయాలని, ట్రాన్స్ పోర్ట్ & లారీ డ్రైవర్లకు ఉరితారు లాంటి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన చట్టాలను రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, హైవేలపై రెస్టు రూములు,ఆస్పత్రులు ఏర్పాటు చేయాలనికేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.సామాజిక భద్రతా లోపం వంటి అనేక సమస్యలతో కార్మికులు బాధపడుతున్నారని తెలిపారు.కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ (వేతన కోడ్, ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోడ్, సోషల్ సెక్యూరిటీ కోడ్, ఆక్యుపేషనల్ సేఫ్టీ కోడ్) కార్మిక హక్కులను బలహీన పరుస్తున్నాయని విమర్శించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా కార్మిక సమస్యల పరిష్కారంలో విఫలమవుతోందని తెలిపారు.శుక్రవారం నిర్వహించిన ఈకార్యక్రమంలో కార్మికులు, స్కీమ్ వర్కర్లు, ఇతర రంగాలలో పని చేసే శ్రామిక మహిళలు పాల్గొని విజయవంతం చేశారు.

# అల్వార్ ఖాన్ ఈద్గా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల సిటీ బ్యూరో మే 01( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలోని భీమవరం రోడ్డులో గల అల్వార్ ఖాన్ ఈద్గా మరియు ముస్లిం స్మశాన వాటిక (ఖబరస్థాన్) సమగ్ర అభివృద్ధి పనులకు ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా విచ్చేసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మనియార్ ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో మైనార్టీల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని, అందులో భాగంగానే మంత్రి ఫరూక్ గారి చొరవతో ఈద్గాలో మౌలిక వసతుల కల్పన మరియు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల సంక్షేమం మరియు వారి అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు మైనార్టీల సంక్షేమం పట్ల ఎంతో చిత్తశుద్ధితో ఉన్నారని, వారి సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన కొనియాడారు. ఈద్గాలో మౌలిక వసతుల కల్పన మరియు సమగ్ర అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి ముస్లిం సోదరులకు అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి ఫరూక్ హామీ ఇచ్చారు. మైనార్టీల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.. అనంతరం అల్వార్ ఖాన్ ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో



ప్రముఖులను , కమిటీ సభ్యులను ఘనంగా శాలువా, మెమొంటో లతో సన్మానించారు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి. ఫయాజ్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాజ్ , పఠాన్ మున్నాఖాన్, అంజద్ భాషా సిద్ధికి, హాఫిజ్ అబ్దుల్ హది, అహ్మద్ బై, అమీర్ , షరీఫ్ హాఫి సాబ్, దస్తగిరి, మాలి, బాబు బై మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ఏపి టూరిజం ఆధ్వర్యంలో ఘనంగా మే డే సంబరాలు

## మిఠాయిలు పంచిన డివిజన్ కార్యదర్శి

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం 140 వ సందర్భంగా ఏపీ టూరిజం ఆధ్వర్యంలో మే 1న అంతర్జాతీయ కార్మిక దినోత్సవం ను కర్నూలు హరిత హోటల్స్ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం డివిజన్ కార్యదర్శి వై. రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ నేపథ్యం లో అయన మాట్లాడుతూ టూరిజం సంస్థలో పనిచేస్తున్న కార్మికుల కృషి, సేవలు ఎనలేనివి కొనియాడారు. సిబ్బంది సంక్షేమం, భద్రత కోసం నిరంతర కృషి చేస్తామని తెలిపారు.కార్మికులే సంస్థకు బలమని గుర్తుచేస్తూ, వారి కృషి వల్లే పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. కార్మికుల హక్కులు, సంక్షేమం మరియు పని వాతావరణాన్ని మెరుగుపరచడానికి ఏపీ టూరిజం ఎప్పటికప్పుడు కట్టుబడి ఉంటుందని తెలియజేశారు.కూటమి ప్రభుత్వం ఆధ్వర్యం లో సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్ట్ మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకి 2000 రూపాయలు నుండి 10 వేల వేతనం పెంచిన ఉందని కొనియాడారు. ఈ నేపథ్యంలో సియం చంద్ర బాబు, ఛైర్మెన్ నూకసాని బాలాజీ యాదవ్ మినిస్టర్ కందుల దుర్గేష్ చిత్రం పటలకు పాలభి షేకం చేసారు. ఈ కార్యక్రమలో వి ఎస్ బోస్,సుధాకర్, నాగరాజు, కీర్తి రెడ్డి, నరసింహారావు, మధు మోహన్ రెడ్డి, రామాంజనేయులు మరియు సిబ్బంది పాల్గొని కార్మిక దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించారు.



# తెలుగు గంగ కాలువపై యదేచ్ఛగా మట్టి రవాణా

# కాలువలో పడిన మట్టి టిప్పర్

**బండి ఆత్మకూరు మే1:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న కడమల కాల్వ పరిసర ప్రాంతాల నుండి గత కొద్దిరోజులుగా ఎర్రమట్టి యదేచ్ఛగా తరలిపోతూ ఉంది. మట్టి మాఫియా దారులు మట్టిని తరలించడంలో నిబంధనలకు తిలోదకాలిచ్చి యదేచ్ఛగా బహిరంగంగా మట్టిని అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. శుక్రవారం సాయంత్రం మట్టిలోడుతో వెళు తున్న టిప్పర్ కృష్ణా నంది సమీపంలో తెలుగు గంగ కాలువలోకి దూసుకొని వెళ్లడంతో ఈ బాగోతం అంతా వెలుగులోకి వచ్చింది. కాలువలో పడిన టిప్పర్ లో మట్టిని కింద పడవేసి టిప్పర్ను బయటికి తీసుకుని వచ్చేందుకు అక్రమార్కులు ప్రయత్నాలు చేసుకుంటూ ఉన్నారు. తరలించుకునిపోతున్న మట్టికి రాయల్టీ చెల్లిస్తూ ఉన్నామన్న విషయాన్ని సాకుగా చూపి మట్టిని బహిరంగంగా తరలించుకొని పోతూ ఉన్నారు. ప్రత్యేకించి ఒక్కొక్క టిప్పర్ లో 18 టన్నుల మట్టిని నింపాల్చి ఉండగా అదనంగా మరో 12 టన్నులను మట్టిని నింపుతున్నారు. ఒక్కో టిప్పర్ పది టన్నులు ఉండగా దాదాపు 40 టన్నుల మేర తెలుగు గంగ కాలువ కట్టల పై నుండి టిప్పర్లు మహానంది ప్రాంతాలకు తరలిపోతున్నాయి. రాయల్టీ చెల్లిస్తున్నప్పుడు యదేచ్ఛగా రోడ్డు మీదనే టిప్పర్లు వెళ్లాల్సి ఉండగా తెలుగు గంగ కట్ట పైనుండి టిప్పర్లు ఎందుకు వెళ్తున్నాయని పలువురు చర్చించుకోవడం చర్చకు దారితీస్తూ ఉంది. దాదాపు 40 టన్నుల మేర బరువుతో వెళుతున్న టిప్పర్ల కారణంగా భవిష్యత్తులో తెలుగు గంగ కట్టలు బలహీన పడిపోతే తమ పరిస్థితి ఏమిటని రైతులు ఆందోళన చెందుతున్నారు. కడమల కాల్వ నుండి మహానంది వరకు దాదాపు పది కిలోమీటర్లు పైగానే తెలుగు గంగ కాలువ కట్టలు ఉన్నాయి. ప్రతినిత్యం అధిక లోడుతో టిప్పర్లు వెళ్తూ ఉన్న కారణంగా కాల్వ కట్టలు కృంగిపోయే అవకాశం ఉంది. తెలుగు గంగ కాల్వాలపైనే టిప్పర్లు వెళ్తూ ఉంటే తెలుగు గంగ శాఖకు చెందిన కింది స్థాయి అధికారులతో పాటు ఉన్నత స్థాయి అధికారులు కూడా నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. మట్టి మాఫియా దారులతో తెలుగు గంగాకు చెందిన క్రింది స్థాయి అధికారులు కుమ్మకు అయ్యారా? అనే అనుమానాలు కూడా తలెత్తుతూ ఉన్నాయి. కడమల కాలువ నుండి, తెలుగంగ కట్ట మీదుగా పెద్ద కొట్టాల, అయ్యలూరు మెట్ట, పొన్నాపురం, సుగాలి మిట్ట తదితర ప్రాంతాలకు మట్టి తరలిపోతూ ఉంది. ఇటుక బట్టీలకు సైతం ఎర్రమన్ను తరలిపోతూ ఉంది నంద్యాలకు సమీపంలోని ఓ ప్రైవేటు ప్రభుత్వ ఆసుపత్రికి మట్టిని తరలించేందుకు లక్షల రూపాయల మేర ఒప్పందం చేసుకున్నట్లుగా సమాచారం. ఇటీవల మహానందిలో భవన నిర్మాణాలకు 100 టిప్పులకు పైగా మట్టిని తరలించారని గుసగుసలు వినిపిస్తున్నాయి. అక్రమంగా మట్టిని తరలించే విషయంపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని తెలుగు గంగ కాలువ పరివాహక ప్రాంతంలో ఉన్న రైతాంగం కోరుతూ ఉన్నారు.



## మే డే సందర్భంగా సిఐటియు జెండా ఆవిష్కరణ.

**రుద్రవరం ప్రతినిధి మే 01 (నంది పత్రిక):** మే డే సందర్భంగా మండల కేంద్రం రుద్రవరంలో ఆటో వర్కర్లు మరియు అంగన్వాడి ,ఆశ ,పంచాయితీ కార్మికులు మేడే ఉత్సవాలు నిర్వహించారు. డివైఎఫ్ఐ జిల్లా సహా కార్యదర్శి సిహెచ్ శివ సిఐటియు జెండా ఆవిష్కరించగా, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు శంకర్, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు లాలు , దానం మరియు అంగన్వాడి వర్కర్స్అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు సువర్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికా దేశంలోని చికాగో నగరంలో 8 గంటల పని విధానం కోసం పోరాడి సాధించి అశువులు సాధించిన 1886మే 1 న ప్రపంచవ్యాప్తంగా కార్మికులందరూ మే డే ఉత్సవాన్ని నిర్వహించుకుంటున్నారని, నాడు పని గంటల తగ్గింపుకోసం పోరాటం చేస్తే నేటి పాలక ప్రభుత్వాల పుణ్యమా అంటూ భారతదేశంలో ఉపాధి కోసం పోరాడాల్సిన దుస్థితి ఏర్పడింది. పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కుల హరించే లేబర్ కోర్టులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తూ భారతీయ కార్మిక వర్గానికి తీవ్ర నష్టం కలిగిస్తున్నాయి. అందువల్ల యావత్ కార్మికులందరూ ఐక్యంగా నిలబడి8 గంటల పని విధానం కొనసాగింపు కోసం, పి ఎఫ్ ఎస్ ఐ సౌకర్యాల కోసం, సుప్రీంకోర్టు నిర్ణయించిన ప్రకారం కనీస వేతనాలు అమలు కోసం, అర్హత ఉన్న కాంటాక్ట్ కార్మికుల అందరిని రెగ్యులర్ చేయడం కోసం పట్టుదలగా ఐక్యంగా పోరాటం చేస్తామని, మేడే సందర్భంగా ప్రతిజ్ఞ చేసి, సమిష్టి పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.



## తెల్లారక ముందే.... వాకిట్లో పింఛన్లు... టిడిపి మండల కన్వీనర్ గుండ్రెడ్డి మోహన్ రెడ్డి

**జూపాడుబంగ్లా: మే1: (నంది పత్రిక)** తెల్లారక ముందే. వాకిటి వద్దకే పింఛన్లు జీవితాల్లో ఆనందాన్ని నింపుతుందని సంక్షేమ పాలనకు ఇది మరో నిదర్శనంని టిడిపి మండల కన్వీనర్ గుండ్రెడ్డి మోహన్ రెడ్డి పేర్కొన్నారు.ఎన్టీఆర్ భరోసా పథకం నిరుపేద ప్రజలకు కొండంత అండగా నిలుస్తుందని అన్నారు. మండల పరిధిలోని మండ్లేము గ్రామంలో శుక్రవారం కొత్తగా వచ్చిన పింఛన్ ను సుశీలమ్మ కు అందజేసి అనంతరం లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేసి కుటుంబ యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా టిడిపి మండల కన్వీనర్ గుండ్రెడ్డి మోహన్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో నిరాధారణకు గురిఅయిన నిరుపేదలకు భరోసా అభినందనీయం అన్నారు.ప్రతినెల వృద్ధాప్య, వితంతు, వికలాంగులు, కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం పింఛన్ అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ వీరారెడ్డి, సర్వేన ఉమాదేవి, ఎక్స్ ఎంపీటీసీ పెద్ద తిరుపతి, సుధాకర్, సుదర్శన్, అరుణ్,మహేష్, నాగశివుడు, మహానంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## కొమరోలుపోరుమామిళ్ల రోడ్ మళ్లీ ప్రారంభం – నెలరోజుల తర్వాత రాకపోకలకు గ్రీన్ సిగ్నల్

**పోరుమామిళ్ల మే 0 1 (నంది పత్రిక):** కొమరోలు పోరుమామిళ్ల మధ్య ప్రయాణించే వాహనదారులకు శుభవార్త. కొమరోలు నుంచి పోరుమామిళ్లకు వెళ్లే ప్రధాన మార్గంలో అల్లినగరం వద్ద కొత్తగా సిమెంట్ రోడ్డువేస్తున్న పనుల కారణంగా గత నెల రోజులుగా రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో స్థానిక ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.అయితే, ఈ రోజు నుంచి ఆ సమస్యకు ముగింపు పలికింది. అల్లినగరంలో చేపట్టిన సిమెంట్ రోడ్ నిర్మాణ పనులు పూర్తయ్యాయని, దీంతో కొమరోలుపోరుమామిళ్ల మధ్య రాకపోకలకు మళ్లీ అనుమతి ఇచ్చినట్లు ఆర్ అండ్ బి అధికారులు వెల్లడించారు. తాటిచర్ల మోటు నుంచి పోరుమామిళ్ల వరకు రహదారి పూర్తిగా క్లియర్ చేయడంతో అన్ని రకాల వాహనాలకు అనుమతి ఇవ్వబడిందని తెలిపారు. దీని ద్వారా స్థానిక ప్రజలు, వ్యాపారులు, ప్రయాణికులకు పెద్ద ఊరటనిచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు.

## బెంగాల్ లో రేపు 15 చోట్ల రీపోలింగ్... ఆ రెండు నియోజకవర్గాల్లో హైటెన్షన్!

పశ్చిమ బెంగాల్‌లోని దక్షిణ 24 పరగణాల జిల్లాలో ఎన్నికల అక్రమాలు చోటుచేసుకున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) కీలక నిర్ణయం తీసుకుంది. మగ్రాహాట్ (పశ్చిమ్), డైమండ్ హార్బర్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని 15 పోలింగ్ బూత్‌లలో రీపోలింగ్ నిర్వహించాలని శుక్రవారం ఆదేశించింది. పోలింగ్ రోజున ఈ కేంద్రాల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని రిటర్నింగ్ అధికారులు, జనరల్ అబ్జర్వర్లు ఇచ్చిన నివేదికల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఈసీఐ ఒక ప్రకటనలో తెలిపింది.

## లాభదాయకమైన వ్యవసాయ సాగు కోసం సమగ్ర ప్రణాళికలు రూపొందించాలి..!

**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**జిల్లాలో విస్తృత కార్యాచరణకు దిశానిర్దేశం**

**మినీ కిట్లు, సబ్సిడీ విత్తనాలు, క్లస్టర్ విధానం అమలు**

**కడప, బ్యూరో చీఫ్ మే 1 నంది పత్రిక :** "ఆత్మనిర్భరత మిషన్" లక్ష్యం మేరకు.. దేశంలో పప్పుధాన్యాల ఉత్పత్తిని పెంచి, దిగుమతుల అవసరాన్ని తగ్గించడంతో పాటు రైతులకు లాభదాయకమైన వ్యవసాయ మెళుకువలపై అందించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన "పప్పుధాన్యాలలో ఆత్మనిర్భరత మిషన్" అమలుకు సంబంధించి 2026-27 వార్షిక ప్రణాళికపై సంబందిత అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... పప్పుధాన్యాలలో ఆత్మనిర్భరత లక్ష్యం మేరకు పప్పుధాన్యాల దిగుబడితో దేశాన్ని ఆత్మనిర్భరంగా తీర్చిదిద్దే దిశగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "ఆత్మనిర్భరత మిషన్" అమలుకు వైఎస్ఆర్ కడప జిల్లాలో వేగవంతమైన చర్యలు చేపట్టాలని సూచించారు. రైతుల ఆదాయం పెంపు, పంటల విస్తీర్ణం మరియు దిగుబడుల పెరుగుదల లక్ష్యంగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని అధికారులను ఆదేశించారు.దేశవ్యాప్తంగా పప్పుధాన్యాల ఉత్పత్తిని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఈ పథకం 2026-27 నుండి 2030-31 వరకు అమల్లో ఉండనుందని ఆయన తెలిపారు. రెడ్‌గ్రామ్, బ్లాక్‌గ్రామ్ వంటి పప్పుధాన్యాల ఉత్పత్తి పెంపుతో పాటు రైతులకు అధిక దిగుబడులు, నాణ్యమైన విత్తనాల అందుబాటు కల్పించడమే.. ఈ మిషన్ ప్రధాన లక్ష్యం అన్నారు. పంటల సాగు విస్తీర్ణం పెంచడం, వాతావరణ మార్పులకు తట్టుకునే రకాల అభివృద్ధి, పంటల అనంతర నిర్వహణను బలోపేతం చేయడం వంటి అంశాలపై ముఖ్యంగా దృష్టి సారించినట్లు వివరించారు. జిల్లాలో పప్పుధాన్యాల సాగును క్లస్టర్ విధానంలో అభివృద్ధి చేయాలని సూచించిన ఆయన, కనీసం 10 హెక్టార్ల విస్తీర్ణంలో క్లస్టర్లను ఏర్పాటుచేసి రైతులకు సమగ్ర సహాయం అందించనున్నట్లు తెలిపారు. చిన్న, సన్నకారు రైతులు, మహిళా రైతులకు ప్రాధాన్యత ఇస్తూ పథకాన్ని అమలు చేయాలని ఆదేశించారు. విత్తనాల సరఫరా విషయంలో నేషనల్ సీడ్స్ కార్పొరేషన్, రాష్ట్ర విత్తన సంస్థల ద్వారా రైతులకు సమయానికి విత్తనాలు అందజేయాలని చెప్పారు. సర్టిఫైడ్ విత్తనాల పంపిణీపై 50 శాతం సబ్సిడీ అందించబడుతుందని, నేరుగా డీబీటీ విధానం ద్వారా రైతుల ఖాతాలకు నిధులు జమ చేయనున్నట్లు వెల్లడించారు. పంటల ఉత్పాదకత పెంపు కోసం సమగ్ర పోషక నిర్వహణ, జీవ ఎరువుల వినియోగం, పురుగుమందుల సమర్థ వినియోగం, పంటల మార్పిడి వంటి పద్ధతులను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా యాంత్రీకరణకు ప్రాధాన్యం ఇస్తూ కస్టమ్ హైరింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి రైతులకు యంత్రాలు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. 2026-27 సంవత్సరానికి జిల్లాలో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించిన కలెక్టర్, రెడ్‌గ్రామ్ 12,500 మినీ కిట్లు, బ్లాక్‌గ్రామ్ 4,000 మినీ కిట్లు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ఖరీఫ్, రబీ సీజన్లలో వివిధ పప్పుధాన్యాల విత్తనాలను సబ్సిడీపై రైతులకు అందించనున్నట్లు తెలిపారు. అలాగే 297 హెక్టార్లలో బ్లాక్ స్థాయి ప్రదర్శనలు నిర్వహించి రైతులకు ఆధునిక సాగు పద్ధతులను పరిచయం చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి క్లస్టర్‌లో ప్రదర్శనలు, శిక్షణలు, శాస్త్రవేత్తల సందర్శనలు నిర్వహించడం ద్వారా రైతుల సామర్థ్యాన్ని పెంచాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖలో వినూత్న ఆలోచనలతో కొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలన్నారు. అపుడే రైతులు అన్ని విధాలా స్థిరత్వాన్ని పొంది, ఆదాయ మార్గం వైపు అడుగులేస్తారన్నారు. జిల్లాలో పప్పుధాన్యాల అభివృద్ధికి జిల్లా స్థాయి స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేసి, పథకం అమలును క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులకు శిక్షణ, అవగాహన కార్యక్రమాలు, ఫీల్డ్ డేస్ నిర్వహణ ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరవేయాలని సూచించారు. ఈ మిషన్ ద్వారా జిల్లాలో పప్పుధాన్యాల ఉత్పత్తి పెరగడంతో పాటు రైతుల ఆదాయం గణనీయంగా పెంచేందుకు అనుబంధ శాఖలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ డిఆర్వో వెంకటపతి, జెడ్పి డిప్యూటీ సీఈవో సుబ్రమణ్యం, డిపివో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, ఎల్డిఎం జనార్దనం, నాబార్డు డీడీఎం విజయ విహారి, ఇండస్ట్రీస్ జిఎం చాంద్ బాషా, కేవీకే శాస్త్రవేత్త శిల్పకళా, డీఎస్ఓ రఘురాం, మార్కెటింగ్ ఎడి ఆజాద్ వలి పాల్గొన్నారు.



## స్వచ్ఛత ర్యాంకు'కు సహకరించండి

**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షణ్ 2025-26 కార్యక్రమంలో భాగంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పబ్లిక్ ఫీడ్‌బ్యాక్ సేకరణకు నగర ప్రజలు సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు కోరారు. శుక్రవారం ఆయన క్యాంపు కార్యాలయంలో సామాజిక మాధ్యమాల ప్రభావితులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగర పారిశుద్ధ్య సిబ్బంది పనితీరు, చెత్త సేకరణ, వీధుల శుభ్రత, ప్రజా మరుగుదొడ్ల నిర్వహణ, వ్యర్థాల వేరు వేరు సేకరణ వంటి అంశాలపై ప్రజలు తమ అభిప్రాయాలను తెలియజేయాలని కోరారు. వెబ్‌సైట్‌ను ఓపెన్ చేసి, స్వచ్ఛతకు సంబంధించిన 13 ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడం ద్వారా నగరానికి మెరుగైన ర్యాంకు సాధించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.సామాజిక మాధ్యమాల ప్రభావితులు బాధ్యతగా భావించి, ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు సహకరించాలని కోరారు. ప్రజల భాగస్వామ్యంతోనే నగరం మరింత పరిశుభ్రంగా మారుతుందని, ప్రతి పౌరుడు బాధ్యతగా స్పందించి పబ్లిక్ ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలని కమిషనర్ సూచించారు.

## కేసు షీట్ల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి – స్టాఫ్ నర్సులకు అవగాహన కార్యక్రమం

**ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు**

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని స్టాఫ్ నర్సులతో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రోగుల రికార్డుల నిర్వహణ మరియు ప్రభుత్వ ఫీడ్‌బ్యాక్ ప్రక్రియపై వారికి కీలక సూచనలు చేశారు.రోగి ఆసుపత్రికి వచ్చిన సమయం నుండి డిశ్చార్జ్ అయ్యే వరకు ప్రతి అంశాన్ని "కేసు షీట్" లో క్షుణ్ణంగా నమోదు చేయాలని సూపరింటెండెంట్ ఆదేశించారు. రోగి ఏ పరిస్థితిలో ఆసుపత్రిలో చేరారు, వారికి అందించిన వైద్య సేవలు, నిర్వహించిన పరీక్షల వివరాలు స్పష్టంగా ఉండాలని పేర్కొన్నారు.రోగులు డిశ్చార్జ్ అయిన తర్వాత ప్రభుత్వం నుండి నేరుగా రోగికి లేదా వారి సహాయకులకు ఫీడ్‌బ్యాక్ కాల్స్ వస్తాయని ఆయన వివరించారు.పొందిన చికిత్స పట్ల తమ అభిప్రాయాలను నిష్పక్షపాతంగా తెలియజేయాలని రోగికి అలాగే రోగి బంధువులకు అవగాహన కల్పించాలన్నారు. వైద్య సేవల్లో పారదర్శకతను పెంచడానికి మరియు రోగులకు మెరుగైన సేవలు అందించడానికి ప్రతి స్టాఫ్ నర్సు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ఈ సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ తో పాటు అడ్మినిస్ట్రేషన్ అధికారులు, నర్సింగ్ సూపరిండెంట్లు మరియు నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



## పోలిరెడ్డిపల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ఘన విజయం

**మర్రిపాడు మే 1నంది పత్రిక :** మండలంలోని పోలిరెడ్డిపల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాజా-2026 ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు మంచి మార్కులు సాధించి పాఠశాలకు కీర్తి తెచ్చారు.తేజేశ్వర్ రెడ్డి 569 మార్కులు సాధించి ప్రథమ స్థానం పొందగా, కె. వెంకట అనురాధ 549 మార్కులతో ద్వితీయ స్థానం దక్కించుకున్నారు. మూడో స్థానంలో షేక్. హాజిబా 540 మార్కులు సాధించగా, సమానంగా షేక్. బజీజాన్ కూడా 540 మార్కులతో ప్రతిభ చాటారు.ఈ ఏడాది పాఠశాలలో 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులు అధిక సంఖ్యలో ఉండగా, మొత్తం ఉత్తీర్ణత శాతం 90% నమోదైంది. ప్రత్యేకంగా 8 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించడం విశేషం.విద్యార్థుల ఈ విజయానికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు.



## ఎస్ఎస్సి ఫలితాల్లో అవుకు అభిషేక్ ప్రతిభ

**నంద్యాల ప్రతినిధి. మే 01 . (నంది పత్రిక ):** పదవ తరగతి ఫలితాల్లో నంద్యాల పట్టణంలో శ్రీ లక్ష్మీ స్కూల్ లో 557 మార్కులతో అవుకు అభిషేక్ ప్రథమ శ్రేణిలో టాప్ వన్ స్థాయిలో రాణించి ఫలితాల్లో సత్తా చాటారు. అవుకు అభిషేక్ 557 మార్కులతో టాపర్ వన్ గా నిలబడడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ స్కూల్ వారు మాట్లాడుతూ ఎస్ఎస్సి ఫలితాల్లో టాపర్ వన్ గా రాణించడం ఉపాధ్యాయుల శ్రద్ధ నిబద్ధత కారణమని విద్యార్థుల శ్రద్ధ తల్లిదండ్రుల సహకారం ఎనలేనిదని తెలిపారు. తండ్రి అవుకు దయాకర్, విజయ్ కొడుకు అవుకు అభిషేక్ ను అభినందించారు.







## ప్రభుత్వ పాఠశాలలో మెరిసిన ఆణిముత్యం

**రుద్రవరం ప్రతినిధి మే 01 (నంది పత్రిక):** రుద్రవరం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న జాస్మిన్ అనే విద్యార్థి 10 పరీక్ష ఫలితాల్లో 572 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాల కు పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చింది. శుక్రవారం ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ మాట్లాడుతూ తమ పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే 572 మార్కులు సాధించిన జాస్మిన్ భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణతో ఇంటి దగ్గర కూతురును బాగా చదివించి మంచి మార్కులు రావడానికి కృషి చేసిన జాస్మిన్ తల్లిదండ్రులు దస్తగిరి, హసీనా ను ప్రశంసించారు.



## తిమ్మాపురంలో ఈనెల 13 న ధ్వజస్తంభ మేఖలాలు పునఃప్రతిష్ట

**మహానంది మే 01 (నంది పత్రిక):** –మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని శివ రామాలయంలో ఆలయ ధ్వజస్తంభాల పునఃప్రతిష్ట నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. శుక్రవారం రామాలయంలో గ్రామ పొలిమేర రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ ధ్వజస్తంభ (మేఖాలాలు) పునఃప్రతిష్ట పై సమావేశం నిర్వహించారు.ఈనెల మే 11,12,13 వ తేదీలలో పండితులు, అర్చకులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు ఉంటాయన్నారు.13వ తేదీ ధ్వజస్తంభ పునఃప్రతిష్ట ప్రధాన కార్యక్రమం ఉంటుందన్నారు.



# ఆదోనిలో ఘనంగా మే డే

**సిపిఐ(ఎం.ఎల్)సిపి, ఐ.ఎఫ్.టి.యు. ఆధ్వర్యంలో**

**ఎంఏజీ కాలనిలోని విజయ్ నగర్ కాలనీలో బి. వీరన్న జెండా ఆవిష్కరణ.**

**ఇఫ్టూ జాతీయ కార్యదర్శి షేక్ షావలి.**



**నంది పత్రిక ఆదోని ప్రతినిధి** ఆదోని పట్టణంలో ఆదోని సిపిఐ (ఎం ఎల్) సిపి, ఐ ఎఫ్ టి సి ఆధ్వర్యంలో ఘనంగా శుక్రవారం మే డే జరుపుకున్నారు ఐ ఫ్ టి సి జాతీయ అధ్యక్షుడు శిక్షావలి మాట్లాడుతూ అమెరికా చికాకో కార్మికవర్గం అందించిన వీరోచితమైన పోరాటా స్ఫూర్తితో ప్రపంచీకరణ, ప్రవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయికరణలకు వ్యతిరేకంగా బలమైన వర్గపోరాటాల నిర్మాణానికి పూనుకోవాలని సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ అనుబంధ ఐ.ఎఫ్.టి.యు. జాతీయ కార్యదర్శి షేక్ షావలి పిలుపునిచ్చారు. 140 వ మేడేను పురస్కరించుకుని ఆదోని, ఎంఎజీ కాలనీలో గల విజయ్ నగర్ కాలనీలో బి.వీరన్న మేడే జెండాను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన షేక్ షావలి ప్రసంగిస్తూ, అమెరికా, ఇజ్రాయెల్ ఆదిపత్య విస్తరణవాద దురాక్రమణ దాడులకు స్వస్థి పలికి, ప్రపంచ శాంతికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ చిన్నిప్రసాద్, కాలనీ వాసులు బుడేన్, నాగరాజు, మౌలాలి, లక్ష్మక్క, రిహానా, షేక్ ఖాదర్ బాష, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ టి ఆర్ భరోసా ఫించన్లు పంపిణిలో మంత్రి బీసి జనార్ధన్ రెడ్డి



**బనగానపల్లె మే 1నందిపత్రిక** బనగానపల్లె నియోజకవర్గంలో శుక్రవారం ఎన్ టి ఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈద్గా నగర్ లో లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి, వారి యోగ – క్షేమాలు అడిగి తెలుసుకుని.. ఇంటి వద్దే అవ్వాతాతలకు మంత్రి స్వయంగా పింఛన్ల నగదు అందజేశారు. ఈ సందర్భంగా స్థానికంగా ప్రజా సమస్యలు, మౌలిక సదుపాయాల కల్పన, ప్రభుత్వ పనితీరు వంటి అంశాలపై నేరుగా ప్రజల అభిప్రాయాలను అడిగి తెసుకున్న మంత్రి.దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో పింఛన్ అందజేస్తున్నామని లబ్ధిదారులకు పెద్ద ఎత్తున సంక్షేమ ఫలాలు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని అన్నారు. రాష్టాన్ని ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్న, ప్రజల ఆకాంక్షల మేరకు సూపర్ సిక్స్ ను సూపర్ సక్సెస్ చేశామని అని ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి అధికారం చేపట్టిన వెంటనే సామజిక భద్రత పింఛన్లను రూ. 3 వేల నుంచి 4 వేలకు పెన్షన్ పెంచిన ఘనత చంద్రబాబుదేనని ప్రతి నెల ఒకటవ తేదీనే లబ్ధిదారులకు ఫించన్లు అందజేస్తోందన్న ప్రభుత్వం తమదని రాష్ట్రంలో ప్రతి నెలా క్రమం తప్పకుండా దాదాపుగా 63 లక్షల మందికి పైగా లబ్ధిదారులకు రూ. 2,725 కోట్లు పెన్షన్లు అందిస్తున్నాం.అవ్వాతాతల సౌకర్యార్థం ఒకేసారి 3 నెలల పింఛన్ తీసుకునే వెసులుబాటు కల్పించిన ఘనత సైతం కూటమి ప్రభుత్వానికే దక్కుతోందని మంత్రి అన్నారు.స్పౌజ్ పెన్షన్లు సైతం కేవలం ఒక నెల వ్యవధిలోనే కూటమి ప్రభుత్వంలో అందిస్తున్నామని తెలిపారు.

# పెన్షన్ల పంపిణీ చేసిన టిడిపి ఉమ్మడి జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు గూడూరు సంజీవరాయుడు



**ఆళ్లగడ్డ ప్రతినిధి మే 1నంది పత్రిక** ఆళ్లగడ్డ మండలం అహోబిలం గ్రామం అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ దారులకు పెన్షన్లను ఉదయానే అందజేసినట్లు టిడిపి కర్నూల్ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు గూడూరు సంజీవరాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకం ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు అర్హత కలిగిన సామాజికంగా వెనుకబడిన వర్గాలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశామని తెలిపారు . వృద్ధులు వికలాంగులు వితంతువులు దీర్ఘకాలిక రోగులకు ఆర్థికంగా అండగా నిలవడానికి రూపొందించిన ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా లబ్ధిదారులకు నెలకు రూ. 4,వేలు నుంచి రూ. 15,వేల వరకు ఆర్థిక సాయం అందించడం జరుగుతున్నదని పేర్కొన్నారు.. అనంతరం పెన్షన్ దారులు మాట్లాడుతూ పెన్షన్ల పంపిణీ ఉదయాన్నే పంపిణీ చేయడంతో మేము చాలా సంతోషంగా ఉన్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ, గూడూరు సంజీవరాయుడు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు 5 వేలు ఆర్థిక సహాయం

**మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి స్ఫూర్తితో నగదు**

**అందించిన కాంట్రాక్టర్ బసవరాజు**



**నంది పత్రిక ఆదోని ప్రతినిధి** ఆదోని మండలం పెద్దతుంబళం గ్రామంలో కాంట్రాక్టర్ బసవరాజు మానవత్వాన్ని మరోసారి చాటుకున్నారు. మైనార్టీ కాలనీలో నివసిస్తున్న జెండే ఖాజా అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందగా, విషయం తెలుసుకున్న ఆయన వెంటనే స్పందించారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలతో కలిసి ఖాజా పార్థివ దేహానికి పూలమాలలు అర్పించి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల నిర్వహణకు రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ బసవరాజు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి స్ఫూర్తితో గ్రామంలో ఎవరైనా మరణించినప్పుడు కుటుంబానికి సహాయం చేయడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నామని తెలిపారు. ఇలాంటి క్లిష్ట సమయంలో బాధితులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు బసవరాజు సేవలను అభినందిస్తూ, ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు హరున్, మహమ్మద్, చిన్న హనుమంత రెడ్డి, తాహెర్, మంచాల్ గౌస్, అల్లప్ప, రాందాస్, హనుమంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్‌లో శుద్ధ జల కేంద్రము ప్రారంభించిన బీసీ ఇందిరా రెడ్డి



**బనగానపల్లె మే 1నందిపత్రిక** బనగానపల్లె ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికులకు, పట్టణ ప్రజలకు ఉచితంగా స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు ఏర్పాటు చేసిన ఉచిత కూలింగ్ శుద్ధజల కేంద్రాన్ని శుక్రవారం మంత్రి సతీమణి బీసి ఇందిరారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్బంగా రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తన సొంత నిధుల నుంచి రూ.3 లక్షల వ్యయంతో ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేయించడం ప్రజల పట్ల వారి సేవాభావానికి నిదర్శనమని ఆమె అన్నారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఎల్లప్పుడూ ప్రజల అవసరాలను గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రమైన తాగునీరు అందించడం ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఎంతో కీలకమని, అందుకే ఆర్టీసీ బస్టాండు నందు ప్రజలకు మంచి నాణ్యత కలిగిన తాగునీరు అందుబాటులో ఉండేలా మంత్రి సొంత నిధులతో ఈ మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటును చేయించారాని అన్నారు. ఈ వాటర్ ప్లాంట్ ద్వారా ప్రజలకు ఉచితంగా స్వచ్ఛమైన మరియు ఆరోగ్యకరమైన తాగునీరు అందుబాటులోకి వస్తుందని, దీని వల్ల ప్రజల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె గ్రామీణ త్రాగునీటి శాఖ ఏఈ సాయి క్రిష్ణ, బనగానపల్లె ఆర్ టి సి డిపో మేనేజర్, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆరోగ్య పరీక్షలు..

**ప్రజా రవాణా శాఖ అధికారి రజియా సుల్తానా**



**ఆళ్లగడ్డ ప్రతినిధి మే 1నంది పత్రిక** ఆర్టీసీ ఉద్యోగుల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు నంద్యాల జిల్లా ప్రజా రవాణా అధికారి రజియా సుల్తానా పేర్కొన్నారు. ఆళ్లగడ్డ ఆర్టిసి డిపోలో శుక్రవారం ఆర్టీసీ కార్మికులకు ఆరోగ్యం పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉద్యోగులందరికీ పిరియాడికల్ హెల్త్ చెకప్ అమలును తప్పనిసరి చేస్తున్నట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బాలసుబ్రహ్మణ్యం ఇటీవల ప్రకటించారని ఆమె తెలిపారు. ఇటీవల ఉద్యోగుల్లో.. ముఖ్యంగా డ్రైవర్లలో గుండె సంబంధిత సమస్యలు, ఇతర వ్యాధుల కారణంగా మరణాలు పెరుగుతున్నాయని, ఈ నేపథ్యంలో వారికి ఆరోగ్య భద్రత కల్పించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం డ్రైవర్లకే పిరియాడికల్ హెల్త్ చెక్పలు నిర్వహిస్తున్నారు. ఇకపై ఉద్యోగులందరికీ ప్రతి ఆరు నెలలకొకసారి హెల్త్ చెకప్ తప్పనిసరి చేసినట్లు ఆమె తెలిపారు. ఆర్టీసీ నంద్యాల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ.. ఆరోగ్య జీవన విధానంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ప్రతి ఒక్కరూ లైఫ్ స్టైల్ ను మార్చుకోవాలని సూచించారు. లైఫ్ స్టైల్ డిసీజెస్ గురించి ఆయన వివరించారు. నాదీ× జనరల్ హెల్త్ స్కీమ్ గురించి కూడా వివరించారు. నేటి నుండి అన్ని డిపోలలో ఈ స్కీమ్ అమలు అవుతుందని అధికారులు వివరించారు. ఈ సమావేశంలో ఆర్టీసీ డిపో మేనేజర్ సుబ్రహ్మణ్యం, సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం ఎన్నడూ అభివృద్ధి గురించి ఆలోచించలేదు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ





**దొర్నిపాడు ప్రతినిధి మే 1 నంది పత్రిక** గత ప్రభుత్వం ఎన్నడూ కూడా అభివృద్ధి గురించి ఆలోచించలేదని కేవలం రాజకీయ కుట్రలు చేసి ఎలా కేసులు పెట్టాలని ఆలోచించే వారిని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. శుక్రవారం నాడు ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని దొర్నిపాడు మండలం కొండాపురం గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొని పెన్షన్లను పంపిణీ చేశారు. అనంతరం ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని, అనంతరం దొర్నిపాడు మండల కేంద్రం కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పదో తారీకు వచ్చినా కూడా పింఛన్ ఇచ్చేవారు కాదని, కానీ మన ప్రభుత్వం అలా కాదని 1వ తేదీన పింఛన్ పంపిణీ చేస్తుంటే ఎలా ఇస్తున్నారు అని వైసీపీ వాళ్లు షాక్ లో ఉన్నారని ఆమె తెలిపారు .గత ప్రభుత్వంలో ఎన్నడూ అభివృద్ధి గురించి ఆలోచించలేదని రాజకీయ కుట్రలు చేసి ఎలా కేసులు పెట్టాలని ఆలోచనలోనే ఉన్నారని, కానీ మా ప్రభుత్వం అలా కాదని ఎప్పుడూ కూడా అభివృద్ధిలోనే బాటలు వేస్తుంది కానీ ఎన్నడూ రాజకీయ కుట్రలో చేసి కేసులు పెట్టాలని సమయం మా పార్టీ వాళ్లకు లేదని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు పదవ తరగతి పరీక్షల ఫలితాలు రావడం జరిగిందని ప్రభుత్వ స్కూల్స్ ఎంత అభివృద్ధి ఉందో ఎంతమంది ఉత్తీర్ణులయ్యారో అందరికీ తెలుసునని ఇంకా రాబోయే రోజుల్లో ఇంకా అభివృద్ధి చేస్తారని, ఆమె తెలిపారు .. రాష్ట్ర మంత్రి లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుంది అని ఆయన ఘనత దేశంలో కూడా ఒక గొప్ప నాయకుడిగా ఎదుగుతారని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియతెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు, భూమా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ పంచాయితీ భవన నిర్మాణానికి మంత్రి భూమి పూజా



**బనగానపల్లె మే 1నందిపత్రిక** బనగానపల్లె పట్టణంలో గ్రామ పంచాయతీ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి శుక్రవారం మంత్రి బీసి జనార్దన్ రెడ్డి భూమి పూజచేశారు. ఈ సందర్బంగా మంత్రి ఏడాది కాలంలో ఈ పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణం పూర్తి చేసి బనగానపల్లె ప్రజలకు అంకితం చేస్తామని మంత్రి అన్నారు. పంచాయతీకి వచ్చే ప్రజలకు అన్ని సౌకర్యాలు అందించేలా, ఉద్యోగులు మంచి వాతావరణంలో పనిచేసేలా ఈ నిర్మాణం అత్యాధునిక వసతులతో నిర్మాణం ఉండేలా నిర్మాణం ఉండాలని సంబంధిత ఇంజనీర్లను ఆయన ఆదేశించారు.

# కార్మికుల సంక్షేమ కోసం కృషి చేసిన ఘనత వైసిపి ప్రభుత్వాని దే :

**మోమిన్ మన్సూర్. వైయస్సార్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.**



**నందికొట్కూరు మే 1 ( నంది పత్రిక)** గత వైసిపి ప్రభుత్వంలో ఆటో, టైలర్, రజక వృత్తుల్లో పనిచేసేటువంటి కార్మిక సంక్షేమం కోసం ప్రోత్సాహక నగదు తో జీవన ఉపాధిని మెరుగుపరచిన ఘనత మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి దేనని నేడు కార్మికుల హక్కులను కలరాస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని వైయస్సార్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోమిన్ మనసుర్ అన్నారు. శుక్రవారం నందికొట్కూరు పట్టణంలో మే డే ను వైయస్సార్సీపి అనుబంధ కార్మిక సంఘం వైయస్సార్ టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోమిన్ మనస్సుర్, పట్టణ అధ్యక్షులు మన్సూర్ అహ్మద్, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు గుజ్జుల రమేష్ నాయుడు ఆధ్వర్యంలో ఆటో కార్మికులతో పట్టణంలోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం నుండి కొత్త బస్టాండ్ మీదుగా పాత బస్టాండ్ లోని వైయస్సార్ విగ్రహం వరకు భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు దివంగత నేత మాజీ సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం వైయస్సార్సీపి అనుబంధ కార్మిక సంఘం వైయస్సార్ టియుసి జెండా ఆవిష్కరణ చేశారు. గత ప్రభుత్వంలో వివిధ రంగాలలో పనిచేసే కార్మికుల యొక్క సంక్షేమం కోసం వైయస్సార్సీపి పట్టిన ప్రభుత్వ పథకాలను వైసిపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ నాయుడు వివరించారు. నేడు కూటమి ప్రభుత్వంలో కార్మిక సంక్షేమ వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న కూటమి ప్రభుత్వ పాలన తీరు ను ఎండగట్టారు. మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కార్మికుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలను రాజకీయాలకతీతంగా అమలు చేయాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, మాజీ జెడ్పిటిసి సభ్యులు పుల్యాల నాగిరెడ్డి, రాష్ట్ర మైనార్టీ నాయకులు జబ్బర్, రాష్ట్ర యువత విభాగం నాయకులు మాధురి గౌడ్, ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు మార్కెట్ రాజు, యూత్ అధ్యక్షులు లడ్డు ( ఫిదాయాతుల్లా ) అబ్దుల్లా, రైతు సంఘం నాయకులు బాబు, వైఎస్ఆర్సిపి నాయకులు యాట ఓబులేసు,కాపాడి విజ్జి, ఉపేంద్ర రెడ్డి, నాగార్జున రెడ్డి,శేషి గౌడ్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ మధు మరియు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ఆటో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీ చేపట్టిన ఎస్సై చంద్రశేఖర్.



**నందికొట్కూరు మే 1( నంది పత్రిక)** వాహనాలు రహదారి భద్రత నియమాల పాటించి, నిర్దిష్టమైన వేగం మరియు హెల్మెట్ వాడకంతో ప్రమాదాల బారిన నుంచి తప్పించుకోవడానికి వీలు ఉంటుందని, వాహనదారులు గమనించి హెల్మెట్ వాడకాన్ని బాధ్యత గా గుర్తుంచుకోవాలని అర్బన్ ఎస్సై చంద్రశేఖర్ వాహనదారులకు సూచించారు. శుక్రవారం నందికొట్కూరు పట్టణ సమీపంలోని ఆత్మకూరు రోడ్ లో అర్బన్ ఎస్ఐ చంద్రశేఖర్ తన సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ చంద్రశేఖర్ వాహనదారులకు రహదారి భద్రత నియమాలు, ప్రమాదాల నివారణకు అనుసరించాల్సిన పద్ధతులపై వివరించారు. హెల్మెట్ వాడాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అతివేగం ప్రమాదకరమైన విషయాన్ని గుర్తించుకోని సురక్షితమైన ప్రయాణాలు కొనసాగించాలని ఆయన కోరారు. పత్రాలు లేని వాహనదారులకు ఫైన్ విధించడం జరిగిందని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వాహనదారులపై చట్టపరంగా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమం కోసం మరో స్వాతంత్ర పోరాటానికి సిద్ధం కావాలి :

**వి రఘురామమూర్తి. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు.**




**నందికొట్కూరు మే 1( నంది పత్రిక)** కార్మికుల సంక్షేమం కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచి హక్కుల సాధన కోసం ప్రభుత్వాలపై ఉద్యమించాల్సిన అవసరం కార్మికులకు ఉందని, మరో ఉధృతమైన పోరాటానికి సిద్ధం కావాలని ఏఐటియుసి నంద్యాల జిల్లా అధ్యక్షులు వి రఘురామమూర్తి పిలుపునిచ్చారు. శుక్రవారం నందికొట్కూరు పట్టణంలో మే డే ను ఏఐటీయూసీ తాలూకా విభాగము ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలో తొమ్మిది చోట్ల ఏఐటియుసి కార్మికుల జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షుడు వి రఘురామమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి రఘురామమూర్తి మాట్లాడుతూ కార్మికుల సంక్షేమ వ్యతిరేక లేబర్ కోడ్స్ ను అమలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలు రాస్తుందని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం 29 చట్టాలను నాలుగు లేబర్ కోల్డ్ గా కుదించడం వల్ల కార్మిక వర్గానికి తీవ్ర నష్టం వాటిల్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలని కార్మిక లోకం ఉద్యమిస్తే కనీసం ఆలోచించే పరిస్థితుల్లో లేవని ఇది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కార్మికులపై ఉన్న చిత్తశుద్ధిని ఆయన అన్నారు. పని గంటల విధానం లో మార్పు తీసుకురావాలని, హక్కులను కలరాసే లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ఔట్సోర్సింగ్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్మికులతో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు. కార్మిక సంక్షేమ వ్యతిరేక విధానాలు అవలంబించే ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టేందుకు కార్మికుడు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు నాగేశ్వరుడు, శ్రీనివాసులు, పట్టణ నాయకులు రాముడు, జలీల్, శివ, బాకర్, వీరస్వామి, శంకర్ నాయుడు, సుంకన్న, వెంకటేశ్వర్లు, రవి, వీపనగండ్ల రాజు, షేక్షావలి, శేఖర్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకుడు శేషన్న, ఏపీ ప్రజా నాట్యమండలి మండల నాయకులు మధుమోహన్, కురువ రమేష్ మరియు కార్మికులు పాల్గొన్నారు.

# వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు ఆర్థిక భరోసా కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది





## ప్రభుత్వం అందిస్తున్న పింఛన్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుని తమ జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.

**బీమవరం బ్యూరో చీఫ్ మే 1నంది పత్రిక** తాడేపల్లిగూడెం పట్టణంలోని రెండవ వార్డు వీకర్స్ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ సంయుక్తంగా పాల్గొన్నారు. వారు ఇంటింటికి వెళ్లి స్వయంగా లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరిస్తూ పింఛన్ నగదు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులతో మమేకమై వారి ఆరోగ్య పరిస్థితులు, జీవన విధానం గురించి తెలుసుకున్నారు. పింఛన్ నగదు సమయానికి అందుతోందా, ఎవరైనా డబ్బులు అడుగుతున్నారా వంటి విషయాలను విచారించారు. అలాగే, అందుతున్న డబ్బును జాగ్రత్తగా వినియోగించుకోవడంతో పాటు కొంతమేర పొదుపు చేయాలని సూచించారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం ప్రతిరోజూ కొంతసేపు నడక వంటి అలవాట్లు అలవరచుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 2,21,843 మంది లబ్ధిదారులకు రూ.96.23 కోట్ల పింఛన్లను ఈరోజు పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పింఛన్ల పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేసి సమస్యలను పరిష్కరించుకోవాలని ఆమె ఆదేశించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్రం ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రతి నెల మొదటి తేదీన పింఛన్లు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఒకవేళ మొదటి తేదీ ప్రభుత్వ సెలవు అయితే లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువుల పట్ల ప్రభుత్వం చూపుతున్న ఆదరణకు ఇది నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఒక్క తాడేపల్లిగూడెం నియోజకవర్గంలోనే 30,345 మంది లబ్ధిదారులకు రూ.13.38 కోట్లను పింఛన్లుగా అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం.ఎస్.ఎస్. వేణుగోపాల్, డీఆర్‌డీఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ఎం.ఏ. సుబాబు, తహసిల్దార్ టి.రాజరాజేశ్వరి, స్వర్ణ వార్డు సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధి లో భాగంగా ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యం





### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**తాడేపల్లిగూడెం:బ్యూరో చీఫ్ మే 1నంది పత్రిక** తాడేపల్లిగూడెం పట్టణ ప్రజలకు మెరుగైన వినోద, విశ్రాంతి వసతులు కల్పించే దిశగా మున్సిపాలిటీ కీలక చర్యలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో రెండవ వార్డ్ పరిధిలో సుమారు 700 గజాల విస్తీర్ణంలో గాయత్రి మున్సిపల్ పార్కును రూ.33 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించారు. ఈ నిధులు 15వ ఆర్థిక సంఘం ద్వారా సమకూర్చబడినవి. గాయత్రి మున్సిపల్ పార్కును శుక్రవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మరియు తాడేపల్లిగూడెం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బోలిశెట్టి శ్రీనివాస్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యమని తెలిపారు. పార్కులు కేవలం వినోదానికి మాత్రమే కాకుండా, పెద్దల మానసిక ఉల్లాసానికి, పిల్లల శారీరక అభివృద్ధికి కీలక కేంద్రాలుగా మారుతున్నాయని పేర్కొన్నారు. పట్టణ ప్రజలు ప్రతిరోజూ సాయంత్రం సమయాల్లో తమ కుటుంబ సభ్యులతో కలిసి పార్కులను సందర్శించి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు.శాసనసభ్యులు బోలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ, తాడేపల్లిగూడెం పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడంలో భాగంగా రహదారులు, పార్కులు, నీటి వసతులు వంటి పలు కార్యక్రమాలు ఇప్పటికే చేపట్టామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయని హామీ ఇచ్చారు. ఈ పార్కులో పిల్లల ఆట పరికరాలు, వాకింగ్ ట్రాక్, కూర్చునే బెంచీలు, హరిత వాతావరణాన్ని పెంపొందించే మొక్కలు, లైటింగ్ సదుపాయాలు వంటి అనేక సౌకర్యాలు కల్పించబడ్డాయి. దీనివల్ల స్థానిక ప్రజలకు సౌకర్యవంతమైన విశ్రాంతి స్థలం అందుబాటులోకి వచ్చింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు, తహసిల్దార్ టి.రాజరాజేశ్వరి, వార్డు సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు..

# ప్రజా ప్రతినిధులు దాతలు సామాజిక భాగస్వాములు కలిసి పనిచేసినప్పుడే సమాజంలో మార్పు సాధ్యమవుతుంది



### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**తాడేపల్లిగూడెం బ్యూరో చీఫ్ మే 1నంది పత్రిక** "ప్రభుత్వం ఒక్కటే అన్ని కార్యక్రమాలు చేయడం సాధ్యం కాదు. ప్రజాప్రతినిధులు, దాతలు, సామాజిక భాగస్వాములు కలిసి పనిచేసినప్పుడే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుంది" అని జిల్లా కలెక్టర్ శ్రీమతి చదలవాడ నాగరాణి పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం పట్టణంలోని శాసనసభ్యుల కార్యాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన దివ్యాంగుల పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్‌తో కలిసి 40 మంది అర్హులైన దివ్యాంగులకు పింఛన్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ పింఛన్లు ఇంకా మంజూరు కాలేని అర్హులైన దివ్యాంగులను గుర్తించి, రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన "పీ-ఫోర్" కార్యక్రమ స్ఫూర్తితో, ప్రతి నెలా ఒక్కొక్కరికి రూ. 3,000 నగదు మరియు రూ. 1,000 విలువైన నిత్యావసర సరుకులు అందించేందుకు ఎమ్మెల్యే స్వంత నిధులతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పిలుపు మేరకు ఎమ్మెల్యే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దివ్యాంగులకు సహాయం చేయడం అభినందనీయమన్నారు. ఇప్పటికే నియోజకవర్గ అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్నారని చెప్పారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే నిరంతరం చురుకుగా ఉండి, అభివృద్ధి పనులపై సమీక్షలు నిర్వహిస్తూ, కొత్త పనులకు మంజూరులు సాధించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. సొంత నిధులతో సేవా కార్యక్రమాలు చేయాలంటే దాతృత్వ భావం మాత్రమే కాకుండా కుటుంబ సభ్యుల మద్దతు కూడా అవసరమని పేర్కొన్నారు. సమాజం మొత్తం కలిసి పనిచేస్తేనే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని అన్నారు. ప్రజల అభిప్రాయాలలో ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర స్థాయిలో ముందంజలో నిలవడం, ఆయన చేస్తున్న అభివృద్ధి పనులకే నిదర్శనమని పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనల మేరకు ప్రజల మధ్యకి వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడం తమ బాధ్యతగా భావిస్తున్నామన్నారు. నియోజకవర్గంలో పింఛన్లు అందని దివ్యాంగులను గుర్తించి, ప్రభుత్వం కొత్త పింఛన్లు మంజూరు చేసే వరకు తాత్కాలికంగా తమ వంతు సహాయం అందించాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. ప్రతి నెలా ఈ సహాయం నిరంతరంగా కొనసాగుతుందని, దీనివల్ల దివ్యాంగులకు కొంతైనా ఆర్థిక భరోసా కలుగుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధతో నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పనులను మంజూరు చేస్తూ, తమకు మార్గదర్శకత్వం అందిస్తున్నారని సభాముఖంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం స్పెషల్ ఆఫీసర్ జివీకే మల్లిఖార్జునరావు, తహసీల్దార్ టి.రాజ రాజేశ్వరి, మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు, టైలర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు ఆకాశపు స్వామి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మద్దాల లక్ష్మీ ప్రసన్న, స్థానిక నాయకులు అడపా ప్రసాద్, పల్లా బాబి, బొలిశెట్టి రాజేష్, కసిరెడ్డి మధులత, కిలపర్తి వెంకట్రావు, వాడపల్లి సుబ్బరాజు, ఆదిలక్ష్మి, ఎన్. సోమేశ్వరరావు, రఘు, పెద్ద సంఖ్యలో దివ్యాంగులు, తదితరులు పాల్గొన్నారు.



## జనగణన2027 కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రజల సహకారం అత్యంత అవసరం

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.



**బీమవరం బ్యూరో చీఫ్ మే 1నంది పత్రిక** మే 1 నుండి 30 వరకు నిర్వహించనున్న గృహ గణన (హౌస్ లిస్టింగ్) సర్వేను శుక్రవారం తాడేపల్లిగూడెం పట్టణంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంలో తాడేపల్లిగూడెం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ఉన్నారు. ఈ సందర్భంగా ఎన్యుమరేటర్లతో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ కలెక్టర్, ఇప్పటివరకు పూర్తి చేసిన గృహాల సంఖ్య, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, ప్రజల స్పందన వంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గృహ గణనకు సంబంధించిన జాబితాలను పరిశీలించి, ప్రతి ఇంటి వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. ముఖ్యంగా యాప్‌లో నమోదు చేసే సమాచారంలో ఎటువంటి పొరపాట్లు ఉండకూడదని, సేకరించిన డేటా నిజానిజాలను ప్రతిబింబించేలా ఉండాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, జనగణన2027 దేశ అభివృద్ధి ప్రణాళికలకు బలమైన ఆధారంగా నిలుస్తుందని తెలిపారు. గృహ గణన సర్వేలో భాగంగా ప్రతి ఇంటికి ఎన్యుమరేటర్లు వెళ్లి కుటుంబ వివరాలు, నివాస స్థితి తదితర సమాచారాన్ని సేకరిస్తారని, ప్రజలు నిజమైన మరియు పూర్తి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ సమాచారం ప్రభుత్వానికి భవిష్యత్ సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల అభివృద్ధి, వనరుల సమన్వయం వంటి అంశాల్లో కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. ఎన్యుమరేటర్లు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తూ, ప్రతి గృహాన్ని కవర్ చేయాలని కలెక్టర్ సూచించారు. సర్వే సమయంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు ఎదురైనా వెంటనే చార్జ్ ఆఫీసర్ల దృష్టికి తీసుకెళ్లాలని చెప్పారు. చార్జ్ ఆఫీసర్లు కూడా తమ పరిధిలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల పనితీరును పర్యవేక్షిస్తూ, అవసరమైన మార్గదర్శకాలు అందించడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు, తహసిల్దార్ టి.రాజరాజేశ్వరి, స్వర్ణ వార్డు సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నారు..



## జిల్లా కలెక్టర్ చొరవతో గరగపర్రు వంతెన గడ్డరు సమస్యకు తక్షణ పరిష్కారం



**బీమవరం బ్యూరో చీఫ్ మే 1నంది పత్రిక** శుక్రవారం ఉదయం తాడేపల్లిగూడెంలో నిర్వహించనున్న పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరుకావడానికి బయలుదేరిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, మార్గమధ్యంలో గరగపర్రు వంతెన వద్ద ఆర్టీసీ బస్సు నిలిచివుండటాన్ని గమనించారు. ప్రజల రాకపోకలకు అంతరాయం కలుగుతుందనే ఉద్దేశంతో వెంటనే తన వాహనాన్ని ఆపించి సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని ప్రత్యక్షంగా సమీక్షించారు. పరిశీలనలో భాగంగా, వంతెనపై భారీ లోడుతో వెళ్లే వాహనాలను నిరోధించేందుకు ఏర్పాటు చేసిన గడ్డరు (స్పీడ్ బ్రేకర్) సరైన ప్రమాణాలతో లేకపోవడం వల్ల బస్సులు, లారీలు వంటి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతున్నట్లు గుర్తించారు. గడ్డరు తక్కువ ఎత్తులో ఉండడం మరియు సరైన ఆకృతిలో లేకపోవడం వల్ల వాహనాలు సాఫీగా ప్రయాణించలేకపోవడం గమనార్హం. ఈ కారణంగా ఆర్టీసీ బస్సు అక్కడే నిలిచిపోయినట్లు అధికారులకు తెలియజేశారు. దీనిపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందిస్తూ సంబంధిత ఆర్ అండ్ బి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గడ్డరును వెంటనే సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా సవరించి, బస్సులు మరియు లారీలు సులభంగా రాకపోకలు సాగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైతే గడ్డరును తొలగించి తిరిగి సక్రమంగా ఏర్పాటు చేయాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, వంతెనలు మరియు ప్రధాన రహదారులపై ఏర్పాటు చేసే గడ్డరులు భారత రోడ్డు భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.

## నరసాపురం పట్టణ పరిధిలో డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారానికి చర్యలు వేగవంతం చేయాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

**బీమవరం బ్యూరో చీఫ్ మే 1నంది పత్రిక** మాధవాయిపాలెం ప్రాంతంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ స్థలాన్ని శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక పరిస్థితులు, భౌగోళిక అనుకూలతలు, ప్రజలకు కలిగే ప్రభావం వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. అనంతరం ఏటిగట్టు స్మశానం సమీపంలోని పాత డంపింగ్ యార్డ్‌ను కూడా పరిశీలించి, ప్రస్తుతం ఉన్న సమస్యలు, నిర్వహణలో లోపాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. డంపింగ్ యార్డ్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. తదుపరి, రెవెన్యూ డివిజన్ అధికారి, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్‌లతో సమావేశమై డంపింగ్ యార్డ్‌కు సంబంధించి పరిపాలనా, సాంకేతిక అంశాలపై చర్చించారు. సమన్వయంతో పని చేసి త్వరితగతిన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. అలాగే సీతారాంపురం సచివాలయంలో నిర్వహించిన సమావేశంలో జూన్ నెలలో పంపిణీ చేయనున్న పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీపై సమగ్ర సమీక్ష చేశారు. ఈ సందర్భంగా వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు, సచివాలయ సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందజేశారు. లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా పంపిణీ చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో జాయింట్ కలెక్టర్ వెంట రెవెన్యూ డివిజన్ అధికారి దాసిరాజు, తహసీల్దార్ ఐతం సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ ఆర్.వెంకటరామిరెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.



# స్వయం ఉపాధి రంగాల ద్వారా యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు





## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ మే 1నంది పత్రిక** జిల్లాలో స్వయం ఉపాధి, పారిశ్రామిక రంగాల అభివృద్ధి ద్వారా యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. మరింత మంది యువత వినూత్న ఆలోచనలతో స్వయం ఉపాధి రంగాల్లోకి రావాలని ఆమె పిలుపునిచ్చారు. తాడేపల్లిగూడెం రూరల్ మండలం కొండ్రుప్రోలు గ్రామంలో ఏహెచ్ఐడీఎఫ్ పథకం కింద రూ.6 కోట్ల వ్యయంతో యువ పారిశ్రామికవేత్త తాడిచెర్ల గణేష్ స్థాపించిన "రైజ్ ఇండియా ఫార్మాస్యూటికల్స్" సంస్థను శుక్రవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ సంయుక్తంగా సందర్శించారు. ఈ పరిశ్రమకు భారత ప్రభుత్వం పశుసంవర్ధక మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి (ఎ హెచ్ ఐ డిఎఫ్ ) ద్వారా రుణ సహాయం అందించబడింది. పశుపోషణ రంగాన్ని బలోపేతం చేయడం, పశువులకు అవసరమైన ఔషధాల తయారీని ప్రోత్సహించడం ఈ సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. సందర్శన సందర్భంగా కంపెనీలోని వివిధ విభాగాలను, ఔషధాల తయారీ విధానాన్ని సమగ్రంగా పరిశీలించారు. సంస్థ స్థాపనకు దారితీసిన ఆలోచన, ఎదురైన సవాళ్లు, ప్రస్తుతం కల్పిస్తున్న ఉపాధి అవకాశాలపై యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సంస్థ ద్వారా సుమారు 30 మంది యువతకు ఉపాధి కల్పించడం అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, పరిశ్రమల స్థాపన ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. యువత ప్రభుత్వ ఉద్యోగాలపై మాత్రమే ఆధారపడకుండా స్వయం ఉపాధి, పారిశ్రామిక రంగాల వైపు దృష్టి సారించాలని సూచించారు. వినూత్న ఆలోచనలు, కృషి, పట్టుదలతో ముందుకు సాగితే విజయాన్ని సాధించవచ్చని తెలిపారు. ఒక పరిశ్రమ స్థాపన ద్వారా వ్యక్తిగతంగా ఎదగడమే కాకుండా, సమాజానికి కూడా ఉపాధి అవకాశాలు కల్పించే స్థాయికి చేరుకోవచ్చని చెప్పారు. సమాజం ఆర్థికంగా బలపడాలంటే యువత వ్యాపార రంగాల్లో చైతన్యవంతంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. పరిశ్రమలు స్థాపించాలనుకునే యువ పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ సహకారం అందించేందుకు సిద్ధంగా ఉందని, ముఖ్యంగా ఎ హెచ్ ఐ డిఎఫ్ వంటి పథకాల ద్వారా ఆర్థిక సాయం పొందవచ్చని వివరించారు. పశుసంవర్ధక రంగంలో ఆధునిక సాంకేతికత వినియోగం ద్వారా మరిన్ని అవకాశాలను సృష్టించుకోవాలని సూచించారు. అలాగే, ఈ పరిశ్రమకు అవసరమైన అన్ని ప్రభుత్వ సహాయ సహకారాలు అందించనున్నట్లు హామీ ఇచ్చారు. సంస్థ ఉత్పత్తులను వివిధ ఆక్వా ఎగ్జిబిషన్లలో ప్రదర్శించి మార్కెట్ విస్తరణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, డీఆర్డీఏ పిడి ఎం ఎస్ ఎస్ వేణుగోపాల్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఆర్.కోటి లింగరాజు, యువ పారిశ్రామికవేత్త "రైజ్ ఇండియా ఫార్మాస్యూటికల్స్" సంస్థ యజమాని తాడిచెర్ల గణేష్, పరిశ్రమల శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు..

# కాట్రపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం.



**కేసముద్రం, మే 01(నంది పత్రిక):**కాట్రపల్లి గ్రామంలో శుక్రవారం పీఏసీఎస్ దన్నసరి ఆధ్వర్యంలో వడ్ల ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలు పాటించి ప్రభుత్వ మద్దతు ధర పొందేలా వినియోగించుకోవాలని సర్పంచ్ ఎదురబోయిన సూరయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దశ్రు నాయక్, పిఏసిఎస్ ధన్నసరి సిఈఓ గోపాల మల్లారెడ్డి లు రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చాగంటి యాదగిరి, గ్రామ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్వాయి వెంకట్ రెడ్డి, సిరికొండ మల్లయ్య, జల్లే ఏకాంబరం, పుట్ట ప్రభాకర్, జల్లె ఏలియా, ఇన్చార్జి జల్లె మహేష్, ట్యాబ్ ఆపరేటర్ బానోతు అర్జున్, హమాలీలు, రైతులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ కుమారుడి పుట్టిన రోజు వేడుకలు



**కేసముద్రం, మే 01(నంది పత్రిక):**మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ కుమారుడు బానోత్ సూర్యచంద్ర జన్మదిన సందర్భంగా శుక్రవారం బిఆర్ఎస్ మండల కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ లోని కార్మికులకు అరటి పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు మొహమ్మద్ నజీర్ అహ్మద్, మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఊకంటి యాకూబ్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు జాటోత్ హరి నాయక్, మున్సిపల్ వార్డు కౌన్సిలర్ లు ఆగే రాము, వినయ్ రెడ్డి, దూడపాక కృష్ణ, మాజీ ఎంపీటీసీ కొమ్ము రాహుల్, మండల నాయకుడు గుగులోత్ సునీల్ కుమార్, పోలేపాక వెంకన్న, భానోత్ వెంకన్న, గణేష్, యూత్ నాయకులు సొలోమోన్, తరుణ్, సాయి, వాగ్య నాయక్, భూక్య సాయి తదితరులు పాల్గొన్నారు.

# వేసవి విజ్ఞాన శిబిరం కార్యాచరణ ప్రణాళిక నిర్వహణ.

## జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి.



**భీమవరం బ్యూరో చీఫ్ మే 1నంది పత్రిక** వేసవి విజ్ఞాన శిబిరాలలో నిర్వహించే క్రీడలు, పుస్తక పఠనము వంటి శిక్షణ పొంది విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకొని, ఉత్తమ పౌరులుగా ఎదగాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు శుక్రవారం పౌర గ్రంథాలయ శాఖ, విద్యాశాఖ, బీసీ సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖల అధికారులతో వేసవి విజ్ఞాన శిబిరాలు నిర్వహణ కార్యక్రమం పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పౌర గ్రంధాలయ శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 28వ తేదీ నుంచి జూన్ 6వ తేదీ వరకు వేసవి శిబిరాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లాలోని 31 గ్రంథాలయ సంస్థలలో విద్యార్థుల కోసం నిర్వహించే సమ్మర్ క్యాంపులో పుస్తక పఠనం, చిత్రలేఖ, స్పోకెన్ ఇంగ్లీష్, యోగ, జనరల్ నాలెడ్జ్ బోధన, చెస్, క్యాలమ్స్, ఆరోగ్యం మరియు పరిశుభ్రత వంటి కార్యక్రమాలను రిసోర్స్ పర్సన్స్ ద్వారా బోధించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థుల ప్రతిభ సృజనాత్మకత మరియు శారీరక, మానసిక వికాసానికి దోహదపడే రీతిలో సమ్మర్ క్యాంపు ఏర్పాటు చేయడమైనదని అన్నారు. ఇటువంటి కార్యక్రమాల్లో విద్యార్థులు శిక్షణ పొందితే మంచి నడవడిక, తెలివితేటలు పెరిగి కెరియర్లో సాధించబోయే విజయాలకు బాసటగా నిలుస్తుందని అన్నారు. క్యాంపుల నిర్వహణ విద్యార్థులలో అవగాహన కల్పించే విధంగా వాలంటీర్లు, ఎంపీడీవోలు, ఎంఈఓ లు ప్రచారం చేయాలని అధికారులకు సూచించారు. ఎవరైనా దాతలు లైబ్రరీ పుస్తకాలు ఇవ్వదలిస్తే వాటిని సంబంధిత రిజిస్టర్ నందు నమోదు చేసి అప్పగించవచ్చని తెలిపారు. సమ్మర్ క్యాంపులో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు త్రాగునీరు, బిస్కెట్లు పంపిణీకి దాతల ద్వారా అందించవచ్చని అన్నారు. ఇటువంటి క్యాంపులను విద్యార్థులు సద్వినియోగం చేసుకునే విధంగా తల్లిదండ్రులు తమ పిల్లలను వెంటబెట్టుకొని శిక్షణ ఇప్పించవలసినదిగా కోరారు. కార్యక్రమం అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణ, జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ సంయుక్తంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారిచే ముద్రించిన క్రీడల సమ్మర్ క్యాంపు పోస్టరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వేసవి విడిది సందర్భంగా విద్యార్థులు, యువతకు ఆనందం కలిగించే విధంగా పశ్చిమగోదావరి జిల్లా లో మే 1నుంచి 31 వరకు ప్రతి మండలంలో క్రీడల సమ్మర్ క్యాంపును నిర్వహించడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ అన్నారు. విద్యార్థులు, యువత ప్రతి ఒక్కరూ పాలుపంచుకొని క్రీడల పట్ల ఆసక్తిని కనపరచాలని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవలసినదిగా తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల గ్రంథాలయ సంస్థల కార్యదర్శి ఎం.శేఖర్ బాబు, జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, బిసి సంక్షేమ శాఖ అధికారి సూరిబాబు, జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి ఎస్.వి. అరుణ కుమారి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి పుష్ప రాణి, గ్రంథాలయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారత కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు



**కేసముద్రం, మే 01(నంది పత్రిక):**కేసముద్రం మండల కేంద్రంలో శుక్రవారం భారత కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో 140వ మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలో అంబేద్కర్ సెంటర్ నుండి మార్కెట్ వరకు ర్యాలీ నిర్వహించారు. మార్కెట్ సెంటర్లో హమాలి కార్మికుల జెండా గద్దెపై హమాలీ యూనియన్ అధ్యక్షులు బండి రాజు, మిల్ డ్రైవర్ యూనియన్ జండా గద్దపై అధ్యక్షులు ఎస్.కె రహిమాన్, చిరు వ్యాపారుల సంఘం జెండాగద్దెపై అధ్యక్షులు పానుగంటి సుధాకర్ లు జెండాలు ఆవిష్కరించారు. భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు కేసముద్రం ఏరియా కమిటీ అధ్యక్షులు బట్టమేకల రాజు అధ్యక్షతన ఏరియా కమిటీ కార్యదర్శి ఎండి మదర్, ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు పిన్నోజు చంద్రమౌళి లు మాట్లాడుతూ 1886న అమెరికాలోని చికాగో నగరంలో కార్మికుల హక్కులకై 8 గంటల పని దినాల కోసం ఉద్యమించి పోరాడి సాధించిన రోజు మేడే. ఈ సందర్భంగా జరిగిన పోరాటంలో అనేకమంది కార్మికులు చనిపోగా కొంతమంది క్షతగాత్రులు అయినప్పటికీ మొక్కవోని ధైర్యంతో సమ్మె చేసి ఎనిమిది గంటల పని దినాన్ని సాధించిన రోజు. ఆ రోజు చనిపోయిన కార్మికుల రక్తంతో తడిసిన జెండానే ఈ ఎర్రజెండా అని అన్నారు. కేసముద్రం మండలం బిచ్చ నాయక్ తండా పరిధిలోని ఫారెస్ట్ లో ఉపాధి హామీ కార్మికులతో మేడే జెండాను సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేసముద్రం ఇనుగుర్తి సంయుక్త మండలాల సబ్ డివిజన్ నాయకులు బట్టు నాగేశ్వరరావు జెండా ఆవిష్కరణ చేయగా అనంతరం సబ్ డివిజన్ నాయకులు బట్టు వెంకన్న అధ్యక్షతన శివారపు శ్రీధర్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మిల్ డ్రైవర్ యూనియన్ నాయకులు ఎస్కే హబీబ్, ఎస్ కే యాకూబ్ పాషా, రావాడ శ్రీనివాస్, యనమల మహేష్, కొంగరి శ్రీను, బొల్లోజు వెంకన్న నవీన్, హమాలి యూనియన్ కేసముద్రం ఏరియా కమిటీ కార్యదర్శి బండారి వెంకన్న, వాంకుడోత్ లాలు, చిట్ల సంజీవ, యాకయ్య, శ్రీనివాస్ రెడ్డి, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో కార్మిక చట్టాలను కాపాడుకుందాం.




**కేసముద్రం, మే 01(నంది పత్రిక):**మేడే స్ఫూర్తితో కార్మిక చట్టాలను కాపాడుకుందామని ఏఐటీయూసీ మండల కార్యదర్శి మంద భాస్కర్, సిపిఐ మండల కన్వీనర్ చొప్పరి శేఖర్ అన్నారు. శుక్రవారం కేసముద్రం మున్సిపల్ కేంద్రంలో ఏఐటీయూసీ, సిపిఐ ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించి, పలుచోట్ల ఎర్రజెండాలను ఎగురవేసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ సర్కార్ కులాల పేరుతో, మతాల పేరుతో, దేశంలో అరాచక పాలన కొనసాగిస్తుందన్నారు. 99 శాతం ఉన్న పేద బడుగు బలహీన వర్గాల ప్రజలను పట్టించుకోకుండా ధనవంతులకు వత్తాసు పలుకుతుందన్నారు. అందులో భాగంగానే అనేక సంవత్సరాలు కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా విభజించి కార్మికుల శ్రమను దోచుకుంటుందన్నారు. ఈ లేబర్ కోడ్ల వలన కార్మికులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని, ఇప్పటికే బీజేపీ పాలిత రాష్ట్రాలలో ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలుగా పెంచుతూ కార్మికుల యొక్క పోరాటాన్ని కేంద్ర బిజెపి సర్కార్ అవమానపరచిందన్నారు. మేడే పోరాట స్ఫూర్తితో కార్మిక చట్టాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వడ్డేబోయిన లక్ష్మీ నరసయ్య, దాసరి సాయిలు, నల్గొండ వెంకన్న, రాజబోయిన శ్రీను, వేల్పుగొండ ఏలియా, కట్కూరి శ్రావణ్, నగేష్, కైక, వీరు నాయక్, జన్ను రాజేందర్, లింగాల శ్రీను, లైసెట్టి భాస్కర్, ఉప్పలయ్య, వెంకన్న, జిలాని, రాజు, తాటికాయల యాకయ్య, సామనపల్లి ప్రవీణ్, కుక్కమూడి బాబు, జన్ను చంటి, భూక్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కనెక్టింగ్ ఫ్లైట్ మిస్ అయినా నష్టం లేదు..

విమాన ప్రయాణాల్లో కనెక్టింగ్ ఫ్లైట్ మిస్ అవ్వడం అనేది చాలా మందికి ఎదురయ్యే ఒక పెద్ద ఆందోళన. అయితే, ఒక ముఖ్యమైన నిబంధన గురించి తెలుసుకుంటే ఈ సమస్య నుంచి సులభంగా బయటపడవచ్చు. మీ ప్రయాణం మొత్తం ఒకే టికెట్‌పై (ఒకే ృాచీ= నంబర్‌తో) బుక్ చేసినప్పుడు, మీ ప్రమేయం లేకుండా ఫ్లైట్ మిస్ అయితే ఎయిర్‌లైన్ సంస్థదే పూర్తి బాధ్యత. మీరు ప్రయాణిస్తున్న విమానం ఆలస్యం కావడం, ఇమ్మిగ్రేషన్ లేదా సెక్యూరిటీ క్యూలలో ఎక్కువ సమయం పట్టడం వంటి కారణాల వల్ల కనెక్టింగ్ ఫ్లైట్ అందుకోలేకపోతే, సదరు విమానయాన సంస్థ మీకు ఉచితంగా తర్వాతి ఫ్లైట్‌లో టికెట్ బుక్ చేయాలి.

# కల్వలలో ఘనంగా మేడే వేడుకలు.



**కేసముద్రం, మే 01(నంది పత్రిక):**140వ మేడే వేడుకలు మండలంలోని కల్వల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. సిపిఐ గ్రామ శాఖతో పాటు భవన నిర్మాణ కార్మిక, హమాలి కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో సిపిఐ గ్రామ శాఖ తరుపున తాడబోయిన శ్రీశైలం, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు చెక్కల కట్టయ్య, హమాలి కార్మిక సంఘం అధ్యక్షుడు కందిపాటి విజేందర్ లు ఆయా జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్మికులకు ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ అసంఘటిత రంగంలో పని చేస్తున్న ప్రతి ఒక్క కార్మికునికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అందజేయాలని, ఐక్యతతో హక్కులను సాధించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలని, హక్కుల సాధనకు ఎర్రజెండా అండగా ఉంటుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు మోడెం వెంకటేశ్వర్లు, సుంకరి వెంకన్న, భవన నిర్మాణ, హమాలి కార్మికులు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ట్రంప్‌ను 'చిన్నారుల హంతకుడు'గా అభివర్ణించిన ఇరాన్

పశ్చిమాసియాలో కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతున్నప్పటికీ, ఇరాన్, అమెరికా మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరింది. ఇరాన్ అధ్యక్ష కార్యాలయానికి చెందిన ఉన్నతాధికారి సయ్యద్ మెహదీ తబాతబాయి.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను 'పిల్లల హంతకుడు' (ఎష్ట్రఅశ్రీ-ఎఅశ్రీశ్రీవతీ) అని సంబోధిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికా వెంటనే తమకు నష్టపరిహారం చెల్లించి, ఈ ప్రాంతం విడిచి వెళ్లిపోవాలని ఆయన డిమాండ్ చేశారు.



## కిడ్నీలో రాళ్లా? నీళ్లు తాగితే సరిపోదు!

కిడ్నీలో రాళ్ల సమస్యను నివారించడానికి ఎక్కువగా నీళ్లు తాగాలనేది చాలా కాలంగా ఉన్న నమ్మకం. కానీ, ఇది మాత్రమే సరిపోదని ప్రఖ్యాత వైద్య పత్రిక 'ది లాన్సెట్'లో ప్రచురితమైన ఒక తాజా అధ్యయనం స్పష్టం చేస్తోంది. కేవలం నీళ్లు తాగడం కిడ్నీ రాళ్లను నివారించడానికి ఒక దివ్యౌషధం కాదని, దీనికి సమగ్రమైన విధానం అవసరమని ఈ నివేదిక తేల్చి చెప్పింది. గతంలో కిడ్నీలో రాళ్ల సమస్యను ఎదుర్కొన్న 1,600 మందిపై జరిపిన ఈ అధ్యయనం ప్రకారం, కేవలం ద్రవాలు ఎక్కువగా తీసుకోవడం వల్ల రాళ్లు మళ్లీ ఏర్పడటంలో పెద్దగా తగ్గుదల కనిపించలేదు. నీళ్లు తాగడంపై దృష్టి పెట్టడం కన్నా, రోజుకు కనీసం 2.5 లీటర్ల మూత్రం విసర్జించేలా చూసుకోవడం ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు.

# ఢిల్లీ పాలనలో ఆప్ చెరగని ముద్ర!

ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ఏడుగురు రాజ్యసభ సభ్యులు భారతీయ జనతా పార్టీలోకి ఫిరాయించడం మూడు రకాల ప్రతిస్పందనలను పురిగొల్పింది. మొదటిది ఫిరాయింపుదారులపై ఏహ్యత. వారు సిగ్గూ శరమూ లేని అవకాశవాదులు అనే ఈసడింపు బాగా వ్యక్తమయింది. రెండోది ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌ను తప్పుపట్టడం. పార్టీలో సర్వాధినేతగా వెలిగిపోయేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారని, అందులో భాగంగానే వ్యక్తిపూజను ప్రోత్సహిస్తున్నారని, తత్కారణంగా సమర్థులైన పలువురు నాయకులు ఆప్ నుంచి వెళ్లిపోవలసి వచ్చిందనే విమర్శలు వెల్లువెత్తాయి. మూడోది వివేచనాపరులైన హిందూత్వ వ్యతిరేకులు ఎవరూ అసలు ఆప్‌కు ఓటు వేయరనే అనే వాదనను ముందుకు తీసుకువచ్చింది. ఆప్ ఆవిర్భావానికి దారితీసిన అవినీతి నిర్మూలనా ఉద్యమం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మద్దతుతోనే జరిగినందున ఆప్‌ను సమర్థించడమేమిటని ఆ వాదన చేస్తున్నవారు ప్రశ్నిస్తున్నారు. అరవింద్ కేజ్రీవాల్ పదే పదే తానూ హిందూ మతస్థుడినేనని బహిరంగంగా చాటుకోవడాన్ని కూడా వారు ప్రశ్నిస్తున్నారు. మత వివక్షకు వ్యతిరేకంగా ఢిల్లీలోని షహీన్‌బాగ్‌లో రోజుల తరబడి శాంతియుతంగా నిరసన తెలిపిన మహిళలకు.. కేజ్రీవాల్ సంఘీభావం తెలుపకపోవడాన్ని కూడా పలువురు ఆక్షేపించారు. ఈ విమర్శలు అన్నిటిలోనూ సమంజసత్వమున్నది, సందేహం లేదు. నైతిక విశ్వాసాలు, భావజాల నిబద్ధతతో కాకుండా ఆర్థిక ప్రలోభాలు, అవినీతి ఆరోపణలపై సంభావ్య దర్యాప్తులకు భయపడే ఈ ఫిరాయింపులు జరిగాయనేది స్పష్టం. ఆప్ విపత్కర పరిస్థితి ఈ వ్యాస రచయితకు ఒక విధమైన విచారాన్ని కలిగిస్తోంది. ఆలోచనాత్మకమైన విచారమది. ఆప్ తన పదమూడు సంవత్సరాలకు పైగా అస్తిత్వంలో భారత ప్రజాస్వామ్యాన్ని ప్రగాఢం చేసే మేలు పనులు కొన్ని చేసింది. ఇది విస్మరించకూడని వాస్తవం. ఆప్‌ను ప్రశంసించేందుకు మరొక ప్రముఖ కారణం కూడా ఉన్నది. ఢిల్లీలో అధికారంలో ఉండగా పాలనా వ్యవహారాలలో ఆ పార్టీ ప్రభుత్వం అమలుపరచిన సంస్కరణలు. పాఠశాల విద్యలో ఆ ప్రభుత్వం తీసుకువచ్చిన మార్పులను నేను ప్రత్యేకంగా ప్రస్తావించదలిచాను. 2015లో ఆప్ అధికారంలోకి వచ్చిన వెంటనే పాఠశాల విద్యారంగానికి నిధుల కేటాయింపును ఇతోధికంగా పెంచింది. ప్రభుత్వ పాఠశాలలోని సదుపాయాలను మెరుగుపరిచేందుకు పూనుకుంది. కొత్త పాఠశాలల నేర్పాటు చేసింది. ఉన్న పాఠశాలలకు కొత్త భవనాలు నిర్మించింది. తరగతి గదుల్లో బోధనా సదుపాయాలను నవీకరణ చేసింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సహేతుకంగా మరిన్ని అధికారాలు కల్పించింది. వారు తమ విచక్షణ ప్రకారం వినియోగించేందుకు నిధులు సమకూర్చింది. విద్యాశాఖ అధికారులపై ఆధారపడకుండా స్వతంత్రంగా వ్యవహరించే వెసులుబాటును ప్రధానోపాధ్యాయులకు కల్పించింది.ప్రభుత్వ పాఠశాలలకు మరింత స్వతంత్ర ప్రతిపత్తిని సమకూర్చడంతో పాటు అభ్యసన ఫలితాలు బాగా మెరుగుపడేలా ఉపాధ్యాయులకు ప్రేరణ కలిగించడమే ఆప్ ప్రభుత్వ విద్యా సంస్కరణల లక్ష్యం. 'బాల బాలికలందరికీ పఠనం, లేఖనం, అంకగణితంలో గట్టి పునాదులు నిర్మించడమే లక్ష్యంగా బోధనా కార్యక్రమాలను రూపొందించారని' యామినీ అయ్యర్ తన పరిశోధనా గ్రంథం 'హవంంశీఅం అఅ శ్ఘ్వ ఝుజుఝుఎఠ్‌ఎ టతీశీఎ ఐవశ్రీష్ఠ్రఱ'ం ాఎష్ట్రశీశీశ్రీం' లో రాశారు. ఈ లక్ష్యాలను సాధించేందుకు బాలల అభ్యసన స్థాయిని బట్టి తరగతులను మూడు విధాలుగా పునర్వ్యవస్థీకరించారు. కొత్తగా రూపొందించిన బోధనా కార్యక్రమాలను అమలుపరిచేందుకు మెంటార్ టీచర్లు అనే కొత్త ఉపాధ్యాయులను ప్రత్యేకంగా ఎంపిక చేసి నియమించారు. వేసవి సెలవుల్లో బాలలకు పుస్తక పఠన మేళాలు నిర్వహించారు. కొత్త పాఠ్య పుస్తకాలను రూపొందించారు. జీవిత సత్యాలను బోధించే కథల ఆధారిత 'హ్యాపీనెస్ కరిక్యులమ్'ను రూపొందించి అమలుపరిచారు. ఈ పాఠాలపై విద్యార్థుల సామూహిక చర్చలను ప్రోత్సహించారు. ఆప్ అధికారంలోకి వచ్చిననాటికి ఢిల్లీలో ప్రభుత్వ పాఠశాల విద్యారంగం పూర్తిగా భ్రష్టు పట్టిపోయి ఉందని, అయినా దానిని కొత్త దిశలో మెరుగ్గా ముందుకు నడిపించడంలో ఆప్ సర్కార్ సఫలమైందని యామిని ప్రశంసించారు. ఈ సంస్కరణల సాఫల్యానికి ప్రధాన కారకుడు విద్యామంత్రి మనీష్ సిసోడియా. విద్యారంగంపై సిసోడియా దృక్పథంలో నాలుగు విశిష్ట గుణాలు ఉన్నాయని ఆయనతో కలిసి పనిచేసిన విద్యావేత్త ఒకరు నాకు చెప్పారు. వాటిలో మొదటిది ఉపాధ్యాయుల పట్ల గౌరవ భావం; బోధనా వృత్తి ప్రాముఖ్యత, పవిత్రత పట్ల సంపూర్ణ అవగాహన. రెండోది పాఠశాలలు, తల్లిదండ్రుల మధ్య ప్రగాఢ సంబంధాలను పెంపొందించేందుకు సిసోడియా ఇచ్చిన అగ్ర ప్రాధాన్యం. మూడోది బాలల అభ్యసనంపై దృష్టిని కేంద్రీకరించాలని పాఠశాలలను ప్రేరేపించడం. చదువులో వెనుకబడినవారికి అవకాశాలు కల్పించి వారి ఎదుగుదలకు తోడ్పడాలని ఉపాధ్యాయులకు పదే పదే చెప్పేవారు. నాల్గవది పాఠ్య ప్రణాళికలను, సమస్త విద్యా బోధన ప్రక్రియను మానవతా దృక్కోణంలో రూపొందించేందుకు సిసోడియా నిరంతర కృషి. విద్య పట్ల ఆయన దృక్పథం ప్రజా కేంద్రితమైనది. పాఠశాల వ్యవస్థతో ప్రమేయమున్న ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, బాలల శ్రేయస్సుకు అగ్ర ప్రాధాన్యమిచ్చేది.సిసోడియాలోని మరొక విలక్షణతను కూడా నేను ప్రస్తావించదలుచుకున్నాను. అది: వినయశీల ఉత్సుకత. విద్వజ్ఞులు, విద్యారంగంలో కృషి చేస్తున్న ఎన్జీఓలు చెప్పే విషయాలను శ్రద్ధగా విని, పరిస్థితులను మెరుగుపరిచేందుకు వారి సలహాలు తీసుకుని పాటించడమనేది మన రాజకీయవేత్తలలో చాలా అరుదు. ఇటువంటి విశిష్ట గుణం సిసోడియాలో ఉన్నది. ఆయన అందరికీ అందుబాటులో ఉంటారు. ఎటువంటి భేషజాలకు పోకుండా ఎదుటివారు చెప్పేది శ్రద్ధగా వింటారు. తగిన రీతిలో నిర్ణయాలు తీసుకుంటారు. సిసోడియా క్రమబద్ధంగా పాఠశాలలను సందర్శిస్తూ ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశాలను నిర్వహించేవారు. మరీ ముఖ్యమైన విషయమేమిటంటే విద్యా వ్యాసంగాలపై అభిరుచి ఉండి, విద్యారంగ పరిస్థితులను మెరుగుపరచడంపై నిబద్ధత ఉన్న అధికారుల బృందం నొకదాన్ని ఆయన సమీకరించారు.

దురదృష్టవశాత్తు 2020 తరువాత ఈ విద్యా సంస్కరణల పురోగతి కుంటుపడింది. కోవిడ్ ఉపద్రవం ఇందుకొక పాక్షిక కారణం కాగా, ఆ ఏడాది ఆప్ ప్రభుత్వానికి ఢిల్లీ ప్రజలు మళ్లీ అధికారం అప్పగించడంతో ఆ సర్కార్‌పై కేంద్రం వ్యతిరేకత మరింత తీవ్రమయింది. పాఠశాలలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంలో విద్యామంత్రితో కలిసి ప్రశస్త కృషిచేసిన పీడబ్ల్యూడీ మంత్రి సత్యేంద్ర జైన్‌ను 2022లో అరెస్ట్ చేశారు. 2023లో సిసోడియా సైతం జైలుకు వెళ్లారు; 2024లో ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌నే అరెస్ట్ చేసి జైలులో నిర్బంధించారు. ఆప్ పట్ల కేంద్ర ప్రభుత్వ రాజకీయ శత్రుత్వం, కక్షసాధింపు వైఖరి కారణంగానే ఈ పరిణామాలు సంభవించాయి. ఫలితంగా, భ్రష్టుపట్టిన ప్రభుత్వ విద్యా వ్యవస్థను మౌలికంగా మెరుగుపరిచేందుకు ఆప్ సర్కార్ చేపట్టిన దార్శనిక విద్యా సంస్కరణలు మందగించాయి. అధికారంలో ఉన్నప్పుడు ప్రజారోగ్య సదుపాయాలను గణనీయంగా మెరుగుపరిచేందుకు ఆప్ ప్రశస్త కృషి చేసింది. 2019లో ఢిల్లీ ఐఐటీ పరిశోధకుల బృందం నివేదిక ఒకటి ఇలా పేర్కొంది: 'ఆప్ సర్కార్ నెలకొల్పిన మొహల్లా క్లినిక్‌లు మంచి ఫలితాలనిస్తున్నాయి. ప్రాథమిక ఆరోగ్య భద్రతా సదుపాయాలు అందుబాటులో ఉండడంతో పాటు వ్యయాలు.. కాయకష్టంపై బతికే సామాన్య పౌరులు భరించదగిన స్థాయిలో ఉంటున్నాయి. పట్టణ పౌర సదుపాయాలు అధ్వానంగా ఉన్న ప్రాంతాలలో ఈ క్లినిక్‌లను నెలకొల్పడం వల్ల ఆరోగ్యసేవలను చాలా సమీపంలో సత్వరమే పొందడం పేదలకు సాధ్యమవుతోంది.'కేంద్ర ప్రభుత్వ నిర్విరామ వ్యతిరేకత నడుమ ఆప్ సర్కార్ ఆరోగ్య భద్రత, విద్యా రంగాలలో సంస్కరణలను అమలుపరిచింది. పంజాబ్‌లో ఆప్ అధికారానికి వచ్చిన పిమ్మట ఈ వ్యతిరేకత మరింత తీవ్రమయింది. ఆప్ ఎదుగుదలను అదుపు చేయకపోతే ఉత్తరాది రాష్ట్రాలలో తమ ప్రాబల్యానికి ఆ పార్టీ అవరోధమవుతుందని బీజేపీ భయపడింది. ఆ కారణంగానే ఆప్ అగ్ర నాయకులను అరెస్ట్ చేసి, వారిని అప్రతిష్ఠ పాలు చేసేందుకు పూనుకున్నది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికలు జరిగిన ఏ రాష్ట్రంలోనూ ఆప్ పోటీదారుగా లేదు. ప్రధాన పోటీదారుల్లో ఒకటైన బీజేపీ హిందూ స్వాభిమానం, అధికారంలోకి వస్తే తాము అమలుపరిచే నగదు సహాయక పథకాల గురించి మాట్లాడింది. బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్,

తమిళనాడులో డీఎంకెలు బెంగాలీల, తమిళుల ఆత్మగౌరవం, నగదు పంపిణీ రూపేణా సమకూర్చే సంక్షేమ పథకాల గురించి మాట్లాడాయి. ఎన్నికల ప్రచారంలో ఈ పార్టీలు ఎక్కడా పాఠశాల విద్యా వసతుల మెరుగుదల, ఆరోగ్య భద్రతా సదుపాయాల గురించి మాట్లాడనే లేదు. ప్రజలకు దీర్ఘకాలిక సుఖసంతోషాలను ఖాయం చేసేవి ఏమిటి? తక్షణ ఖర్చులకు ఒక వేయి రూపాయలు ఉదారంగా అందుబాటులో ఉంచడం లేదా మరొకరి ధార్మిక విశ్వాసాలను తక్కువ చేస్తూ సొంత మతాన్ని కీర్తించుకోవడమా?! వాటి కంటే బాలల భావి జీవితానికి దృఢమైన పునాదులు వేసే ప్రశస్త పాఠశాలలు, ఆరోగ్యానికి భద్రత కల్పించే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలే చాలా చాలా ముఖ్యం కాదూ?

# ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ.

## జూబ్లీహిల్స్ ఏసీపీ ముందు హాజరైన కాంగ్రెస్ నేత రావుల మురళి.



**కేసముద్రం, మే 01(నంది పత్రిక):**గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రంలో పెను సంచలనం సృష్టించిన అక్రమ ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణలో భాగంగా శుక్రవారం కేసముద్రం మండల కేంద్రం మహబూబాబాద్ జిల్లాకు చెందిన కీలక కాంగ్రెస్ నాయకుడు, జిల్లా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ సభ్యుడు రావుల మురళికి జూబ్లీహిల్స్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ నోటీసులు జారీ చేయగా శుక్రవారం విచారణాధికారుల ముందు హాజరయ్యారు.

**కేసు మరియు విచారణ వివరాలు:** హైదరాబాద్ లోని పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైం నంబర్.243/2024 యు/ఎస్ 166, 409, 427, 201, 120(బి) ఆర్/డబ్ల్యు 34 ఐపిసి సెక్షన్.3 ప్రజా ఆస్తి చట్టం 1985 మరియు సెక్షన్.65, 66, 70 ఆఫ్ ఐటి యాక్ట్ 2000 కేసులో విచారణను పోలీసులు వేగవంతం చేశారు. ఈ విచారణలో భాగంగా, రావుల మురళి హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో అధికారుల ఎదుట హాజరై తన వాంగ్మూలాన్ని సమర్పించారు. తెలంగాణ ప్రభుత్వ మాజీ రాజకీయ సలహాదారు, ప్రస్తుత రాజ్యసభ సభ్యులు వేం.నరేందర్ రెడ్డికి ప్రధాన అనుచరుడైన రావుల మురళికి సిట్ నోటీసులు జారీ చేయడంతో, ఆయన జూబ్లీహిల్స్ ఏసీపీ పి.వెంకటగిరి నేతృత్వం లోని విచారణ బృందం ఎదుట హాజరై తన వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా రావుల మురళి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్రంలోని కీలక నాయకులందరి ఫోన్లను అక్రమంగా ట్యాపింగ్ చేసింది. రాజ్యసభ సభ్యులు వేం.నరేందర్ రెడ్డితో తనకు దశాబ్దాలుగా ఉన్న సన్నిహిత సంబంధం కారణంగా తన ఫోన్ నంబర్‌ను కూడా నిఘా నీడలో ఉంచారు. నా ఫోన్ ద్వారా సుమారు 6 వేల కాల్స్‌ను అధికారులు ట్యాప్ చేసినట్లు విచారణలో వెల్లడైంది. మేము చట్టాన్ని గౌరవిస్తాం, నిజానిజాలను నిగ్గుతేల్చే విచారణ ప్రక్రియకు పూర్తిస్థాయిలో సహకరిస్తామని స్పష్టం చేశారు.

# సౌదీకి సవాల్..!

పెట్రోలియం ఎగుమతి దేశాల కూటమి (ఒపెక్) నుంచి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ తప్పుకోవడం అమెరికా అధ్యక్షుడికి నచ్చింది. ఇది ఎంతో మంచి నిర్ణయమనీ, ఎమిరేట్స్ అధ్యక్షుడు మహ్మద్ తెలివైనవారు కనుక, ఇలా స్వతంత్రంగా నడవాలని నిర్ణయించుకున్నారని, దీనితో చమురు, గ్యాస్ ధరలు దిగొస్తాయని ట్రంప్ అన్నారు. ఎమిరేట్స్ నిర్ణయం అమెరికాకు లాభిస్తుందన్న వాదనలను అటుంచితే, ఒపెక్ తన ఉత్పత్తిని నియంత్రిస్తూ చమురు ధరలు పెరిగేట్టు చేసి ప్రపంచ ఆర్థికవ్యవస్థను శాసిస్తున్నదంటూ గతంలో ఆయన విమర్శలు చేసిన విషయం తెలిసిందే. కోవిడ్ కాలంలో ధరలు పడిపోయి అమెరికన్ కంపెనీలు తీవ్ర నష్టాలు చవిచూస్తున్న సందర్భంలో ఆయనే ఈ కూటమికి ఉత్పత్తి తగ్గించమంటూ విజ్ఞప్తులు, హెచ్చరికలు చేశారు. బంధనాలు తెంపేసుకున్న ఎమిరేట్స్ ఇక సర్వస్వతంత్రంగా నచ్చినంత చమురు ఉత్పత్తి చేయగలదు కనుక ప్రపంచ ఆయిల్ మార్కెట్ మీద దీని ప్రభావం ఏ విధంగా ఉండబోతోందన్న అంశంపై చర్చోపచర్చలు సాగుతున్నాయి. కూటమిలో ఉండగా కూడా ఎమిరేట్స్ తన వాటాలూ కోటాలను తరచూ ఉల్లంఘిస్తూనే ఉందని, అందువల్ల, ఇప్పుడు దాని నిష్క్రమణ పెద్ద ప్రభావం చూపకపోవచ్చునని కొందరు విశ్లేషకుల అభిప్రాయం. ఒపెక్‌లో మూడవ అతిపెద్ద చమురు ఉత్పత్తిదేశమైన ఎమిరేట్స్ ఆరు దశాబ్దాల తరువాత తీసుకున్న ఈ నిర్ణయం వెనుక సౌదీతో దానికి ఉన్న భౌగోళిక ఆధిపత్య పోరు అసలు కారణం. ఉత్పత్తిని రోజుకు ఐదు మిలియన్ బారెల్స్‌కు పెంచాలని దాని లక్ష్యం. ఓపెక్‌కు బాస్‌గా వ్యవహరిస్తున్న సౌదీ అరేబియా ఆది నుంచీ ఎమిరేట్స్‌కు ఉత్పత్తి విషయంలో అడ్డుపడుతూనే ఉంది. ఇక సూడాన్, సొమాలియా, యెమెన్ వంటి దేశాల్లో వైరివర్గాలను ఇవి రెండూ ఇతోధికంగా ఎగదోస్తున్న చరిత్ర తెలిసిందే. అమెరికా ఇజ్రాయెల్‌తో ఇటీవలి కాలంలో ఎమిరేట్స్ మరింత సాన్నిహిత్యం పెంచుకోవడం కూడా ఈ గల్ఫ్ కూటమిలో విభేదాలకు కారణమైంది. ఇరాన్ దాడులకు ఎమిరేట్స్ అత్యధికంగా దెబ్బతిన్నది కూడా ఇందుకే. మిసైళ్ళు, డ్రోన్లతో ఎమిరేట్స్ చమురు ఉత్పత్తి కేంద్రాలు, ఇంధన నిల్వలు, నౌకలు, అక్కడి అమెరికా సైనిక స్థావరాలు, ఆయుధాగారాలను ఇరాన్ పెద్ద ఎత్తున దెబ్బతీసింది. ఐదువందల బాలిస్టిక్ మిసైళ్ళు, పాతిక క్రూయిజ్ మిసైళ్ళు, వేలాది డ్రోన్లను ఎమిరేట్స్ మీద ఇరాన్ ప్రయోగించింది. అమెరికాఇరాన్ యుద్ధం చమురు సరఫరా వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసిన నేపథ్యంలో, ఇరాన్ మీద కక్షసాధింపు లక్ష్యంతో ఎమిరేట్స్ ఈ నిర్ణయం తీసుకుందని అంటారు.సౌదీతో వైరం ప్రత్యక్షంగా మారిన తరువాత ముసుగులో గుద్దులాట ఎందుకని కూడా ఎమిరేట్స్ అనుకున్నట్టు ఉంది. ఓపెక్‌లో ఉండటం అంటే రియాద్ పెత్తనాన్ని ఆమోదించడమే. బయటకు వచ్చి తన స్వతంత్రతను నిలబెట్టుకోవడంతో పాటు, ఒపెక్‌ను బలహీనపరచాలన్న ట్రంప్ కోరికను కూడా తీర్చినట్టు అవుతుందని సౌదీ ఆలోచన. ఈ నిష్క్రమణతో చమురు మార్కెట్‌మీద ఒపెక్ పట్టు బలహీనపడుతుంది. రేపోమాపో మరిన్ని దేశాలు కూడా క్యూ కట్టవచ్చు. ఎమిరేట్స్‌కు ఇక కోటాలకు కట్టుబడాల్సిన బాధ ఉండదు కనుక అది తనకు నచ్చినంత, అమెరికా మెచ్చినంత చమురు తోడిపోయవచ్చు, ఇష్టమైన రేటుకు అమ్ముకోవచ్చు. దీనికితోడు, యుద్ధంలో ఇరాన్ చేకూర్చిన నష్టాన్ని కూడా త్వరితంగా పూడ్చుకోవచ్చు. ఎమిరేట్స్‌తో కలిసి ప్రపంచ చమురు మార్కెట్‌ను దశాబ్దాలుగా శాసించగలిగిన సౌదీ అరేబియా ఇకపై ఆ పెత్తనాన్ని చెలాయించలేదు. అమెరికా షేల్ ఆయిల్ కంపెనీల ఉత్పత్తినీ, వాటిలో పెట్టుబడులనూ దెబ్బతీయడం కోసం ప్రపంచ ఆయిల్ మార్కెట్‌ను అధిక ఉత్పత్తితో, తక్కువ ధరలతో ముంచెత్తిన ఒపెక్ ఇకపై అటువంటి విన్యాసాలకు కూడా పాల్పడలేదు. సామర్థ్యం ఉండి కూడా మూడోవంతు ఉత్పత్తిని బలవంతంగా నియంత్రించుకోవాల్సిన అవసరం ఇక ఎమిరేట్స్‌కు ఉండదు కనుక, హోర్ముజ్ నిర్బంధంతో ప్రపంచానికి ఏర్పడిన చమురు లోటును పూడ్చి, ఈ సంక్షోభ సమయాన్ని సొమ్ముచేసుకోవచ్చు. ఎమిరేట్స్ నిర్ణయం భారతదేశానికి మేలు చేస్తుందని నిపుణులు అంటున్నారు. ఆ దేశంతో ఉన్న సత్సంబంధాల రీత్యా మనకు సరఫరాలు మరింత పెంచగలిగే అవకాశం ఇప్పుడు దానికి ఉంది. ప్రస్తుతానికి పదిశాతం లోపు ఉన్న దాని వాటా బాగా హెచ్చవచ్చు. డాలర్ బదులు రూపాయితో చమురు కొనుగోలు చేయగలిగితే మరీ మంచిది.

# ప్రజాప్రయోజన వ్యయాలు పెరగాలి!

ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికా, ఇజ్రాయెల్‌లు సంయుక్తంగా చేస్తోన్న యుద్ధం సుదూర యుద్ధం కానేకాదు. భారత ఉపఖండానికి పొరుగున ఉన్న పశ్చిమాసియాలో సాగుతోన్న సమరమది. ఆ ప్రాంతంలో లక్షలాది భారతీయులు నివసిస్తున్నారు, జీవనోపాధి పొందుతున్నారు. మన దేశంలోని కోట్లాది షియా ముస్లింలకు ఇరాన్ ప్రజలతో ఆత్మీయ అనుబంధాలు ఉన్నాయి. ఇరాన్‌తో భారత్‌కు సుదీర్ఘ, చరిత్రాత్మక సంబంధాలు ఉన్నాయి. ఇటీవలి కాలంలో ఇరాన్‌తో వాణిజ్య, ఆర్థిక సంబంధాలు సైతం బలోపేతమయ్యాయని భారత్ చెబుతోంది. ఇందుకు ఉదాహరణగా చాబహార్ ఓడరేవు అభివృద్ధిని ప్రముఖంగా పేర్కొనడం కద్దు. అయితే బీజేపీ ప్రభుత్వ హయాంలో ఈ సంబంధాల ప్రగాఢత తగ్గిపోయింది. కారణాలు అనేకమున్నాయి. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఉన్న సన్నిహిత స్నేహబంధం ఆ కారణాలలో ఒకటి. మొన్నగాక అటు మొన్నటి వరకు ప్రపంచంలో ఎక్కడ ఘర్షణలు ప్రజ్వరిల్లినా శాంతి సాధనకు భారత్ సహాయం అర్థించడం, తీసుకోవడం పరిపాటిగా ఉండేది. ఫిబ్రవరి 28, 2026న ఇరాన్‌పై యుద్ధాన్ని ప్రారంభించిన అమెరికా, ఇజ్రాయెల్‌లు మొదటి నుంచీ భారత్‌ను దూరంగా పెడుతున్నాయి. ఇరాన్ మాత్రమే యుద్ధ పరిణామాలను, తమ వైఖరిని న్యూఢిల్లీకి వివరించేందుకు కాస్తో కూస్తో శ్రద్ధ చూపుతోంది. ఇజ్రాయెల్ పక్షపాతిగా భారత్ వ్యవహరిస్తోంది. ఆ యూదు దేశాన్ని విమర్శించిన బ్రిక్స్ దేశాల ముసాయిదా తీర్మానాన్ని భారత్ వీటో చేయడమే అందుకొక తాజా నిదర్శనం. అయినప్పటికీ అమెరికా ఇజ్రాయెల్‌లు భారత్‌తో సంబంధం లేనట్టుగా వ్యవహరిస్తున్నాయి. ఇరాన్‌తో మధ్యవర్తిత్వం నెరిపేందుకు పాకిస్థాన్ సహాయాన్నే అవి అపేక్షిస్తున్నాయి, తీసుకుంటున్నాయి. పశ్చిమాసియాలో యుద్ధం మన ఆర్థిక జీవనాన్ని పెద్దగా ప్రభావితం చేయడం లేదనే భారత్ ఇంకెంతమాత్రం చెప్పలేదు. అలా చెప్పడం ఆత్మవంచనే అవుతుంది. ఎందుకంటే ఆ యుద్ధం వల్ల ఇప్పటికే చాలా దేశాల ఆర్థిక వ్యవస్థలకు భారీ నష్టం వాటిల్లింది. భారత్ సైతం అందుకు మినహాయింపు కాదు. సరే, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ హూంకరింపులు, బెదిరింపులకు ప్రపంచ దేశాలు అలవాటు పడిపోయాయి. ఇరాన్ నావికా, వైమానిక దళాలను పూర్తిగా తుడిచి పెట్టేశామని ఆ మహాశయుడు ప్రకటించినప్పుడు ఎవరూ ఆయన మాటను విశ్వసించలేదు. ఇరానియన్ సైనిక ఆస్తులు అన్నిటినీ భస్మీపటలం చేశామని కూడా ఆయన ప్రకటించారు; అంతేనా? ఇరాన్ 'పాలన' మారిందని కూడా ఆయన ఘోషించారు. శాంతి సాధనకు అమెరికా ముసాయిదా ప్రతిపాదనలను ఇరాన్ అంగీకరించిందని కూడా ట్రంప్ గట్టిగా చెప్పారు; వివిధ సందర్భాలలో కాల్పుల విరమణ గురించి కూడా ఆయన గొప్పగా ప్రకటించారు. డోనాల్డ్ ట్రంప్ యుద్ధాన్ని ఆపివేశారు, మళ్లీ ప్రారంభించారు, పిదప కాల్పుల విరమణను ప్రకటించారు. ఇదిలా ఉండగా ఇజ్రాయెల్ నిరవధికంగా ఇరాన్, లెబనాన్‌లపై దాడులు నిర్వహిస్తూనే ఉన్నది, ఇరాన్ ముమ్మరంగా ప్రతిదాడులూ చేస్తోంది. ఫిబ్రవరి 28న ప్రారంభమైన యుద్ధం అసలు ఆగిపోనేలేదనే వాస్తవం ప్రపంచానికి బాగా తెలుసు.సమర జ్వాలలు మనలను తాకడం లేదా? లేదు, అంతా 'సాధారణంగా' ఉందని ప్రభుత్వం చెబుతోంది. యుద్ధ నష్టాలు, పర్యవసానాల గురించి ఆర్బీఐకు సరైన అవగాహన ఉన్నట్టుగా కనిపిస్తోంది. ఇరాన్ యుద్ధం కారణంగా ప్రపంచ సరఫరాల గొలుసులపై ఒత్తిడి, ఇంధనం, ఆహార ధరల ఎదుగుదలతో 'ముమ్మరమైన ద్రవ్యోల్బణం', 'దిగుమతుల తగ్గుదల', 'విదేశీ సంస్థాగత పెట్టుబడుల ప్రవాహం తగ్గిపోవడం' మొదలైన సమస్యల గురించి ఆర్బీఐ బులెటిన్ (ఏప్రిల్, 2026) స్పష్టంగా పేర్కొంది. యుద్ధం కొనసాగి, సరఫరా గొలుసుల పునరుద్ధరణలో జాప్యం జరిగితే మన ఆర్థిక వ్యవస్థకు విషమ సమస్యలు వాటిల్లుతాయని' ఆర్బీఐ హెచ్చరించింది. ఈ సమస్యల నివారణకు దేశ పాలకులు ఏమైనా చేస్తున్నారా? పెట్రోల్, డీజిల్ ధరలు పెరగకుండా చర్యలు చేపట్టారు. నిజమే. అయితే నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న కారణంగానే ఆ ధరలను అదుపు చేశారు. అంతకు మించి వారు చేసిందేమీ లేదనడం సత్యదూరం కాదు.ప్రధానమంత్రి నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో తమ పార్టీ విజయావకాశాలను మెరుగుపరచడంపై దృష్టి కేంద్రీకరించారు. సెప్టెంబర్ 2023లో పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదించిన మహిళా రిజర్వేషన్ అంశాన్ని డీలిమిటేషన్‌తో ముడిపెట్టి కొత్త రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదం పొందేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. మే 5న ఆయన మళ్లీ దేశ పాలనా వ్యవహారాలపై తన దృష్టిని కేంద్రీకరిస్తారు. ఇరాన్ యుద్ధంతో ఆర్థిక ఉపద్రవాలకు లోనవుతున్న దేశ ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు ప్రభుత్వం ఇంకా ఎంతో చేయవలసి ఉన్నది. ఆదాయాలను పెంపొందించినప్పుడే ప్రజలకు జీవన సౌలభ్యం సమకూరుతుందనే వాస్తవాన్ని విస్మరించకూడదు. గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు చేసినవారికి వేతన బకాయిలను వెంటనే చెల్లించాలి. ఆ పథకాన్ని రద్దు చేసి, సరికొత్త పథకాన్ని ప్రారంభించిన నాటినుంచీ అనిశ్చితిలో ఉన్న ఉపాధి పనుల కార్యక్రమాన్ని పునఃప్రారంభించాలి; గ్రామీణ రోడ్ల నిర్మాణ కార్యక్రమం అమలును వేగవంతం చేయాలి. 202627 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో ఆ కార్యక్రమానికి కేటాయించిన రూ.19,000 కోట్లను ఆరు నుంచి ఎనిమిది నెలల్లోగా వ్యయపరచాలి. మరిన్ని నిధులను గ్రామీణ రోడ్ల నిర్మాణానికి కేటాయించాలి; 202526 ఆర్థిక సంవత్సరంలో తాగునీటి పథకం జల్ జీవన్ మిషన్‌కు బడ్జెట్ అంచనా రూ.67,000 కోట్లు మాత్రమే కాగా, సవరించిన అంచనా కేవలం రూ.17,000 కోట్లు మాత్రమే! 202627 ఆర్థిక సంవత్సరంలో ఆ పథకానికి రూ.67,670 కోట్లు కేటాయించారు. తాగునీటి సదుపాయాల కల్పనకు ఇస్తున్న ప్రాధాన్యాన్ని ఈ పెరుగుదల సూచిస్తుంది. కేటాయించిన నిధులను వెన్వెంటనే రాష్ట్రాలకు విడుదల చేసి, ఆ పథకం సత్వర అమలుకు కేంద్రం శ్రద్ధ చూపాలి; కోవిడ్ విలయంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ఆదుకోవడానికి ప్రభుత్వం వాగ్దానమిచ్చినప్పటికీ దానిని నెరవేర్చనేలేదు. ఉపాధి అవకాశాలను ఇతోధికంగా కల్పించగల ఆ పరిశ్రమ రంగానికి ఇప్పుడు రుణాలు తక్షణమే మంజూరు చేయాలని బ్యాంకులను ఆదేశించాలి. అవి పురోగమన బాట పట్టాలంటే ఇది తప్పనిసరి. ప్రజా శ్రేయస్సుకు దోహదం చేసే రోడ్ల నిర్మాణం మొదలైన పనులకు, విద్య, ఆరోగ్య భద్రత మొదలైన అత్యవసర సేవలకు చేసే వ్యయాలను భారీగా పెంచాలి. ట్రంప్ నెతన్యాహు ద్వయం ప్రారంభించిన యుద్ధం నష్టాలు, బాధాకర పర్యవసానాలను సమర్థంగా ఎదుర్కొనేందుకు ప్రజాప్రయోజన వ్యయాలే సరైన ప్రభావదాయక ప్రతిచర్యలు అవుతాయన్న వాస్తవాన్ని పాలకులు విస్మరించకూడదు.



# రాష్ట్రంలో స్టార్ హోటళ్ల మెనూ ధరలు 10 శాతం పెంపు

వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ధరలు భారీగా పెరిగినందున స్టార్ హోటళ్లలో మెనూ ధరలు 10% పెంచాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు ఏపీ స్టార్ హోటళ్ల అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్‌వీ స్వామి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. వాణిజ్య సిలిండర్ ధర ఒకేసారి రూ.993 పెంచడంతో హోటళ్ల రంగం కుదేలవుతుందన్నారు. పెరిగిన పెట్టుబడి ఖర్చుల వల్ల తీవ్ర నష్టాలను ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు. ఈ పరిస్థితుల్లో వేలాది మంది కార్మికుల ఉపాధిని కాపాడేందుకు, హోటల్ రంగాన్ని నిలబెట్టుకునేందుకు గత్యంతరం లేని పరిస్థితుల్లో ధరల పెంపు నిర్ణయం తీసుకున్నామన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com